## జర్నలిస్టులు కావలెను

క్రైం కౌంటర్ తెలుగు దినపత్రిక గత 15 సంవత్సరాలుగా పత్రికా రంగంలో ప్రత్యేక గుర్తింపు కలిగిన క్రైం కౌంటర్ తెలుగు దిన పత్రికలో పనిచేసేందుకు ఆసక్తి, అనుభవం కలిగిన జర్నలిస్టులు కావలెను.

గుంటూరు



APTEL /25/A2478

# క్రైం కౌంటర్

webisite:www.crimecounter.in ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం తెలుగు దిన పత్రిక

సంపుటి : 02 సంచిక : 249 మంగళవారం 19- 05 - 2026 పేజీలు : 4 వెల. 2/-



## రిపోర్టర్లు కావలెను

క్రైం కౌంటర్

తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో

- జిల్లా బ్యూరోలు
- జిల్లా ఇన్‌చార్జీలు
- నియోజక వర్గ ఇన్‌చార్జీలు

కావలెను.

సంప్రదించవలసిన మా ఫోన్ నంబరు

98497 07349





# నార్వేతో వ్యూహాత్మక భాగస్వామ్యం

**మే 18 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** భారత్–నార్వే సంబంధాలను కొత్త స్థాయికి తీసుకెళ్లే దిశగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కీలక ప్రకటన చేశారు. ఇరు దేశాల మధ్య గ్రీన్ స్ట్రాటజిక్ పార్ట్‌నర్‌షిప్‌ను ఏర్పాటు చేస్తున్నట్టు ప్రకటించారు. అలాగే స్వచ్ఛ ఇంధనం, సముద్ర రంగం, ఆవిష్కరణలు, సాంకేతికతలలో సహకారాన్ని మరింత బలోపేతం చేయనున్నట్లు ప్రధాని తెలిపారుపహల్గాం ఉగ్రదాడి అనంతరం భారత్‌కు మద్దతుగా నిలిచినందుకు నార్వే ప్రభుత్వానికి మోదీ ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా రాజకీయ, ఆర్థిక అస్థిరత పెరుగుతున్న సమయంలో భారత్–యూరప్ భాగస్వామ్యం మరింత కీలకమైందని మోదీ పేర్కొన్నారు. ప్రజాస్వామ్యం, అంతర్జాతీయ నిబంధనలు, శాంతి భద్రతల పరిరక్షణలో భారత్, యూరప్ కలిసి పనిచేస్తున్నాయని తెలిపారు. భారత్–ఈయూ మధ్య చారిత్రక ఒప్పందంతో భారత్, నార్వేకు అనేక ప్రయోజనాలున్నాయని ప్రధాని మోదీ పేర్కొన్నారుభారత్–నార్వే మధ్య వ్యూహాత్మక భాగస్వామ్యం కుదిరిందని ప్రధాని మోదీ పేర్కొన్నారుఇస్రో–నార్వే స్పేస్ ఏజెన్సీ మధ్య ఒప్పందం కుదిరిందని, పరిశోధనల కోసం నార్వే సహాయం తీసుకుంటామని పేర్కొన్నారు. నార్వే సంస్థలు భారతదేశంలో గ్రీన్ ఎనర్జీ, షిప్పింగ్, బ్లూ ఎకానమీ, డిజిటల్ టెక్నాలజీ రంగాల్లో పెట్టుబడులు పెట్టాలని మోదీ ఆహ్వానించారు. అలాగే ఆర్కిటిక్ పరిశోధనలు, అంతరిక్ష రంగం, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సెమీకండక్టర్లు, డిజిటల్ ఇన్నోవేషన్ వంటి రంగాల్లో కూడా భారత్–నార్వే కలిసి పనిచేయనున్నట్లు తెలిపారు.

# 'క్రైమ్ కౌంటర్' పత్రిక పేరుతో నకిలీ రిపోర్టర్ల హల్చల్..

# ఎడిటర్ కె.వి. ప్రసాద్ హెచ్చరిక







**విజయవాడ,మే 18:**

"క్రైమ్ కౌంటర్" తెలుగు దినపత్రిక పేరును వాడుకుంటూ కొందరు వ్యక్తులు అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నట్లు పత్రికా యాజమాన్యం వెల్లడించింది. సంస్థకు ఎలాంటి సంబంధం లేని కొందరు కేటుగాళ్లు, సొంతంగా నకిలీ గుర్తింపు కార్డులు (Fake ID Cards) తయారు చేయించుకుని క్షేత్రస్థాయిలో తిరుగుతున్నట్లు సమాచారం అందింది.

వీరు తాము జర్నలిస్టులమంటూ ప్రభుత్వ అధికారులు, కాంట్రాక్టర్లను బెదిరిస్తూ, పెద్ద మొత్తంలో డబ్బులు డిమాండ్ చేస్తున్నట్లు ఫిర్యాదులు వచ్చాయి. పత్రికా రంగానికి కలంకం తెచ్చే విధంగా ప్రవర్తిస్తున్న ఇటువంటి నకిలీ రిపోర్టర్ల పట్ల అధికార యంత్రాంగం, కాంట్రాక్టర్లు మరియు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని 'క్రైమ్ కౌంటర్' పత్రిక ఎడిటర్ కె.వి. ప్రసాద్ ఒక ప్రకటనలో హెచ్చరించారు.

కార్డులపై ఉన్న సమాచారాన్ని, క్యూఆర్ కోడ్‌లను క్షుణ్ణంగా పరిశీలించాలని, ఎవరైనా డబ్బులు డిమాండ్ చేస్తే రూపాయి కూడా ఇవ్వవద్దని ఆయన స్పష్టం చేశారు. ఎవరికైనా ఇటువంటి నకిలీ ఐడీ కార్డులు కలిగిన వ్యక్తులు కనిపిస్తే లేదా 'క్రైమ్ కౌంటర్' పేరుతో బెదిరింపులకు పాల్పడితే, వెంటనే ఎడిటర్ కె.వి. ప్రసాద్ (మొబైల్: 9849707349) గారిని సంప్రదించి సమాచారం అందించాలని, లేదా స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేయాలని ఆయన కోరారు. మోసగాళ్లపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా హెచ్చరించారు.

# భవిష్యత్తు న్యూక్లియర్ రంగంలో ఏపీ కీలక పాత్ర పోషిస్తుంది: నారా లోకేశ్



**ఢిల్లీ, మే 18 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** ఏపీని భవిష్యత్తు న్యూక్లియర్ ఆర్థికవ్యవస్థలో నమ్మకమైన గ్లోబల్ భాగస్వామిగా నిలబెట్టడం తమ ధ్యేయమని ఆంధ్రప్రదేశ్ ఐటీ, విద్య శాఖల మంత్రి నారా లోకేశ్ వ్యాఖ్యానించారు. ప్రపంచ న్యూక్లియర్ ఎనర్జీ పరిశ్రమ కొత్త దశలోకి ప్రవేశిస్తున్ననేపథ్యంలో ఇది కీలకంగా మారగలదని పేర్కొన్నారు. న్యూక్లియర్

2లో

# టీవీకే ప్రభుత్వం పై డీఎంకే ఎమ్మెల్యే సంచలన వ్యాఖ్యలు..

**చెన్నై: మే 18 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** తమిళనాడు ముఖ్యమంత్రి జోసెఫ్ విజయ్, టీవీకే ప్రభుత్వంపై డీఎంకే పార్టీ సీనియర్ నేత, తిరుచెందూర్ ఎమ్మెల్యే అనిత రాధాకృష్ణన్ తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. టీవీకే ప్రభుత్వం ఆరు నెలల కంటే ఎక్కువ అధికారంలో ఉండదని అన్నారు. మళ్లీ డీఎంకే పార్టీనే అధికారంలోకి వస్తుందని చెప్పారు. ఆదివారం దక్షిణ తమిళనాడులో జరిగిన ఓ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 'ఇంకో నాలుగు నెలలు మాత్రమే టీవీకే ప్రభుత్వం ఉంటుంది. అధవ్ అర్జున అనే వ్యక్తికి ధైర్యం ఉంటే.. ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలి'..నేను కూడా రాజీనామా చేస్తా. ఇద్దరం తిరుచెందూర్ నుంచి ఎమ్మెల్యేగా పోటీ చేద్దాం. ఇది మా పట్టణం. ఎవరినైనా ఓడిస్తాం. మా బాస్ ఎంకే స్టాలిన్ తిరుచ్చి నుంచి పోటీ చేయాలని కోరుకుంటున్నా. స్టాలిన్ కొలతూర్‌ను సింగపూర్‌లా మార్చారు. నాలుగు నెలలు లేదా ఆరు నెలల తర్వాత మళ్లీ బాస్ ముఖ్యమంత్రి అవుతారు' అని అన్నారు. టీవీకే, డీఎంకే పార్టీల మధ్య రాజకీయ పోరు ఊపందుకున్న ఈ సమయంలో అనిత రాధాకృష్ణన్ చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపుతున్నాయి. ఈ వ్యాఖ్యలపై టీవీకే పార్టీ కానీ, అధవ్ అర్జున కానీ స్పందించ లేదు.



2లో

# రాష్ట్ర త్రి దళ మాజీసైనికులకు గమనిక మరియు మనవి

**మన మాజీసైనికుల హక్కులను కాపాడుకొనుటలో మరొక ఆయుధం మీడియా.**

మాజీసైనికులకు అన్యాయం జరిగినప్పుడు న్యాయం కోసం పోరాడటానికి కావలసిన మరొక ఆయుధం ప్రింట్ మీడియా మరియు ఎలక్ట్రానిక్ మీడియా. క్రైమ్ కౌంటర్ అనే దిన పత్రిక మన మాజీసైనికుల సమస్యలను సోషల్ మీడియాకు తెచ్చి అధికారులను ప్రశ్నించే విధంగా సహాయపడుతుంది. కావున మన మాజీసైనికులు ఈ పత్రికకు మన మన జిల్లాలలో ప్రతినిధులుగా చేరి ముందుకొచ్చి ఈ మీడియా ఆయుధాన్ని చేపట్టాలి. నేను స్వయంగా బ్యూరో చీఫ్ గా పని చేస్తున్నాను. మరి మీరు కూడా నాలాగా ముందుకొస్తారా..........

క్రైమ్ కౌంటర్ దినపత్రిక జజూా వర ప్రసాద్ గారికి o91 98497 07349 కి కాల్ చేసి జిల్లా ప్రతినిధులుగా చేరగలరని కోరుతున్నాను.

సదా మాజీసైనికుల సేవలలో ...

మీ తోటి మాజీసైనికుడు...

రెడ్డి శ్రీనివాస వర ప్రసాద్

రాష్ట్ర మాజీసైనికుల లీగ్ అధ్యక్షులు

8121572499


గుంటూరు, ప్రకాశం, విజయవాడ, కాకినాడ, అనంతపూర్, కడప ఎడిషన్లతో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ వ్యాప్తంగా వెలువడుతున్న క్రైం కౌంటర్ దినపత్రికలో వ్యాపార ప్రకటనలకు సంప్రదించండి. 9849707349

# టీవీకే ప్రభుత్వం పై డీఎంకే ఎమ్మెల్యే సంచలన వ్యాఖ్యలు..

ట్రెండ్ సెట్ చేస్తున్న విజయ్..
విజయ్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత పాత సంప్రదాయానికి గుడ్‌బై చెప్పారు. అచ్చం ఒక ప్రభుత్వ అధికారి తరహాలో వ్యవహరిస్తున్నారు. విజయ్ అంతకుముందు వరకు తెల్లచొక్కా, కలర్‌ప్యాంటుతో కనిపించేవారు. ప్రమాణ స్వీకారం నుంచి డ్రెస్ మార్చేశారు. వైట్‌షర్ట్‌పై బ్లాక్ బ్లేజర్, బ్లాక్ ప్యాంటు ధరిస్తున్నారు. ఆఫీస్ టైమ్‌కు పావుగంట ముందే ఆఫీస్‌కు వస్తున్నారు. తన చాంబర్‌లోనే మధ్యాహ్నం భోజనం చేస్తున్నారు. మళ్లీ విధులకు హాజరవుతున్నారు.

# భవిష్యత్తు న్యూక్లియర్ రంగంలో ఏపీ కీలక పాత్ర పోషిస్తుంది: నారా లోకేశ్

ఎనర్జీ ఇన్‌స్టిట్యూట్, యూఎస్–ఇండియా స్ట్రాటజిక్ పార్టనర్ షిప్ ఫోరం సంయుక్తంగా యూఎస్ ఎగ్జిక్యూటివ్ న్యూక్లియర్ మిషన్ టు ఇండియా పేరిట యూఎస్ న్యూక్లియర్ ప్రతినిధులతో ఈరోజు (సోమవారం) ఢిల్లీలో నిర్వహించిన సదస్సుకు మంత్రి నారా లోకేశ్ అతిథిగా హాజరై ప్రసంగించారు.
విస్తృత అవకాశాలు ఉన్నాయి..
స్మాల్ మాడ్యులర్ రియాక్టర్లు, తదుపరితరం రియాక్టర్ సిస్టమ్స్ వంటి ఆధునిక న్యూక్లియర్ సాంకేతికతలు, మాడ్యులర్ తయారీ, సప్లయ్ చైన్ పంపిణీ, స్కేలబుల్ వినియోగం నమూనాలకు విస్తృత అవకాశాలు ఉన్నాయని మంత్రి లోకేశ్ వివరించారు. భారత్‌లో ఇంజినీరింగ్ ప్రతిభ, తయారీరంగంలో విస్తృతి, ఖర్చు విషయంలో పోటీతత్వం ఉన్నాయని వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్ వంటి రాష్ట్రాలు పారిశ్రామిక ఇన్‌ఫ్రా, పోర్ట్స్, లాజిస్టిక్స్ కనెక్టివిటీ, అమలు సామర్థ్యాన్ని కలిగి ఉన్నాయని చెప్పుకొచ్చారు. ఇది భారతదేశానికి, ఆంధ్రప్రదేశ్‌కు ఒక చరిత్రాత్మక అవకాశాన్ని కల్పిస్తుందని తెలిపారు.
స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌ను అమలు చేస్తున్నాం..
ఏపీకి అనేక అదనపు ప్రయోజనాలు ఉన్నాయని లోకేశ్ తెలిపారు. తమకు సువిశాలమైన తీరప్రాంతం, శక్తివంతమైన పోర్ట్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, విస్తతమైన పారిశ్రామిక కారిడార్లు, ప్రతిష్ఠాత్మకమైన పవర్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఉందని చెప్పుకొచ్చారు. వేగంగా అభివృద్ధి చెందుతున్న టెక్నాలజీ ఎకోసిస్టమ్ ఉందని తెలిపారు. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌ను అమలు చేస్తున్నామని అన్నారు. పారిశ్రామికీకరణలో వేగం, అమలు అత్యంత ముఖ్యమని చెప్పుకొచ్చారు. ఇందులో న్యూక్లియర్ ఎకోసిస్టమ్ ప్రముఖ పాత్ర వహించే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని వెల్లడించారు.
గ్లోబల్ భాగస్వాములతో కలిసి పనిచేస్తాం..
పర్యావరణ వ్యవస్థ ఆలోచనా విధానం ముఖ్యమని లోకేశ్ వ్యాఖ్యానించారు. సాంకేతిక సహకారాలు, తయారీ భాగస్వామ్యాలు, సప్లై చైన్ అభివృద్ధి, ఇంజనీరింగ్ ఎకోసిస్టమ్స్, రీసెర్చ్ భాగస్వామ్యాలు, స్కిల్లింగ్, వర్క్‌ఫోర్స్ అభివృద్ధి, పారిశ్రామిక ప్రమాణాలు, భవిష్యత్తు సాంకేతికల అమలుకు విశ్వసనీయ గ్లోబల్ భాగస్వాములతో పనిచేయడానికి తాము సిద్ధంగా ఉన్నామని మంత్రి లోకేశ్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమానికి యూఎస్ -- ఇండియా స్ట్రాటజిక్ పార్టనర్ షిప్ ఫోరం మేనేజింగ్ డైరెక్టర్ నివేదిత మెహ్రా స్వాగతం పలుకగా, న్యూక్లియర్ ఎనర్జీ ఇన్‌స్టిట్యూట్ ప్రెసిడెంట్, సీఈవో మారియా కోర్స్నిక్ హాజరయ్యారు.

# నూతన గృహ ప్రవేశానికి హాజరైన రత్న కుమార్





క్రైం కౌంటర్ కోటేశ్వరరావు పెదకూరపాడు న్యూస్ ; పెదకూరపాడు మండల సీనియర్ నాయకులు 75 తాళ్లూరు సొసైటీ చైర్మన్ ఏటుకూరి రత్నకుమార్ పెదకూరపాడు గ్రామంలో తెలుగుదేశం పార్టీ మైనార్టీ నాయకులు క్లస్టర్ ఇంచార్జ షేక్ అజిముల్లా నూతన గృహప్రవేశానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారి కుటుంబానికి శుభాకాంక్షలు తెలియజేశారు రత్నకుమార్. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ తెదేపా నాయకులు మేదరమెట్ల సౌమిత్ చౌదరి, పెదకూరపాడు మండల నాయకులు ఏటుకూరి అరవింద్ బాబు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాపక్షాన పోరాటం.. ధరల పెంపుపై సమరభేరి!

## పెట్రోల్,డీజిల్ ధరల పెంపును తక్షణమే ఉపసంహరించుకోవాలిపిన్నెల్లి రామకృష్ణారెడ్డి






క్రైం కౌంటర్ న్యూస్ మాచర్ల. రాష్ట్రవ్యాప్తంగా పెట్రోల్,డీజిల్ ధరలను విచ్చలవిడిగా పెంచుతూ సామాన్య ప్రజలపై ప్రభుత్వం మోయలేని భారం మోపుతున్న తీరును నిరసిస్తూ మాచర్ల పట్టణంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ ఆందోళన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఎన్నికల సమయంలో పెట్రోల్ డీజిల్ ధరలు తగ్గిస్తామని హామీ ఇచ్చిన కూటమి ప్రభుత్వం,నేడు ప్రజలపై మరింత భారం మోపడం బాధాకరం. ఇప్పటికే నిత్యావసర వస్తువుల ధరలు పెరిగి సామాన్య ప్రజలు ఇబ్బందులు పడుతున్న ఈ సమయంలో పెట్రోల్, డీజిల్ ధరల పెంపు మరింత భారంగా మారింది.ప్రజలకు ఉపశమనం కలిగించే విధంగా వెంటనే పెరిగిన పెట్రోల్, డీజిల్ ధరలను తగ్గించాలని కోరుతూ మాచర్ల పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందజేసిన శ్రీ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి పల్నాడు జిల్లా వై.యస్.ఆర్.సి.పి అధ్యక్షులు ఈ కార్యక్రమంలో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వాటర్ ప్లాంట్ ప్రారంభోత్సవానికి హాజరైన ఎమ్మెల్యే ప్రవీణ్





క్రైం కౌంటర్ కోటేశ్వరరావు పెదకూరపాడు న్యూస్ : సోమవారం పెదకూరపాడు మండల నాయకురాలు షేక్ ముంతాజ్ సోదరుడు షేక్ నాగుల్ జానీ నూతన వాటర్ ప్లాంట్ మరియు సర్వీసింగ్ సెంటర్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు పెదకూరపాడు శాసనసభ్యులు భాష్యం ప్రవీణ్ ఈ సందర్భంగా వారికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. వ్యాపారం మంచిగా అభివృద్ధి లోకి రావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పపెదకూరపాడుమండల పార్టీ అధ్యక్షులు ఏటుకూరి బ్రహ్మయ్య, సీనియర్ నాయకులు అర్తిమల్ల రమేష్, మాజీ ఎంపీపీ గల్ల బాబురావు, నీటి సంఘం అధ్యక్షులు వడ్లమూడి అప్పారావు, పల్నాడు జిల్లా ఉపాధ్యక్షురాలు షేక్ ముంతాజ్ , సీనియర్ నాయకులు బెల్లంకొండ గోపాలరావు మద్దినేని వెంకట సత్యనారాయణ, నియోజకవర్గ యువ నాయకులు మేదరమెట్ల సౌమిత్ చౌదరి, మండల యువ నాయకులు ఏటుకూరి అరవింద్ బాబు, హాస్పటల్ అభివృద్ధి కమిటీ చైర్మన్ అన్నా ప్రసాద్, తెలుగు యువత అధ్యక్షులు గల్లా శివ నాగరాజు, పల్నాడు జిల్లా అధికార ప్రతినిధి మహిళా సీనియర్ నేత నాదెండ్ల కల్పన, కృష్ణకుమారి, మక్కెనసాగర్, పెనుముచ్చు రమేష్, పెదకూరపాడు మాజీ ఉపసర్పంచ్ మస్తాన్ షరీఫ్, మైనార్టీ నాయకులు మల్లాట్ రఫీ, షేక్ పర్వేజ్ మరియు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# పెట్రోల్, డీజిల్ ధరలను వెంటనే తగ్గించాలి

## పెదకూరపాడు మండల కేంద్రం లో నిరసన చేపట్టిన వై యస్ ఆర్ సీపీ శ్రేణులు.

## అనంతరం తహసీల్దార్ కార్యాలయంలో వినతి పత్రం అందజేసిన వైసీపీ నాయకులు, కార్యకర్తలు.





క్రైంకౌంటర్ కోటేశ్వరరావు పెదకూరపాడు న్యూస్ : రాష్ట్రంలో పెరిగిన పెట్రోల్, డీజిల్ ధరలను వెంటనే తగ్గించాలని డిమెండ్ చేస్తూ మాజీ శాసనసభ్యులు నంబూరు శంకరరావు ఆదేశాల మేరకు పెదకూరపాడు మండల కేంద్రంలో వై యస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు నిరసన కార్యక్రమం చేపట్టారు. ఎన్నికల సమయంలో పెరిగిన పెట్రోల్ డీజిల్ ధరలను మేము అధికారం లోకి వస్తే తగ్గిస్తాం అని చెప్పిన కూటమి ప్రభుత్వం నేడు అధికారం లోకి వచ్చిన తర్వాత ప్రజల నడ్డి విరిచే విధంగా నిత్యవసర సరుకులతో పాటు, దేశం లో ఎక్కడ లేని విధంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పెట్రోల్, డీజిల్ ధరలు పెంచారన్నారు. వెంటనే పెరిగిన పెట్రోల్ డీజిల్ ధరలు తగ్గించి ప్రజలకు ఉపశమనం కలిగించాలని కోరుతూ పెదకూరపాడు తహసీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమం లో పెదకూరపాడు నియోజకవర్గం లోని వై యస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు,ప్రజాప్రతినిధులు,కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రాకెట్ ల్యాబ్ పేరుతో ఘరానా మోసం.. బాధితులకు భారీగా టోకరా

మే 18 క్రైమ్ కౌంటర్ న్యూస్): పల్నాడు జిల్లాలో రాకెట్ ల్యాబ్ పేరుతో భారీ మోసం వెలుగులోకి వచ్చింది. తక్కువ మొత్తంలో డబ్బులు పెట్టుబడి పెడితే భవిష్యత్తులో విడతల వారీగా రూ.25 కోట్ల వరకు వస్తాయని నమ్మబలికి వందలాది మంది నుంచి డబ్బులు వసూలు చేసిన ఘటన స్థానికంగా సంచలనం సృష్టిస్తోంది. ముఖ్యంగా నరసరావుపేట, చిలకలూరిపేట ప్రాంతాల్లో ఈ మోసం పెద్ద ఎత్తున జరిగింది. ఈ ఘటనపై బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. బాధితుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.
అత్యాశకు పోయి మోసపోయిన బాధితులు..
పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. రూ.3వేల నుంచి రూ.11 వేలు కడితే విడతల వారీగా రూ.25 కోట్లు వస్తాయని కేటుగాళ్లు బురిడీ కొట్టించారు. అత్యాశకుపోయి డబ్బులు కట్టి పలువురు బాధితులు మోసపోయారు. నరసరావుపేటలో 263 మంది సహా చిలకలూరిపేట మరికొందరు.. ఇలా మొత్తం సుమారు 500 మంది నుంచి కేటుగాళ్లు డబ్బులు వసూలు చేశారు. ప్రధాన నిందితుడు చిలకలూరిపేట మండలం గొట్టిపాడుకి చెందిన వెంకట్రావుతో సహా ముగ్గురిపై పోలీసులు కేసు నమోదు చేశారు. కేసానుపల్లి వీఆర్వో ఫిర్యాదు మేరకు ముగ్గురిపై కేసు నమోదు చేశారు. నరసరావుపేట రూరల్ పోలీస్ స్టేషన్‌లో నిందితులపై కేసు నమోదైంది. నాగండ్ల వెంకట్రావు, అతని కుమారుడు వంశీ, భార్య, పీఏ నీరజలపై కూడా కేసు నమోదైంది. వీరు పలు ప్రాంతాల్లో కార్యాలయాలు ఓపెన్ చేసి మరీ దందా కొనసాగించినట్లు పోలీసులు తెలిపారు.

## బీడు భూములు ఇక జలకళ : మరమ్మతులకు నోచుకోని కాల్వలకు జలధార
## చివరి వ్యవసాయ భూములకు సాగునీరు : రైతుల జీవితాలలో సంతోషం




### – జలధార జలహారతిపై ప్రత్యేక కథనం.

**ది 18 మే 2026 . (బాపట్ల క్రైమ్ బ్యూరో చీఫ్ రెడ్డి వర ప్రసాద్)** బీడు భూములు ఇకనుంచి సాగులోకి రానున్నాయి. పంట కాల్వల ద్వారా ఇప్పటివరకు చుక్క నీరు అందని పొలాలకు సమృద్ధిగా జలాధార తో నీరు చేరనుంది. నిరుపయోగంగా దర్శనమిస్తున్న ఫీడర్ కాల్వలు జలాధారతో జల కళను సంతరించుకోనుంది. పూడి పోయిన పంట కాల్వలు వినియోగంలోకి తీసుకురావడం జలధార లక్ష్యం. ఒట్టి పోయిన, పూడి పోయిన కాల్వలు, భూములలో జలధారలు ప్రవహించనున్నాయి. ఎంతోకాలంగా ఆశతో ఎదురు చూస్తున్న రైతుల ముఖాలాలో ఆనందం వెల్లి విరుస్తుంది. చివరి భూములకు నీరు అందదని విసిగిన రైతుల ఆశయాలకు జలహారతి కార్యక్రమం ద్వారా రైతుల ఆశలు కార్యరూపం దాల్చాయి. రైతుల సమస్యలను పరిష్కరించేందుకు కూటమి ప్రభుత్వం వడివడిగా చర్యలు తీసుకుంటుంది. రైతులకు మేలు జరిగేలా రూపొందించిన ప్రణాళికలు క్షేత్రస్థాయిలో సత్ఫలితాలు రానున్నాయి. రైతుల సంక్షేమమే పరమావధిగా ప్రభుత్వం అడుగులు ముందుకు వేస్తోంది.

– జలధార –జలహారతి

పిట్టల వారి పాలెం మండలం కోడూరు గ్రామం పరిధిలో సామాజిక ఫీడర్ కాల్వ మరమ్మతు పనులకు అన్నదాతలు శ్రీకారం చుట్టారు. ఎంతో కాలంగా సాగునీరు అందక రైతులు తమ పొలాలను బీడు పెట్టారు. మా భూములకు నీరు ఇవ్వండి అంటూ రైతులు చేసిన విన్నపాలు గత కొన్నేళ్లుగా బుట్టదాఖలయ్యాయి. జలధార జలహారతి కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపట్టడంతో సామాజిక ఫీడర్ కాల్వ మరమ్మతు చేయడానికి అవకాశం లభించింది. అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి సమస్య పరిష్కారానికి సమగ్ర ప్రణాళిక రూపొందించారు. ఒక కిలోమీటర్ మేర కాల్వ మరమ్మతు పనులకు అన్నదాతలు శ్రీకారం చుట్టారు. తట్టా బుట్టా చేతబూని, గుణపాలు చెలకపారలతో పనులు ప్రారంభించారు.

– రైతులకు వరం జలధార జలధార జలహారతి కార్యక్రమం రైతుల్లో నూతన ఉత్సాహాన్ని నింపుతుంది. ఒక కిలోమీటర్ మేర ఫీడర్ ఛానల్ పూడికతీత పనులు మొదలయ్యాయి. కాల్వ శుభ్రం చేయడం ద్వారా రైతులకు ఎంతో ప్రయోజనం చేకూరనుంది. ఉపాధి హామీ పథకం ద్వారా రైతులకు ప్రభుత్వం తోడ్పాటును అందించింది. సాగు నీరు విడుదల కాగానే సప్లై ఛానల్ లోకి పుష్కలంగా జలాలు చేరనున్నాయి. కొన్నేళ్లుగా మూతపడిన కాల్వ వినియోగంలోకి రానుంది. కాల్వ మరమ్మతు పనులతో 1500 ఘనపు మీటర్ల నీటిని నిల్వ చేసే సామర్థ్యం ఏర్పడింది. తద్వారా 100 నుండి 150 ఎకరాలు సాగులోకి రానున్నాయి. కాల్వ సమీపంలోని పొలాలకు భూగర్భ జలాలు పెరగనున్నాయి. దీంతో 20 మందికి పైగా రైతులు లబ్ధి పొందనన్నారు. ఎంతో కాలంగా ఎదురు చూసిన రైతుల ఆశలు సఫలీకృతం కావడంతో ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

## నేటి పిజిఆర్ఎస్ లో 197 అర్జీలు నమోదు : జె సి. భావన వశిష్ట, ఐ.ఏ.ఎస్



**ది 18 మే 2026 . (బాపట్ల క్రైమ్ బ్యూరో చీఫ్ రెడ్డి వర ప్రసాద్)** సోమవారం పిజిఆర్ఎస్ లో అర్జీదారులు అందజేసే సమస్యల అర్జీలను అధికారులు బాధ్యతతో పరిష్కరించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ భావన వశిష్ట తెలిపారు. నేడు స్థానిక కలెక్టరేట్ నందు పిజిఆర్ఎస్ కార్యక్రమం జాయింట్ కలెక్టర్ అధ్యక్షత న జరిగింది. అర్జీదారుల సమస్యల కు సంబంధిత శాఖల పరిధిలోని వాటిక అక్కడికక్కడే వాటికి పరిష్కార మార్గం చూపగా, కొన్నిటిని పరిశీలన, మరికొన్నిటిని విచారణకు ఆదేశిస్తూ ఆయా శాఖల అధికారులను జేసీ ఆదేశించారు. పిజిఆర్ఎస్ లో 197 అర్జీలు రావడం జరిగిందని తెలిపారు. పిజిఆర్ఎస్ పరిష్కారంలో నాణ్యత ప్రమాణాలు పాటించాలన్నారు. పిజిఆర్ఎస్ లో నమోదైన అర్జీలను క్షేత్రస్థాయిలో నిశితంగా పరిశీలన చేయాలన్నారు. వేగంగా విచారణ జరపాలన్నారు. ఇకనుంచి ప్రతిరోజు, వారానికి, నెల రోజులకు దశలవారీగా పర్యవేక్షణ, సమీక్ష సమావేశాలు జరుగుతాయన్నారు. మండల స్థాయి అధికారులంతా ప్రతి సోమవారం మండలాలలో జరిగే పీజిఆర్ఎస్ లో హాజరుకావాలని ఆదేశించారు. గైర్హాజరైతే చర్యలు ఉంటాయన్నారు. మండల స్థాయిలో అత్యధికంగా అర్జీలు పెండింగ్ లో ఉండడంపై ఆరా తీశారు. దేవాదాయ జలవనరుల శాఖలో అర్జీలు నమోదు కావడంపై సమీక్షించారు. కర్లపాలెం మండలంలో వచ్చిన అర్జీలను ఆన్ లైన్ లో నిక్షిప్తం చేయాలన్నారు. పిజిఆర్ఎస్ అర్జీల పరిష్కారంపై వ్యక్తిగతంగా ప్రజల అభిప్రాయ సేకరణ చేపడతామన్నారు. ప్రస్తుతం పెండింగ్ లో ఉన్న పిజిఆర్ఎస్ అర్జీలపై ఆడిట్ చేయాలని ఆదేశించారు. జనగణన ప్రక్రియ నేటికీ మొదలుకాని ప్రాంతాలలో వేగంగా ప్రారంభించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డి ఆర్ ఓ జి.గంగాధర్ గౌడ్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్.విజయమ్మ, డి పి ఓ.యల్.ప్రభాకరావు, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## వేసవి రద్దీకి సరిపోని బస్సులు.. నరసరావుపేటలో తీవ్ర ఇబ్బందులు పడుతున్న ప్రయాణికులు.

**క్రైమ్ కౌంటర్ : నరసరావుపేట. (ప్రతినిధి.జి.ఎం.కె. గాంధీ):** నరసరావుపేట బస్టాండ్ లో బస్సుల కొరత కారణంగా ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వేసవి సెలవులు కొనసాగుతుండటంతో స్వగ్రామాలకు వెళ్లే వారి సంఖ్య రోజురోజుకూ పెరుగుతోంది.అయితే పెరిగిన రద్దీకి అనుగుణంగా బస్సులు అందుబాటులో లేకపోవడంతో ప్రయాణికులు గంటల తరబడి బస్టాండ్ లోనే నిరీక్షించాల్సిన పరిస్థితి ఏర్పడింది.ప్రత్యేకంగా ఉదయం,సాయంత్రం వేళల్లో బస్టాండ్ మొత్తం ప్రయాణికులతో కిక్కిరిసిపోతోంది. మహిళలు, చిన్నారులతో వచ్చిన కుటుంబాలు,ఉద్యోగులు,విద్యార్థులు బస్సుల కోసం తీవ్ర అవస్థలు పడుతున్నారు.కొన్ని రూట్లలో బస్సులు ఆలస్యంగా రావడం వచ్చిన బస్సుల్లో కూడా అధిక రద్దీ ఉండటంతో ప్రయాణం ఇబ్బందికరంగా మారిందని ప్రయాణికులు వాపోతున్నారు. పండుగల, సెలవుల సమయంలో అదనపు బస్సులు నడపాల్సిన అవసరం ఉన్నప్పటికీ అధికారులు తగిన చర్యలు తీసుకోవడం లేదని పలువురు విమర్శిస్తున్నారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలకు వెళ్లే సర్వీసులు తక్కువగా ఉండటంతో ప్రజలు ప్రైవేట్ వాహనాలను ఆశ్రయించాల్సి వస్తోందని చెబుతున్నారు. దీనివల్ల అదనపు ఖర్చుతో పాటు అసౌకర్యం కూడా పెరుగుతోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకుని వెంటనే ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేసి ప్రధాన రూట్లలో అదనపు సర్వీసులు నడపాలని ప్రజలు ఆర్టీసీ అధికారులను కోరుతున్నారు.కొన్ని రూట్ లలో ప్రయాణికులు బస్సు స్టాఫ్ ల వద్ద బస్సులు కోసం నిరీక్షిస్తూ ఎండలో ఇబ్బందులు పడుతున్నా డ్రైవర్లు మాత్రం బస్సును ఆపకుండా వెళ్తున్నారని పలువురు




ఆవేదన వ్యక్తం చేస్తున్నారు బస్సులో తగినంత చోటు ఉన్నా డ్రైవర్లు మాత్రం అతివేగంగా బస్సులను నడుపుకుంటూ ప్రయాణికులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని వాపోతున్నారు. సంబంధిత అధికారులు స్పందించి డ్రైవర్లకు సూచనలు ఇవ్వాలని కోరుతున్నారు.

## అజ్మల్లా గృహప్రవేశానికి హాజరైన ఎమ్మెల్యే ప్రవీణ్ :



**క్రైం కౌంటర్ కోటేశ్వరరావు పెదకూరపాడు న్యూస్ :** నిన్న సోమవారం పెదకూరపాడు మండల తెలుగుదేశం పార్టీ మైనారిటీ నాయకులు, క్లస్టర్ ఇంచార్జ్, వ్యాపారవేత్త షేక్ అజ్మల్లా నూతన గృహప్రవేశ కార్యక్రమానికి హాజరయ్యారు పెదకూరపాడు శాసనసభ్యులు భాష్యం ప్రవీణ్ ఈ సందర్భంగా అజ్మల్ల కుటుంబానికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు ఏటుకూరి బ్రహ్మయ్య, సీనియర్ నాయకులు అర్తిమల్ల రమేష్, వడ్లమూడి అప్పారావు, గల్లా బాబురావు, షేక్ ముంతాజ్, మస్తాన్ షరీఫ్, షేక్ పర్వేజ్ మరియు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## చిన్నారిని దీవించిన ఎమ్మెల్యే ప్రవీణ్



**క్రైం కౌంటర్ కోటేశ్వరరావు అమరావతి న్యూస్ :** సోమవారం అమరావతి గ్రామంలో జరిగిన క్రోసూరు మండల విప్పర్ల గ్రామ నాయకులు బెల్లంకొండ సురేష్ కుమార్తె నూతన వస్త్ర బహుకరణ వేడుకకు హాజరై చిన్నారిని ఆశీర్వదించిన పెదకూరపాడు నియోజకవర్గ శాసనసభ్యులు భాష్యం ప్రవీణ్ . ఈ కార్యక్రమంలో అమరావతి మండల సీనియర్ నాయకులు చిరుమామిళ్ల శౌరియ, క్రోసూరు మండలం నాయకులు కొండవీటి శ్రీనివాసరావు, మాస్టర్ శ్రీనివాస్ ఇంకా ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## సైకిల్ పై కోర్టు కెళ్లినా యువ న్యాయవాది, ఎల్జేపీ జిల్లా అధ్యక్షులు జొన్నలగడ్డ

**క్రైంకౌంటర్ కోటేశ్వరరావు సత్తెనపల్లి నియోజకవర్గం :** దేశానికి మన వంతుగా తిరిగి ఇచ్చే సమయం ఆసన్నమైంది ఇంధన పొదుపు పై దృష్టి సారిద్దాం. న్యాయవాది, లోక్ జనశక్తి పార్టీ (రామ్ విలాస్) పల్నాడు జిల్లా అధ్యక్షులు జొన్నలగడ్డ విజయ్ కుమార్ పిలుపు. పశ్చిమ ఆసియాలో యుద్ధ ఉద్రిక్తతల నేపథ్యంలో ఇంధన కొరత వలన

నా దేశం – నా బాధ్యత పొదుపులో భాగంగా

సోమవారం ఉదయం పల్నాడు జిల్లా సత్తెనపల్లికీ చెందిన న్యాయవాది, లోక్ జనశక్తి పార్టీ (రామ్ విలాస్ ) పల్నాడు జిల్లా అధ్యక్షులు జొన్నలగడ్డ విజయ్ కుమార్ తనకున్న రెండు ద్విచక్ర వాహనాలను పక్కన బెట్టి ఇంటి నుంచి సైకిల్ పై కోర్టు కు వెళ్లారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటివరకు దేశం మనకెంతో చేసిందని ఇప్పుడు దేశానికి మన వంతుగా తిరిగి ఇచ్చే సమయం ఆసన్నమైందని దేశాన్ని కాపాడేందుకు తన వంతుగా ఇంధన పొదుపు చేసేందుకు ఇలా సైకిల్ పై వచ్చానని పేర్కొన్నారు.. రాష్ట్రం, పల్నాడు జిల్లా వ్యాప్తంగా ఉన్న పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు కూడా మీ వంతుగా పొదుపు మార్గం వైపు అడుగులు వేయాలని ఆయన పిలుపునిచ్చారు.





## అజీముల్లాకి శుభాకాంక్షలు తెలిపిన కోటేశ్వరరావు

**క్రైంకౌంటర్ కోటేశ్వరరావు పెదకూరపాడు న్యూస్ :** పెదకూరపాడు గ్రామంలో నిన్న సోమవారం పెదకూరపాడు తెలుగుదేశం పార్టీ మైనార్టీ నాయకులు క్లస్టర్ ఇంచార్జ్, మిత్రుడు, క్లాస్మేట్ షేక్ అజిముల్లా గృహప్రవేశానికి హాజరై వారికి శుభాకాంక్షలు తెలియజేసిన పెద్దకూరపాడు నియోజకవర్గ క్రైంకౌంటర్ తెలుగు దినపత్రిక సీనియర్ జర్నలిస్టు క్రైం కౌంటర్ కోటేశ్వరరావు . ఈ కార్యక్రమంలో కోటేశ్వరరావు తో పాటు మిత్రులు రఫీ మరియు మైనారిటీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

## అరవింద్ బాబు ను మెచ్చుకోవాల్సిందే



**క్రైం కౌంటర్ కోటేశ్వరరావు పెదకూరపాడు న్యూస్ :** పెదకూరపాడు తెలుగుదేశం పార్టీ యువ నాయకులు మండల పార్టీ అధ్యక్షులు తనయుడు ఏటుకూరి అరవింద్ బాబు బలహీన వర్గాల పక్షాన నిలబడుతున్నారు . తండ్రి ఏటుకూరి బ్రహ్మయ్య పెదకూరపాడు మండల పార్టీ అధ్యక్షుడు గా పదవి చేపట్టినప్పటి నుండి మండలంలో తెలుగుదేశం పార్టీ బలహీన వర్గాల కార్యకర్తలకు అండగా ఉంటున్నారు . కార్యకర్తలు ఎవరైనా ఆపదలో ఉంటే ఆర్థికంగా ఆదుకుంటు మండలానికి పార్టీకి మంచి పేరు తేస్తున్నారు ఇటీవల మండలంలో అనేక చోట్ల బడుగు వర్గాల కార్యకర్తలకు వివిధ సందర్భాల్లో పెద్ద మొత్తంలో ఆర్థిక సహాయం అందించి మానవత్వం చాటుకున్నారు. మండల ప్రజలు కూడా మంచి సేవ గుణం గల అరవింద్ ని మెచ్చుకోవాల్సిందని అంటున్నారు. రాబోయే రోజుల్లో పార్టీకి అండగా బలహీన వర్గాల పక్షాన అండగా నిలబడాలని కార్యకర్తలు కోరుతున్నారు.

## అంతర్జాతీయ స్థాయిలో రెండు బంగారు పతకాలు సాధించిన వి.ఆర్.ఓ కుమార్ ను అభినందించిన జె సి.భావన వశిష్ట, ఐ.ఏ.ఎస్



**ది 18 మే 2026 . (బాపట్ల క్రైమ్ బ్యూరో చీఫ్ రెడ్డి వర ప్రసాద్)** అంతర్జాతీయ స్థాయిలో ప్రతిభ కనబరిచి షాట్‌పుట్ మరియు డిస్కస్ త్రో విభాగాల్లో 2 బంగారు పతకాలు సాధించడం గర్వాంగా ఉందని జిల్లా జాయింట్ కలెక్టర్ భావన వశిష్ట తెలిపారు. బాపట్ల జిల్లా, మార్టూరు మండలం లో వి.ఆర్.ఓ గా పని చేస్తున్న కుమార్ ఏప్రిల్ 17 నుండి 20 వరకు థాయిలాండ్‌లోని శ్రీరాచా స్టేడియం నందు వరల్డ్ మాస్టర్స్ స్పోర్ట్స్ ఛాంపియన్షిప్ 2026 లో బాగంగా ఛాంపియన్స్ పోటీలలో ఏఐఎంఎస్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో భారతదేశానికి ప్రాతినిధ్యం వహించి షాట్‌పుట్ మరియు డిస్కస్ త్రో విభాగాల్లో రెండు బంగారు పతకాలు సాధించడం జిల్లాకు గర్వకారణమన్నారు. క్రమశిక్షణ, పట్టుదలతో సాధన చేస్తే ఏ రంగంలోనైనా ఉన్నత శిఖరాలను అధిరోహించగలరని, అంతర్జాతీయ స్థాయిలో ప్రతిభ కనబరిచి బాపట్ల జిల్లా పేరు ప్రతిష్టలను దేశ విదేశాల్లో చాటిన వి.ఆర్.ఓ కుమార్ భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని జాయింట్ కలెక్టర్ అభినందించారు. ఈకార్యక్రమంలో డి ఎస్ డి ఓ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ శ్రామికునికి గుండెపోటు

### సకాలంలో స్పందించి ప్రాణాలు కాపాడిన ఫీల్డ్ అసిస్టెంట్



**చీరాల మే 18 (క్రైమ్ కౌంటర్):** బాపట్ల జిల్లా చీరాల మండలం విజయనగర కాలనీకి చెందిన దుడ్డు రవికుమార్ (40) సోమవారం ఉపాధి హామీ పనులు చేస్తుండగా అకస్మాత్తుగా గుండెపోటుకు గురయ్యాడు. గ్రామంలోని ఇతర కూలీలతో కలిసి చీరాల-- కారంచేడు ఊర్ల మధ్య కుంకలమర్రు పొలాల్లో కాలువల పనులు నిర్వహిస్తున్న సమయంలో ఆయనకు తీవ్ర గుండెనొప్పి రావడంతో వెంటనే అక్కడి ఫీల్డ్ అసిస్టెంట్ దుడ్డు యోహాను అప్రమత్తమయ్యాడు. రవికుమార్ పరిస్థితిని గమనించిన యోహాను మరో ఉపాధి హామీ కూలీ సహాయంతో వెంటనే స్పందించి 108 అంబులెన్స్ సేవలకు సమాచారం అందించాడు. సమాచారం అందుకున్న 108 సిబ్బంది తక్షణమే విజయనగర కాలనీ శివారుకు చేరుకుని రవికుమార్‌ను చీరాల ప్రభుత్వ వైద్యశాలకు తరలించే ప్రయత్నం చేశారు. ఈ విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకుని అనంతరం రవికుమార్‌ను సమీపంలోని గోరంట్ల మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రికి తరలించారు. అక్కడ వైద్యులు అత్యవసర చికిత్స అందించడంతో ఆయన ప్రాణాపాయం నుంచి బయటపడ్డారు.

ఈ ఘటనతో గ్రామస్థులు, ఉపాధి హామీ కూలీలు ఊపిరి పీల్చుకున్నారు. సమయానికి స్పందించి రవికుమార్ ప్రాణాలు కాపాడేందుకు కృషి చేసిన ఫీల్డ్ అసిస్టెంట్ దుడ్డు యోహాను మరియు సహాయకుడిని గ్రామస్థులు అభినందించారు.

## ప్రజల సమస్యలకు సత్వర పరిష్కారం చూపడమే నా లక్ష్యం

### వేగేశన నరేంద్ర వర్మ రాజు, నియోజకవర్గ శాసనసభ్యులు



**ది 18 మే 2026 . (బాపట్ల క్రైమ్ బ్యూరో చీఫ్ రెడ్డి వర ప్రసాద్)** ప్రజల సమస్యలకు సత్వర పరిష్కారం చూపడమే లక్ష్యంగా బాపట్ల నియోజకవర్గ శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు బాపట్ల పట్టణంలోని మున్సిపల్ కార్యాలయ ప్రాంగణంలో గల “నియోజకవర్గ విజన్ యాక్షన్ ప్లాన్ యూనిట్” (పి–4) కార్యాలయంలో “ప్రజా దర్బార్” (గ్రీవెన్స్) కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రజల సమస్యల పరిష్కారం లో చొరవ చూపి సత్వర పరిష్కారం అందచేశారు. పరిసర ప్రాంతాల నుండి అనేక మంది ఈ కార్యక్రమం లో పాల్గొని సమస్యలకు పరిష్కారం పొందుకొని వెనుతిరిగారు. పార్టీ కార్యకర్తలు ఈ కార్యక్రమంలో వచ్చిన ప్రజలకు సేవలందించారు.

## పెద్దవడుగురులో ఉపాధి హామీ కూలీలకు అవగాహన సదస్సు



**పెద్దవడుగురు మే 18 క్రైమ్ కౌంటర్ న్యూస్ రాము రిపోర్టర్**పెద్దవడుగూరు గ్రామంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కూలీలతో ప్రత్యేక అవగాహన సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మహిళల రక్షణ, భద్రతపై వారికి సమగ్రంగా అవగాహన కల్పించారు. మహిళల భద్రత కోసం ప్రభుత్వం రూపొందించిన స్త్రీ శక్తి యాప్‌ను ప్రతి ఒక్కరూ డౌన్‌లోడ్ చేసుకుని, అత్యవసర సమయాల్లో సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా సూచించారు.గ్రామాల్లో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే గంజాయి, అక్రమ మద్యం, మట్కా, పేకాట, క్రికెట్ బెట్టింగ్ వంటి అసాంఘిక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని, వాటికి సంబంధించిన ఎలాంటి సమాచారం ఉన్నా వెంటనే పోలీసులకు అందించాలని కోరారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలను రహస్యంగా ఉంచుతామని భరోసా ఇచ్చారు.అదేవిధంగా గ్రామాల్లో తిరిగే అనుమానాస్పద వ్యక్తుల కదలికలపై నిఘా ఉంచి పోలీసులకు సమాచారం ఇవ్వాలని తెలిపారు. ప్రస్తుత రోజుల్లో విస్తరిస్తున్న సైబర్ నేరాలు, సామాజిక మాధ్యమాల ద్వారా జరిగే మోసాల పట్ల ప్రజలు, ముఖ్యంగా మహిళలు అత్యంత జాగ్రత్తగా ఉండాలని ఈ సమావేశంలో అవగాహన కల్పించారు.


## మనమే మారాలి.. దేశాన్ని కాపాడాలి”-రిక్షాపై ఎమ్మెల్యే సందేశం



**క్రైమ్ కౌంటర్ : నరసరావుపేట. (ప్రతినిధి.జి.ఎం.కె. గాంధీ):**–పశ్చిమాస్య దేశాల్లో కొనసాగుతున్న యుద్ధ ఉద్రిక్తతలు, స్ట్రెయిట్ ఆఫ్ హోర్ముజ్ మూసివేత భయాలతో ప్రపంచవ్యాప్తంగా ఇంధన సంక్షోభం నెలకొన్న నేపథ్యంలో ఇంధన పొదుపుపై ప్రజల్లో చైతన్యం తీసుకురావడానికి నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు వినూత్న ప్రచారానికి శ్రీకారం చుట్టారు.“పెట్రోల్ వాహనాల్లో ప్రయాణాలు వద్దు -- రిక్షా బండి ముద్దు”అనే నినాదంతో స్వయంగా తానే రిక్షా తొక్కుతూ ప్రజల్లో అవగాహన కల్పించారు.ఆదివారం సైకిల్‌పై పర్యటించిన ఆయన సోమవారం రిక్షా బండిపై ప్రజల మధ్యకు వెళ్లి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఎమ్మెల్యే రిక్షా తొక్కుతూ వీధుల్లో పర్యటించిన దృశ్యాలు స్థానికులను ఆకట్టుకోవడమే కాకుండా సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారాయి.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశంలో పెరుగుతున్న ఇంధన వినియోగం ఆర్థిక వ్యవస్థపై తీవ్ర భారం మోపుతోందన్నారు. భారత్ భారీ స్థాయిలో పెట్రోల్, డీజిల్ దిగుమతులపై ఆధారపడుతోందని అంతర్జాతీయ పరిస్థితుల ప్రభావం నేరుగా దేశ ఆర్థిక వ్యవస్థపై పడుతోందని వివరించారు.ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ కూడా ఇంధన పొదుపును దేశభక్తితో పోల్చారని గుర్తు చేశారు.ప్రజలు సాధ్యమైనంత వరకు పబ్లిక్ ట్రాన్స్‌పోర్ట్ వినియోగించడం,కార్ పూలింగ్‌కు ప్రాధాన్యం ఇవ్వడం, సైకిల్ మరియు రిక్షా వంటి పర్యావరణ హిత వాహనాలను ఉపయోగించడం ద్వారా ఇంధన వినియోగాన్ని తగ్గించవచ్చని తెలిపారు.రిక్షా బండి ప్రయాణం కేవలం ఇంధన పొదుపుకే కాకుండా ఆరోగ్య పరిరక్షణకు, పర్యావరణ సమతౌల్యానికి కూడా ఉపయోగపడుతుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఒక్కో వ్యక్తి చిన్న మార్పు తీసుకొస్తే దేశం ఇంధన స్వావలంబన దిశగా ముందుకు సాగుతుందన్నారు. నరసరావుపేటలో ఎమ్మెల్యే చేపట్టిన ఈ వినూత్న కార్యక్రమం ఇతర ప్రజా ప్రతినిధులకు కూడా ఆదర్శంగా నిలుస్తోందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.”మన జీవనశైలి మారితేనే దేశం మారుతుంది”అనే సందేశాన్ని డాక్టర్ అరవింద బాబు ప్రజల్లోకి తీసుకెళ్తున్నారని పలువురు కొనియాడుతున్నారు.

## భూవివాదాలకు అవకాశం లేకుండా రీ సర్వే పూర్తి చేయాలి :సంజన సింహ

**క్రైమ్ కౌంటర్ :నరసరావుపేట. (ప్రతినిధి.జి.ఎం.కె. గాంధీ)** :గ్రామాల్లో చేపడుతున్న భూ రీసర్వే ప్రక్రియను ఎటువంటి పొరపాట్లు, వివాదాలకు తావులేకుండా పూర్తి పారదర్శకంగా నిర్వహించాలని జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ సంజన సింహ అధికారులను ఆదేశించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్ నుంచి రీ సర్వే,రెవెన్యూ అంశాలపై టెలీకాన్ఫరెన్స్ నిర్వహించి సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామాల్లో ఉన్న భూ సమస్యల పరిష్కారంలో మండల సర్వేయర్లు,వీఆర్వోలు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు.ప్రతి సర్వేను ఈ–కేవైసీ యాప్ ద్వారా తప్పనిసరిగా నమోదు చేసి భూముల వివరాలను ఖచ్చితత్వంతో నమోదు చేయాలని ఆదేశించారు. రాజకీయాలకు అతీతంగా విధులు నిర్వర్తిస్తూ ప్రజల్లో విశ్వాసం పెంపొందించేలా పనిచేయాలని తెలిపారు.ప్రతి సర్వే నంబర్‌పై పూర్తి స్థాయి అవగాహన కలిగి ఉండాలని డీకేటీ భూములు,పట్టా భూములు,వంకలు, పరంబోకులు వంటి భూముల వివరాలను సమగ్రంగా పరిశీలించి నివేదికలు సిద్ధం చేయాలని గ్రామ సర్వేయర్లకు సూచించారు.రీసర్వే కార్యక్రమాలను సంబంధిత ఆర్డీవోలు నిరంతరం పర్యవేక్షించాలని వీఆర్వో మరియు సర్వేయర్ లాగిన్లను ఎప్పటికప్పుడు తనిఖీ చేస్తూ పనుల పురోగతిని గమనించాలని పేర్కొన్నారు.సర్వే చేపట్టే ముందు సంబంధిత రైతులకు నోటీసులు జారీ చేసి వారి సమక్షంలోనే సర్వే నిర్వహించాలని స్పష్టం చేశారు.ప్రజలకు ఇబ్బందులు కలగకుండా భూ వివాదాలకు అవకాశం లేకుండా రీ సర్వే ప్రక్రియను సమర్థవంతంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.అదే విధంగా మంగళవారం గురజాల డివిజన్, బుధవారం సత్తెనపల్లి డివిజన్,గురువారం నరసరావుపేట డివిజన్ పరిధిలో ప్రత్యేక వర్క్‌షాప్‌లు నిర్వహించి అధికారులకు రీ సర్వేపై మార్గదర్శకాలు అందించాలని సూచించారు.




Published by katikala Vara Prasad. Owned by katikala Vara Prasad. Printed at Sunday printing press 3_4297 Saraswati complex SVN colony. guntur.ap 522006.published at D.no465 Le out no2 .Dodleru Road.Ysr Jagananna colony.Krosuru. Guntur AP. 522410. Editor. Katikala Vara Prasad.RNI APTEL/25/A2478. Ph:9849707349 . email:kvp6858@gmail.com.

## జర్నలిస్టులు కావలెను

క్రైం కౌంటర్ తెలుగు దినపత్రిక గత 15 సంవత్సరాలుగా పత్రికా రంగంలో ప్రత్యేక గుర్తింపు కలిగిన క్రైం కౌంటర్ తెలుగు దిన పత్రికలో పనిచేసేందుకు ఆసక్తి, అనుభవం కలిగిన జర్నలిస్టులు కావలెను.

ప్రకాశం



APTEL/25/A2843

# క్రైం కౌంటర్

webisite:www.crimecounter.in ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం తెలుగు దిన పత్రిక

సంపుటి : 02 సంచిక : 168 మంగళవారం 19- 05 - 2026 పేజీలు : 4 వెల. 2



## రిపోర్టర్లు కావలెను

క్రైం కౌంటర్

తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో

- జిల్లా బ్యూరోలు
- జిల్లా ఇన్‌చార్జీలు
- నియోజక వర్గ ఇన్‌చార్జీలు

కావలెను.



సంప్రదించవలసిన మా ఫోన్ నంబరు

98497 07349




**క్రైమ్ కౌంటర్ న్యూస్..... మార్కాపురం జిల్లా....**ద్విచక్ర వాహనాన్ని కారు ఢీకొట్టిన ఘటనలో ఓ వ్యక్తి మృతి చెందాడు. ఈ సంఘటన 565 జాతీయ రహదారిపై ఆదివారం జరిగింది. స్థానికులు, పోలీసులు తెలిపిన ప్రకారం.. కొనకనమిట్ల మండలంలోని చౌటపల్లి ఎస్సీ కాలనీకి చెందిన వెంగయ్య (60) ద్విచక్ర వాహనంపై కొనకన మిట్ల వెళ్లాడు. పని పూర్తిచేసు కుని తిరిగి వస్తుండగా చౌటు -పల్లి సమీపంలో కారు ఢీకొట్టింది. ఈ ఘటనలో అక్కడిక క్కడే ప్రాణాలు కోల్పాయాడు. పశువులు వ్యాపారం చేసుకుని జీవనం సాగిస్తుంటాడని కేసు నమోదు చేసి దర్యాప్త చేస్తు న్నట్లు ఎస్సై శ్రీకాంత్ తెలి పారు...........

## గతంలో మార్కాపురం ఎస్పై వాట్సప్ ను సైతం ఇలానే హ్యాక్ చేసిన సైబర్ కేటుగాళ్లు....



**క్రైమ్ కౌంటర్ న్యూస్.... మార్కాపురం జిల్లా....**మార్కాపురం జిల్లా కలెక్టర్ ఎం. విజయసునీత ఫేస్బుక్ ఖాతాను సైబర్ నేర గాళ్లు హ్యాక్ చేశారు. ఆమె ఖాతాను ఫాలో అవుతున్న వారి నకిలీ సందేశాలు పంపించారు. విషయం గుర్తించిన కలెక్టర్ వెంటనే అప్రమత్తమై ఎకౌంట్ ను బ్లాక్ చేశారు. కొత్త ఖాతా ప్రారంభించినట్లు తెలిపారు.

## ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజుకు స్వాగతం కావలి ఎమ్మెల్యే కావ్య



**కావలి, కంచర్ల మల్లికార్జున రావు క్రైశీ కౌంటర్ ప్రతినిధి,**గోపాలపురం నియోజకవర్గ శాసనసభ్యులు,నెల్లూరు జోనల్ కోఆర్డినేటర్ మద్దిపాటి వెంకటరాజు సోమవారం కావలి శాసనసభ్యులు కావ్య కృష్ణారెడ్డి నివాసానికి సోమవారం విచ్చేసి మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డిఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజును ఘనంగా సత్కరించి ఆత్మీయ స్వాగతం పలికారు.అనంతరం పార్టీ నాయకులు, కార్యకర్తలను మద్దిపాటి వెంకటరాజుకు పరిచయం చేశారు.ఇద్దరు నాయకులు నియోజకవర్గ అభివృద్ధి, పార్టీ బలోపేతం, రాబోయే కార్యక్రమాల నిర్వహణపై చర్చించినట్లు సమాచారం.ఈ కార్యక్రమంలో స్థానిక టీడీపీ నాయకులు,ప్రజాప్రతినిధులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## మంత్రి లోకేష్ ను కలిసిన ఒంగోలు ఎంపీ మాగుంట



**ఒంగోలు క్రైశీ కౌంటర్,**రాష్ట్ర విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ ను ఢిల్లీ పర్యటనలో భాగంగా ఢిల్లీ ఎయిర్ పోర్ట్ లో ఒంగోలు పార్లమెంట్ సభ్యులుమాగుంట శ్రీనివాసులు రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఆయన వెంట ఇతర పార్లమెంట్ సభ్యులు పాల్గొన్నారు.

## మజ్జిగ పంపిణీ కార్యక్రమం



**క్రైం కౌంటర్ ప్రతినిధి కందుకూరు టౌన్,**స్టార్ హెల్త్ కంపెనీ 20వ వార్షికోత్సవము సోమవారంజరిగింది. బ్రాంచ్ టీం అందించిన సహకారంతో అంబేద్కర్ విగ్రహం వద్ద నిర్వహిస్తున్న మన స్కంధపురి సేవా సమితి చలివేంద్రం వద్ద మజ్జిగ పంపిణీ కార్యక్రమం సోమవారం ఘనంగా జరిగింది.ఈ మండుటెండల్లో ప్రజలకు చల్లని ఉపశమనం అందించాలనే సేవా భావంతో ముందుకు వచ్చిన స్టార్ హెల్త్ టీంకు అభినందనలను తెలియజేశారు.

## బాలుర ఉన్నత పాఠశాల ఆకస్మిక తనిఖీ! డిఈఓ



**క్రైం కౌంటర్ ప్రతినిధి కంచర్ల మల్లికార్జున రావు నియోజకవర్గ ఇన్చార్జి కందుకూరు,**జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ను ఎస్ పి ఎస్ ఆర్ నెల్లూరు జిల్లా విద్యా శాఖ అధికారి డాక్టర్ బాలాజీ రావు సోమవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఇందులో భాగంగా ఈ పాఠశాలలోని 10వ తరగతి ఫలితాలు, విద్యార్థులకు క్లాసులు జరుగుతున్న తీరును క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ ఒకసారి ఫెయిల్ అయినంత మాత్రాన అధైర్య పడకూడదని, ఎటువంటి పరిస్థితుల్లోనూ భయపడకుండా మరల రాసి విజయం సాధించి ఉన్నత స్థానానికి చేరుకోవాలని విద్యార్థులను కోరారు.

అనంతరం కందుకూరు మండలంనకు సంబంధించిన ఒకటవ తరగతి నుండి 5వ తరగతి వరకు పాఠ్యపుస్తకములు నిల్వ ఉంచిన స్టాక్ రూమ్ ను పరిశీలించి కందుకూరు మండలంలోని అన్ని ప్రాథమిక పాఠశాలకు సంబంధించిన అన్ని సబ్జెక్టులకు సంబంధించిన టెక్స్ట బుక్స్ ను, వర్క్ బుక్స్ ను ను తరగతి వారీగా, పాఠశాలలవారీగా క్రమ పద్ధతిలో ప్యాకింగ్ చేసి వివిధ పాఠశాలల కు పంపిణీకి సిద్ధం గా ఉంచిన మండల విద్యాశాఖ అధికారులైన కే సుబ్బారెడ్డి మరియు ఎం ఎన్ కే శర్మ లను మరియు ఆఫీసు సిబ్బందిని, సిఆర్ఎంటిలను ప్రత్యేకంగా అభినందించడం జరిగింది.. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు నరసింహమూర్తి ,ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.



## సీఎం చంద్రబాబు పర్యటన ఏర్పాటులు పరిశీలన

**కావలి కంచర్ల మల్లికార్జున రావు క్రైశీ కౌంటర్ ప్రతినిధి,**- తుమ్మలపెంటలో ఈ నెల 19న సీఎం చంద్రబాబు పర్యటన ఏర్పాట్లును కలెక్టర్ హిమాన్షు శుక్లా, ఎస్పీ అజిత వేజెండ్ల,ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి.గోపాలపురం ఎమ్మెల్యే,నెల్లూరు జోనల్ కోఆర్డినేటర్ మద్దిపాటి వెంకటరాజు, తదితరులు పాల్గొన్నారు.

## - రెడ్ క్రాస్ సేవలు సమాజానికి ఆదర్శం ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి



**కావలి కంచర్ల మల్లికార్జునరావు క్రైశీ కౌంటర్ ప్రతినిధి,**పట్టణంలోని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ భవనంలో అంతర్జాతీయ రెడ్ క్రాస్ సంస్థ వ్యవస్థాపకుడు జీన్-హెన్రీ డ్యూనాంట్ విగ్రహాన్ని ఘనంగా ఆవిష్కరించారు. ఈ విగ్రహాన్ని దాతలు కలికి శ్రీహరి, కలికి పవన్ సహకారంతో నిర్మించారు. జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా, కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి కలిసి విగ్రహాన్ని ఆవిష్కరించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రెడ్ క్రాస్ సభ్యులు, సేవా కార్యక్రమాల్లో విశేష కృషి చేసిన వారికి జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా, ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి మెమెంటోలు అందజేసి సత్కరించారు. కార్యక్రమంలో వైద్యులు, సేవా సంస్థల ప్రతినిధులు, రెడ్ క్రాస్ సభ్యులు, ప్రజాప్రతినిధులు, పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి మాట్లాడుతూ.. కావలి రెడ్ క్రాస్ సంస్థ చేస్తున్న సేవలను హృదయపూర్వకంగా అభినందించారు. సమాజంలో సేవా భావంతో పనిచేసే సంస్థల్లో రెడ్ క్రాస్ ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకుందని పేర్కొన్నారు. ముఖ్యంగా క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులతో బాధపడుతున్న పేద ప్రజలకు తక్కువ ఖర్చుతో లేదా ఉచిత వైద్య సేవలు అందించేందుకు రెడ్ క్రాస్ చేస్తున్న కృషి ఎంతో గొప్పదని అన్నారు."సేవ చేయాలనే మంచి మనసుతో స్వచ్ఛందంగా ముందుకు వచ్చి సమాజానికి అండగా నిలుస్తున్న ప్రతి రెడ్ క్రాస్ సభ్యుడిని అభినందించాలి. రక్తదానం వంటి మహోన్నత కార్యక్రమాలను ప్రజల్లో ప్రోత్సహిస్తూ, ఎక్కడ అవసరం ఉంటే అక్కడ సేవ అందించడం గొప్ప విషయం. కావలి రెడ్ క్రాస్ రాష్ట్రవ్యాప్తంగా మంచి గుర్తింపు తెచ్చుకుంటోంది. నెల్లూరు జిల్లా పేరు చెప్పినప్పుడు కావలి రెడ్ క్రాస్ సేవలు ప్రత్యేకంగా గుర్తుకు వచ్చే స్థాయికి తీసుకెళ్తున్న సభ్యులందరికీ అభినందనలు" అని ఎమ్మెల్యే పేర్కొన్నారు.అలాగే వివిధ సేవా సంస్థలు కూడా రెడ్ క్రాస్‌తో కలిసి సామాజిక సేవల్లో భాగస్వామ్యం కావడం సంతోషకరమని తెలిపారు. త్వరలో నిర్మాణంలో ఉన్న క్యాన్సర్ ఇన్స్టిట్యూట్ భవనం కూడా దాతల సహకారంతో పూర్తి కానుందని ఆశాభావం వ్యక్తం చేశారు. సమాజానికి ఉపయోగపడే ఇలాంటి కార్యక్రమాలకు దాతలు ముందుకు రావడం అభినందనీయమని అన్నారు. జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా చేతుల మీదుగా జీన్-హెన్రీ డ్యూనాంట్ వంటి మహనీయుడి విగ్రహాన్ని ఆవిష్కరించడం గౌరవంగా భావిస్తున్నామని ఎమ్మెల్యే తెలిపారు. "మన కలెక్టర్ గారి చేయి చాలా మంచిది. ఆయన ఆధ్వర్యంలో రెడ్ క్రాస్ మరింత అభివృద్ధి చెందుతుంది. సేవా కార్యక్రమాలు ఇంకా విస్తృతంగా ప్రజలకు చేరుతాయి" అని అన్నారు.జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా మాట్లాడుతూ.. రెడ్ క్రాస్ సంస్థ మానవత్వానికి ప్రతీకగా నిలుస్తోందని, సేవా కార్యక్రమాల్లో సభ్యులందరూ చూపుతున్న అంకితభావం ప్రశంసనీయమని పేర్కొన్నారు. రక్తదానం, వైద్య శిబిరాలు, అత్యవసర సేవల ద్వారా ప్రజలకు అండగా నిలవాలని సూచించారు ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ సభ్యులు, కావలి పట్టణం ప్రముఖులు, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో పెంచిన పెట్రోలు, డీజిల్ ధరలను వెంటనే తగ్గించాలి

– మాజీ శాసన సభ్యులు,మార్కాపురం నియోజకవర్గ వైఎస్సార్ సీపీ ఇంచార్జి అన్నా రాంబాబు డిమాండ్

– ప్రజలపై పడుతున్న అదనపు భారాన్ని తొలగించాలి




















క్రైమ్ కౌంటర్ న్యూస్...మార్కాపురం జిల్లా.... రాష్ట్రంలో పెంచిన పెట్రోలు,డీజిల్ ధరలను వెంటనే తగ్గించి ప్రజలపై పడుతున్న అదనపు భారాన్ని తొలగించాలని డిమాండ్ చేస్తూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పిలుపు మేరకు గిద్దలూరు నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు,మార్కాపురం నియోజకవర్గ వైఎస్సార్ సీపీ ఇంచార్జి అన్నా రాంబాబు , డిమాండ్ చేస్తూ సోమవారం మార్కాపురం జిల్లా కలెక్టర్ శ్రీమతి విజయ సునీత ,కి వైఎస్సార్ సీపీ నాయకులతో కలిసి వినతిపత్రం అందచేశారు.ముందుగా మార్కాపురం గడియారం స్తంభం సెంటర్ వద్ద ఉన్న వైఎస్సార్ విగ్రహం నుండి కలెక్టర్ కార్యాలయం వరకు వైసీపీ నాయకులు,కార్యకర్తలు,ప్రజాప్రతినిధులు కలిసి భారీ నిరసన ర్యాలీ కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే అన్నా రాంబాబు , మాట్లాడుతూ పెంచిన పెట్రోలు,డీజిల్ ధరలను వెంటనే తగ్గించాలని,ఇంధనాలపై రాష్ట్ర ప్రభుత్వం విధిస్తున్న అదనపు పన్నులను పునఃసమీక్షించాలిని,ఆ భారాన్ని రాష్ట్ర ప్రభుత్వమే భరించాలని,ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలు అమలుచేయాలని,రైతులు,ఆటోకార్మికులు,రవాణా రంగ కార్మికులకు ప్రత్యేక ఉపశమనం కల్పించాలని డిమాండ్ చేశారు.ధర పెరుగుదల వల్ల సామాన్య ప్రజలపై పడుతున్నభారాన్ని తగ్గించే చర్యలుచేపట్టాలని సూచించారు.ప్రజల సమస్యలను అర్థం చేసుకుని ప్రభుత్వం వెంటనే స్పందించి పెంచిన ధరలను వెనక్కి తీసుకోవాలని మేం డిమాండ్ చేస్తున్నామన్నారు.లేని పక్షంలో ప్రజల తరఫున మరింత విస్తృత స్థాయిలో ఆందోళనలు చేపట్టాల్సి వస్తుందని హెచ్చరిస్తున్నామన్నారు.ప్రజలపై పడుతున్న అదనపు భారాన్ని తొలగించాలని డిమాండ్ చేస్తూ చంద్రబాబు తమ మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు పెట్రోల్,డీజిల్ ధరలు తగ్గించాలని మాజీ శాసనసభ్యులు,మార్కాపురం నియోజకవర్గం వైఎస్సార్ సీపీ ఇంచార్జి అన్నా రాంబాబు , డిమాండ్ చేశారు. ఇప్పటికే నిత్యావసర వస్తువుల ధరలు,విద్యుత్చార్జీలు,రవాణా ఖర్చులు పెరిగి సామాన్య మరియు మధ్యతరగతి కుటుంబాలు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఈసమయంలో ఇంధన ధరల పెంపు ప్రజలపై మరింత భారంగా మారిందన్నారు. ఈ కార్యక్రమం లో పలువురు వైఎస్సార్ సీపీ నాయకులు,కార్యకర్తలు,ప్రజాప్రతినిధులు,తదితరులు పాల్గొన్నారు...

## ఈనెల 20వ తేదీ గిద్దలూరులో దేశవ్యాప్త మెడికల్ షాప్ బంద్ సంఘీభావంగా ఎమ్మెల్యే కు వినతి పత్రం



క్రైమ్ కౌంటర్ న్యూస్ ....మార్కాపురం జిల్లా....గిద్దలూరులో దేశవ్యాప్తంగా ఈనెల 20వ తేదీన నిర్వహించనున్న మెడికల్ షాపుల బంద్‌కు మద్దతుగా స్థానిక మెడికల్ దుకాణ యజమానులు. తమ డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ నల్ల బ్యాడ్జీలు ధరించి గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డిని కలిసి వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా మెడికల్ రంగంలో ఎదురవుతున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం చేయాలని కోరారు. ఔషధ వ్యాపారులకు ఇబ్బందులు కలిగించే విధానాలను సవరించి, వ్యాపార రక్షణకు తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ది గిద్దలూరు మెడికల్ అసోసియేషన్ అధ్యక్షులు తుమ్మలపెంట వెంకటసుబ్బయ్య, సెక్రటరీ బచ్చు చంద్రశేఖర్,ట్రెజరీ తుమ్మలపెంట సురేషు సభ్యులు , ఫార్మసిస్టులు మరియు వ్యాపార సంఘ ప్రతినిధులు పాల్గొన్నారు.....



## ఏరియా ఎన్ సిడి ప్రభుత్వ ఆసుపత్రిలో క్లినిక్ ప్రారంభం

క్రైం కౌంటర్ ప్రతినిధి కంచర్ల మల్లికార్జున రావు నియోజకవర్గ ఇన్చార్జి కందుకూరు,మీ ఆరోగ్యం మీ చేతులలో బాధ్యత మీది -- భరోసా మాది” అనే ప్రభుత్వ నినాదంతో జిల్లా ద్వితీయ స్థాయి ఆరోగ్య విభాగం ఆదేశాలనుసారం “ఎన్సిడి క్లినిక్ – 333” సేవలను కందుకూరు ఏరియా ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రజలకు మరింత మెరుగైన వైద్య సేవలు అందించాలనే ఉద్దేశంతో క్లినిక్ సెంటర్‌ను మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ ఇంద్రాణి ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులుతో కలిసి సోమవారం ప్రారంభించారు.

ఎన్ సి డి అంటే సంక్రమణ చెందని వ్యాధులు). ఇవి జన్యు, శారీరక, పర్యావరణ జీవనశైలి సంబంధిత కారణాల వల్ల కలిగే దీర్ఘకాలిక వ్యాధులు. ముఖ్యంగా రక్తపోటు, మధుమేహం, గుండె సంబంధిత వ్యాధులు, క్యాన్సర్ వంటి సమస్యలను ముందుగానే గుర్తించి నివారించేందుకు ఈ క్లినిక్ ఉపయోగపడుతుందన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ ఇంద్రాణి మాట్లాడుతూ, ప్రజలు తమ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుని క్రమం తప్పకుండా వైద్య పరీక్షలను చేయించుకోవాలని సూచించారు. ప్రభుత్వం అందిస్తున్న ఉచిత వైద్య సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఎన్ సీ డి కార్యక్రమానికి సంబంధించిన వివరాలను డాక్టర్ తులసిరామ్ వెల్లడిస్తూ, 18 సంవత్సరాలు దాటిన ప్రతి ఒక్కరు కందుకూరు ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చినప్పుడు షుగర్, బీపీ, క్యాన్సర్‌కు సంబంధించిన స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహిస్తామని తెలిపారు. 60 సంవత్సరాలు పైబడిన వారికి జెరియాట్రిక్ స్క్రీనింగ్ పరీక్షలు కూడా నిర్వహిస్తామని చెప్పారు. ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే ప్రతి రోగి ఈ సదుపాయాన్ని వినియోగించుకోవాలని ఆయన కోరారు. దీర్ఘకాలిక అనారోగ్య సమస్యలను తగ్గించడంలో ఎన్సీడీ కీలకపాత్ర వహిస్తుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు గడ్డం మాలకొండయ్య, భూషయ్య, తిరుపాలు, మీనా కుమారి, ఆర్ఎంఓ డాక్టర్ వెంకటరెడ్డి, డాక్టర్ తులసిరామ్, డాక్టర్ రమాప్రియతో పాటు ఇతర వైద్య సిబ్బంది ప్రజలు పాల్గొన్నారు.

## పెరిగిన పెట్రోల్ , డీజిల్ ధరలపై వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నిరసన ఘోష!



క్రైమ్ కౌంటర్ న్యూస్..... మార్కాపురం జిల్లా..... పెరిగిన పెట్రోల్, డీజిల్ ధరలకు నిరసనగా యర్రగొండపాలెం శాసనసభ్యులు మరియు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి శ్రీ తాటిపర్తి చంద్రశేఖర్, నేతృత్వంలో నియోజకవర్గంలో భారీ ర్యాలీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే , మాట్లాడుతూ ప్రజలపై భారంగా మారిన పెట్రోల్, డీజిల్ ధరలను తక్షణమే తగ్గించాలని డిమాండ్ చేశారు.నిరసన ర్యాలీ అనంతరం, ధరల తగ్గింపును కోరుతూ తహసిల్దార్ ,కి వినతిపత్రం అందజేశారు. అనంతరం పెట్రోల్ బంకు నందు ధర్నా నిర్వహించారు. ఈ భారీ నిరసన కార్యక్రమంలో యర్రగొండపాలెం నియోజకవర్గ వైఎస్సార్సీపీ నాయకులు, క్షేత్రస్థాయి కార్యకర్తలు మరియు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు...

# పెట్రోలు,డీజిల్, గ్యాస్,నిత్యావసర ధరలను తగ్గించాలి!

## వైసిపి ఇన్చార్జి బుర్రా. మధుసూదన్ యాదవ్ డిమాండ్



**క్రైం కౌంటర్ ప్రతినిధి టి నాగ బ్రహ్మం కందుకూరు రూరల్,** పెట్రో ధరలు ఆంధ్రప్రదేశ్‌లోనే అత్యధికంగా చంద్రబాబు నాయకత్వం లోని కూటమి ప్రభుత్వం ప్రజలపై పెట్రో భారం రూ. 3,391 కోట్లు మోపిందని తక్షణమే పెంచిన పెట్రోల్ డీజిల్ ధరలను తగ్గించాలని డిమాండ్ చేస్తూ స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట భారీ ధర్నా కార్యక్రమం సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి బుర్ర మధుసూదన్ యాదవ్ దేశంలో అన్ని రాష్ట్రాల కన్నా ఆంధ్ర రాష్ట్రంలోనే అత్యధిక ధర అమలవుతుందని అన్నారు.తాజా పెంపుతో రాష్ట్రంలో లీటరు పెట్రోల్ రూ. 113.62, లీటర్ డీజిల్ రూ. 101.24కు చేరింది. చంద్రబాబు ప్రభుత్వం మరో 'బాదుడే బాదుడు' మొదలుపెట్టింది. సూపర్‌సిక్స్ తరహాలో మరో మోసంతో పచ్చి దగా చేస్తోంది.

-- అధికారంలోకి వస్తే పెట్రో ధరలు తగ్గిస్తామని మ్యానిఫెస్టోలో పెట్టి, అన్నింటిలాగే ఆ విషయాన్ని గాలికొదిలేసి చంద్రబాబు 'మరో మోసానికి తెర తీశారని విమర్శించారు.

-- ఒకవైపు సంక్షేమ, అభివృద్ధి పథకాలు, కార్యక్రమాలు లేవు. గతంలో జగనన్న ప్రభుత్వంలో అమలు చేసిన అన్ని పథకాలు రద్దు చేయడమే కాకుండా, ఇప్పుడు ఈ తరహా పెట్రో బాదుడే బాదుడుతో వాహనదారులతో పాటు, ప్రజల నడ్డి కూటమి ప్రభుత్వం విరుస్తోంది.రాష్ట్రంలో విలువ ఆధారిత పన్ను (వ్యాట్) ఎక్కువగా ఉండటంతో, దేశం మొత్తం మీద ఇక్కడే పెట్రోల్, డీజిల్ ధరలు అత్యధికంగా ఉన్నాయి. వెంటనే రాష్ట్ర ప్రభుత్వ వ్యాట్ను తగ్గించాలని డిమాండ్ చేశారు. - పెరిగిన ధరల వల్ల అధిక భారం రాష్ట్రంలోని రైతులు చిన్న సన్న కారు వ్యాపారస్తులు మధ్య తరగతి ప్రజలు వాహనదారులపై భారం పడుతుంది. ఎన్నికల ముందు చంద్రబాబు, నారా లోకేష్ తగ్గిస్తామని ఊదరగొట్టి, ప్రజలను నమ్మించేందుకు మ్యానిఫెస్టోలో కూడా పెట్టి ఇక్కడా మాట తప్పారు. ఇప్పుడు పన్ను తగ్గింపుల ఊసేఎత్తడంలేదు. చంద్రబాబుకు ఏ మాత్రం చిత్తశుద్ధి ఉన్నా, ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం పెట్రోల్, డీజిల్‌పై వ్యాట్, ఇతర బాదుడు తగ్గించి ప్రజలకు ఉపశమనం కల్పించాలని డిమాండ్ చేస్తున్నాం అని అన్నారు.



స్థానిక శాసనసభ్యులు అయితే ప్రజా సమస్యలను పరిష్కరించటం మానేసి అవినీతి అక్రమ దందాల్లో మునిగితేలుతున్నారని ఇసుక మట్టి మాఫియా రేషన్ దందాలతో పాటు ఎంతో పవిత్రమైన శ్రీ మాల్యాద్రి లక్ష్మి నరసింహ స్వామి దేవాలయంలో తన బినామీయుల ద్వారా దందాలు నిర్వహిస్తున్నారని అని తీవ్రంగా విమర్శించారు గతంలో నేను చెప్పిన విధంగానే మహిమ గల దేవునితో ఇటువంటి ఆటలు ఆడ వద్దని మరొకసారి సభాముఖంగా తెలియజేస్తున్నానని అన్నారు ఇప్పటికైనా నియోజకవర్గంలో పెరిగిన ధరలను అదుపు చేసే విధంగా ఆలోచించి ప్రజలకు మేలు చేసే కార్యక్రమాలు చేయాలని అన్నారు అంతేగాని ప్రజల సమస్యల పైన నిరసన తెలియజేస్తున్న ప్రతిపక్షాన్ని పోలీసులు ద్వారా గొంతు నొక్కాలని చూడటం శాసనసభ్యులకు తగదని హితవు పలికారు. అనంతరం సబ్ కలెక్టర్ మహిమ వంశీ గారిని కలిసి వినతిపత్రం ఇచ్చి మా నిరసన కార్యక్రమాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలని అదేవిధంగా ప్రజాస్వామ్యంలో నిరసన తెలియజేయటానికి కనీసం నీడ కోసం టెంట్ కూడా వేసుకోనికుండా పోలీసులు వ్యవహరిస్తున్న తీరును సరిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు షేక్ రఫీ, జిల్లా జనరల్ సెక్రెటరీ తోకల కొండయ్య,రాష్ట్ర బూత్ జాయింట్ సెక్రెటరీ గణేశం గంగిరెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి ముప్పవరపు కిషోర్, కందుకూరు మండల అధ్యక్షులు ఈదర రమేష్, ఉలవపాడు మండల అధ్యక్షులు నన్నం పోతురాజు వలేటివారిపాలెం మండల అధ్యక్షులు అనుమూల లక్ష్మి నరసింహ, లింగసముద్రం మండల అధ్యక్షులు నోటి వెంకటేశ్వర్ రెడ్డి లింగసముద్రం ఎంపీపీ వెన్న కృష్ణయ్య, జిల్లా సెక్రెటరీ చీమల వెంకటరాజా, రాష్ట్ర కల్చరల్ విభాగం అధికార ప్రతినిధి వల్లూరి కోటేశ్వరరావు, జిల్లా ఎస్సీ సెల్ సెక్రెటరీ గేరా.మనోహర్,జిల్లా మున్సిపల్ వింగ్ సెక్రెటరీ నగల్ల నారయ్య, క్రిస్టియన్ మైనార్టీ సెల్ అధ్యక్షులు ఉచ్చులూరి రవీంద్ర, ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షులు చనమాల కోటేశ్వరరావు, ఎస్సీ సెల్ పట్టణ ఉపాధ్యక్షులు తొండల ఆదాము, మైనారిటీ అధ్యక్షులు షేక్ రహీం, సీనియర్ నాయకులు ఉప్పుటూరి నాగేశ్వరరావు, రైతు సంఘం అధ్యక్షులు చెన్నారెడ్డి వెంకటేశ్వర్లు జిల్లా అధికార ప్రతినిధి బద్దిపూడి జయరావు, ఎస్సీ సెల్ నాయకులు పల్నాటి చెన్నయ్య, గ్రీవెన్స్ అధ్యక్షులు ఎరమాల నాగభూషణం ,నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు తుళ్లూరి ఆదిలక్ష్మి, నియోజకవర్గ అంగన్వాడి విభాగం అధ్యక్షులు దేవరకొండ ఆదిలక్ష్మి,తన్నీరు.ధరణి,లక్ష్మితదితరులు పాల్గొన్నారు.







**క్రైమ్ కౌంటర్ న్యూస్....ప్రకాశం జిల్లా....** హెచ్ఐవి ఎయిడ్స్ వ్యాధి గ్రస్తులకు వ్యాధి నిర్మూలనే లక్ష్యంతో శాస్త్రవేత్తలు నిరంతరం వ్యాక్సిన్ ఆవిష్కరణ లక్ష్యంగా వైద్య పరిశోధనలకు మద్దతు గా నిలుద్దాము అని అంతర్జాతీయ స్థాయిలోచాటి చెప్పే రోజు ఈ రోజు అని హెల్ప్ స్వచ్ఛంద సంస్థ పి. యు ప్రోగ్రాం మేనేజర్ బి దుర్గాప్రసాద్ పేర్కొన్నారు సోమవారం ఆంధ్రప్రదేశ్ ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ప్రకాశం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ప్రకాశం జిల్లా హెచ్ఐవి ఎయిడ్స్ నియంత్రణ సమీకృత వ్యూహం (దిష ) హెల్ప్ స్వచ్ఛంద సంస్థప్రాజెక్ట్ డైరెక్టర్ బివి సాగర్ ఆధ్వర్యంలోఅద్దంకి పట్టణంలోని మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులకు మే 18 ప్రపంచవ్యాప్తంగా హెచ్ఐవి వ్యాక్సిన్ అవగాహ కార్యక్రమం నిర్వహిస్తారని ఎయిడ్స్ వ్యాధికి కారణమయ్యే హెచ్ఐవి వైరస్ ను అడ్డుకోవటానికి ఒక సమర్ధమైన టి కాను కనుకోవలసిన అత్యవసరము అని ఈరోజు ప్రపంచ నికి గుర్తు చేసే రోజు అని, హెచ్ఐవి మహమ్మారిపై సమర్థవంతంగా పోరాడుతున్న శాస్త్రవేత్తలకు పరిశోధకులకు ఆరోగ్య కార్యకర్తలకు మరియు వాలంటీర్ల అభినందించటానికి ఈరోజు కేటాయించారని ఇది హెచ్ఐవి వ్యాక్సిన్ పరిశోధనలను మరియు ఎయిడ్స్ నిర్మూలన ముగియలేదని ప్రపంచాన్ని అప్రమత్తం చేయడానికి ఉద్దేశించిన అంతర్జాతీయ కార్యక్రమం అని ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం హెచ్ఐవి నివారణ పై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించడం, టీకా పరిశోధకులకు అవసరమైన అంతర్జాతీయ మద్దతు కూడగట్టడం, పరిశోధనలో నిమగ్నమైన శాస్త్రవేత్తలు ఆరోగ్య నిపుణులు శ్రమను గౌరవించడం, ప్రజారోగ్య రక్షణలో అంతర్జాతీయ భాగస్వామ్యలను పెంపొందించడం, హెచ్ఐవి మరియు ఎయిడ్స్ బాధ్యతలు పట్ల సమాజంలో ఉన్న వివక్షత తొలగించడం, పలు అంశాల పైన అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయాల్సిన ఆవశ్యకత ఉందని సమాజంలో ప్రతి ఒక్కరి పై ఉంది అని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో హెల్ప్ స్వచ్ఛంద సంస్థ అద్దంకి కోరిసపాడు మండలాల ఔట్రిచ్ వర్కర్లు టి దుర్గా భవాని వి మల్లేశ్వరి ఆర్ కృష్ణవేణి ఏ. ఎన్ ఎమ్ బి. విజయలక్ష్మి పి. ఈ లు పాల్గొన్నారు.....

## సబ్ కలెక్టర్ కు వినతిపత్రం అంద జేత




**క్రైం కౌంటర్ ప్రతినిధి కంచర్ల మల్లికార్జున రావు నియోజకవర్గ ఇన్చార్జి కందుకూరు,** చేతి వృత్తిదారుల సమాఖ్య ఆధ్వర్యంలో సబ్ కలెక్టర్ హిమవంశీకు సోమవారం వినతి పత్రంను అంద జేశారు. చేతివృత్తుదారుల సంఘం జిల్లా నాయకులు బాల బ్రహ్మాచారి మాట్లాడుతూ చేతి వృత్తిదారుల ఆదుకోవాలని ఎస్సీ, ఎస్టీ బీసీ, మైనార్టీ కార్పొరేషన్లకు నిధులు ఇవ్వాలని, ప్రతి ఒక్క రజక కుటుంబానికి 200 యూనిట్లు కరెంటు ఉచితంగా ఇవ్వాలని, వెనకబడిన వర్గాలకు 50 ఏళ్లు నిండిన ఒకరికి పెన్షన్ ఇవ్వాలని, గ్రామీణ ప్రాంతాలలో మూడు సెంట్లు, పట్టణ ప్రాంతాలలో రెండు సెంట్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు స్వర్ణకారులు పాల్గొన్నారు.

## 30 తులాల బంగారం, కేజీ వెండి, లక్ష నగదు చోరీ

**క్రైం కౌంటర్ న్యూస్ మే 18:** వేసవి నేపథ్యంలో అందరూ ఇంటి ఆవరణలో నిద్రిస్తుండగా.. దొంగలు ఇంటి వెనుక తలుపును పగులగొట్టి, 30 తులాల బంగారం, కేజీ వెండి, రూ.లక్ష నగదు చోరీ చేశారు. నంద్యాల జిల్లా ఆళ్లగడ్డ మండలం పి.చింతకుంట గ్రామంలో ఆదివారం తెల్లవారుజామున జరిగిందీ భారీ చోరీ. గ్రామంలో నివసిస్తున్న పాల వ్యాపారి పీర్ల హుస్సేన్‌కు ఇద్దరు కుమార్తెలు. పెద్దకుమార్తె షాజహాన్‌బేగం పిల్లలకు సెలవులు కావడంతో పుట్టింటికి వచ్చారు. ఆమెకు చెందిన 20 తులాల బంగారం, ఎల్‌ఐసీలో కట్టెందుకు దాచిఉంచిన రూ.లక్ష నగదును దొంగలు చోరీ చేశారు. చిన్నకుమార్తె ముంతాజ్ బేగంకు ఇటీవలే పెళ్లి జరిగింది. అక్క పుట్టింటికి వచ్చినట్టు తెలుసుకొని ముంతాజ్ బేగం కూడా పుట్టింటికి వచ్చారు. ఆమెకు సంబంధించిన 10 తులాల బంగారం కూడా దొంగలు దోచేశారు. కుటుంబ సభ్యులందరికి చెందిన కేజీ వెండిని కూడా అపహరించారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## రాజకీయాలలో ఆణిముత్యం సిపిఎం నేత డాక్టర్ మువ్వా కొండయ్య




**క్రైం కౌంటర్ ప్రతినిధి కంచర్ల మల్లికార్జున రావు నియోజకవర్గ ఇన్చార్జి కందుకూరు,** నేటి రాజకీయాలలో డాక్టర్ మువ్వా. కొండయ్య ఆణిముత్యం లాంటి వ్యక్తి అని సిపిఎం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి శ్రీనివాసరావు చెప్పారు. సోమవారం బడేవారిపాలెం గ్రామంలో జరిగిన సిపిఎం కందుకూరు డివిజన్ సీనియర్ నాయకులు, హోమియో వైద్యులు డాక్టర్. మువ్వా. కొండయ్య సంస్మరణ సభ లో శ్రీనివాసరావు మాట్లాడుతూ డాక్టర్ మువ్వా.కొండయ్య నమ్మిన సిద్ధాంతం కోసం కడవరకు సిపిఎం పార్టీలో కొనసాగారని అన్నారు. రాజకీయాలలో డాక్టర్ మువ్వా కొండయ్య అని చెప్పారు. మరణించటం అందరికీ సహజమని,కానీ విలువలతో కూడిన మంచి వ్యక్తిగా జీవించి చనిపోవడం డాక్టర్ మువ్వా కొండయ్యకే దక్కిందన్నారు. సిపిఎం అభివృద్ధికి దోహదపడటం తోపాటు, కందుకూరు నియోజకవర్గ అభివృద్ధికి ప్రణాళికలను రూపొందించిన వ్యక్తిగా డాక్టర్ కొండయ్య ఉన్నారని చెప్పారు. రాజకీయాలంటే ప్రజలలో అసహనం కలుగుతున్న ప్రస్తుత రోజుల్లో పదవులే, రాజకీయాలకు గీటురాయిగా ఉండకూడదని కొనసాగిన వ్యక్తిగా కొండయ్య ఉన్నారని పేర్కొన్నారు. అనేకమంది రాజకీయాలలోకి రాగానే పదవులు కావాలని కోరుకునే ఈరోజుల్లో, మువ్వా కొండయ్య జీవితం ఆదర్శంగా తీసుకోవాల్సిన అవసరం మనందరికీ ఉందని చెప్పారు. పొగాకు రైతులు ప్రస్తుతం సంక్షోభం లో ఉన్నారని అన్నారు. గతంలో రైతులు ఆందోళనతో గిట్టుబాటు ధరలను సాధించుకునే వారిని అన్నారు. రైతులు గళం విప్పవలసిన అవసరం నేడు ఏర్పడిందన్నారు . పొగాకు సంక్షోభంలో ఉన్న సమయంలో టంగుటూరులో ఆందోళన చేసిన రైతులపై కాల్పులు జరిపారని, ఆ సందర్భంలో పలువురు చనిపోయిన విషయాన్ని శ్రీనివాసరావు గుర్తు చేశారు. ఆ ఆందోళన ఫలితంగా పొగాకు బోర్డు ఏర్పడిందని,దానిని నిర్వీర్యం చేయటానికి ఈ ప్రభుత్వాలు పూనుకున్నాయని చెప్పారు. పొగాకు సాగు జూదం లాగా తయారైందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఐటిసి ఆధిపత్యం పొగాకు పంటపై కొనసాగుతుందని చెప్పారు. రైతులు సమస్యలలో కూరుకపోయిఉన్నా, పాలకులు పట్టించుకోవడంలేదని చెప్పారు. కందుకూరు ప్రాంతానికి ఎప్పటినుండో నాగార్జునసాగర్ కాలువను పొడిగించాలని ఉన్నప్పటికీ, అది అమలు జరగలేదని చెప్పారు. మాలకొండ వద్ద ఐరన్ ఓర్ ఉంది. దానిని జిందాల్ కంపెనీకి ఇస్తే, ఉపయోగం ఉండదని, విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ కు కేటాయిస్తే ఆదాయం వస్తుందన్నారు. దానిని ఉపయోగిస్తే కందుకూరు ప్రాంతం తో పాటు, రాష్ట్ర అభివృద్ధికి ఉపయోగపడుతుందని ఆయన చెప్పారు. సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు సిహెచ్ నరసింగరావు మాట్లాడుతూ డాక్టర్ మువ్వా. కొండయ్య చదువును ప్రోత్సహించారని చెప్పారు. కమ్యూనిస్టులు చదువుని ప్రోత్సహించడంలో ముందు వరసలో ఉన్నారని ఆయన తెలిపారు.నేడు ప్రజలు కమ్యూనిస్టులు రాజకీయాలలో ఉండాలని కోరుకుంటున్నారు. అడిగేవాళ్లు కమ్యూనిస్టులేనని ప్రజలు అభిప్రాయపడుతున్నారు. అనేక పోరాటాలు నిర్వహించిన చరిత్ర కమ్యూనిస్టులకు ఉందని, ఆ పోరాటాల ఫలితమే ప్రస్తుతం విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ ను ప్రైవేటీకరణ చేయకుండా అడ్డుకుంటుందని చెప్పారు. మువ్వా.కొండయ్య జీవితం అంతా, తాను నమ్మిన ఆశయం కోసం కృషి చేశారని తెలిపారు. ప్రభుత్వ విధానాల కారణంగా ధరలు విపరీతంగా పెరుగుతున్నాయని, రైతులు పండించిన పంటలకు, గిట్టుబాటు ధరలు ఉండటం లేదని చెప్పారు. మువ్వా కొండయ్యను స్మరించుకోవటం అంటే ఆయనకు నిజమైన నివాళులు అర్పించుకోవటమే నని నరసింగరావు చెప్పారు. మాజీ మంత్రివర్యులు మానుగుంట మహీధర రెడ్డి మాట్లాడుతూ మువ్వా.కొండయ్య మితభాషి అన్నారు. పుట్టిన ఊరిని మరిచిపోకుండా ఇండ్లు కట్టుకోవడం జరిగిందన్నారు. మువ్వా కొండయ్య తన పేరును చిరస్థాయిగా, ప్రజలలో నిలిపారని అన్నారు. ప్రజల సమస్యల పరిష్కారం కోసం ఎప్పుడు ముందుండేవారిని చెప్పారు. ప్రస్తుతం కొనసాగుతున్న ధన ప్రభావంలో కమ్యూనిస్టులు తట్టుకొని, ఉద్యమాలను ముందుకు తీసుకుపోవలసిన అవసరం నేటి సమాజానికి ఉందని పేర్కొన్నారు. సిపిఎం సీనియర్ నాయకులు ముప్పరాజు కోటయ్య అధ్యక్షతన జరిగిన ఈ సభలో సిపిఎం జిల్లా మాజీ కార్యదర్శి జాలా.అంజయ్య, సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు జీవి కొండారెడ్డి, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ముప్పా రమేష్, చీకటి శ్రీనివాసరావు, సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి బూసి సురేష్, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు ఆర్ మోహన్, కందుకూరు మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ ఘట్టమనేని చెంచురామయ్య, తెలుగుదేశం నెల్లూరు పార్లమెంటరీ ఉపాధ్యక్షులు ఉన్నం వీరాస్వామి, వైసీపీ రైతు విభాగం కందుకూరు నియోజకవర్గ అధ్యక్షులు నలమోతు చంద్రమౌళి, డాక్టర్ కొమ్మి నరసింహారావు, భాగ్యలక్ష్మి, ప్రముఖ రైతు నాయకులు పొన్నగంటి రామయ్య, సామాజికవేత్తలు బీ. వెంకటేశ్వర్లు, కాకు వెంకటస్వామి, డాక్టర్ బోడపాటి నరసింహారావు, డాక్టర్ మువ్వా కొండయ్య కుమారులు నరేంద్ర నారాయన్ కుమార్, కంచర్ల శాంతి రోహిణి, రాజేంద్ర కుమార్, రవీంద్ర కుమార్,సిపిఎం గుడ్లూరు, కందుకూరు, ఉలవపాడు, ప్రాంతీయ కమిటీ కార్యదర్శులు జి వెంకటేశ్వర్లు, ఎస్ ఎ గౌస్, జి వి బి కుమార్, సిఐటియు జిల్లా కార్యదర్శి జి శ్రీనివాసులు, పి కల్పన, కెవిపిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆండ్రా మాల్యాద్రి, సిపిఎం కొండేపి కార్యదర్శి కే.జీ. మస్తాన్, ఏపీ రైతు సంఘం వలేటివారిపాలెం మండల కన్వీనర్ మాదాల రమణయ్య తదితరులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు.

# సినిమా



## ఆ హీరో ఒక అద్భుతం..

టాలీవుడ్ విలక్షణ నటుడు శుభలేఖ సుధాకర్ తెలుగు ప్రేక్షకులకు సుపరిచితమే. ఒకప్పుడు తెలుగులో అత్యధిక చిత్రాల్లో వైవిధ్యమైన పాత్రలు పోషించి తనదైన ముద్ర వేశారు. గతంలో ఓ ఇంటర్వ్యూలో ఆయన మాట్లాడుతూ తన సుదీర్ఘ నటనా ప్రస్థానం, అరవింద సమేత చిత్రంలో జూనియర్ ఎన్టీఆర్‌తో కలిసి పనిచేసిన అనుభవం గురించి వివరించారు. తన కెరీర్లో ఎప్పుడూ ఒకేసారి పది, పదిహేను సినిమాలు చేతిలో లేవని, ఒక సినిమా పూర్తవగానే భగవంతుడి దయతో మరో అవకాశం లభించేదని అన్నారు. ప్రస్తుతం చెన్నైలో నివసిస్తున్నందున, దర్శకులు, నిర్మాతలు తనను పిలవడానికి సంకోచిస్తారని, కానీ పాత్రకు తాను సరైన వాడిని అనుకుంటే మాత్రం తప్పకుండా పిలుస్తారని పేర్కొన్నారు. అలా వచ్చిన అవకాశమే త్రివిక్రమ్ శ్రీనివాస్ దర్శకత్వంలో వచ్చిన అరవింద సమేత అని తెలిపారు. త్రివిక్రమ్‌తో పనిచేయడం ఆనందంగా ఉందని, నిర్మాత రాధాకృష్ణతో తన స్నేహం ఆత్మకథ సినిమా నుంచే ఉందని, ఫోన్ కాల్‌తో మళ్లీ ఈ ప్రాజెక్ట్‌లో కలిశామని చెప్పారు.ఒక పాత్ర చిన్నదా, పెద్దదా అన్నది ముఖ్యం కాదని, దాని ప్రభావమే ప్రధానమని సుధాకర్ స్పష్టం చేశారు. నటుడి చేతిలో ఉన్నది ఉత్తమంగా ప్రదర్శిస్తే తప్పకుండా గుర్తింపు లభిస్తుందని చెప్పుకొచ్చారు. దీనికి ఉదాహరణలుగా ప్రతిఘటన చిత్రంలో కోట శ్రీనివాసరావు పోషించిన ఒక్క సీను గల తెలంగాణ స్లాంగ్ పాత్రను, ముత్యాలముగ్గులో మాడ వెంకటేశ్వర రావు చిన్న పాత్రను గుర్తు చేసుకున్నారు. ఈ పాత్రలు నిడివిలో చిన్నవైనా, ఇప్పటికీ ప్రేక్షకుల మదిలో నిలిచిపోయాయని వివరించారు.అరవింద సమేత చిత్రంలో జూనియర్ ఎన్టీఆర్‌తో కలిసి ప్రీ-క్లైమాక్స్ ఫైట్ సీక్వెన్స్‌లో నటించడం తన అదృష్టంగా శుభలేఖ సుధాకర్ తెలిపారు. ఈ అనుభవం తన కెరీర్‌ను తదుపరి స్థాయికి తీసుకెళ్లిందని చెప్పారు. ఎన్టీఆర్ అంటే చాలా మందికి ఎనర్జీ, నటన అని తెలుసునని, అయితే ఆయనను దగ్గరగా చూసినప్పుడు ఆయనలో అంతర్గతంగా ఉన్న తపన, కృషి, కసి స్పష్టంగా కనిపిస్తాయని తెలిపారు. ఎన్టీఆర్ సెట్‌లో ఉన్నప్పుడు చాలా ఉల్లాసంగా, నవ్విస్తూ, నవ్వుతూ ఉంటారని, ఎప్పుడూ డైలాగులు చదువుకోవడం కనిపించదని సుధాకర్ ఆశ్చర్యం వ్యక్తం చేశారు. టేక్ అనగానే, నాలుగు, ఐదు పేజీల డైలాగులను కూడా ఎప్పుడూ చదువుకోనట్లుగానే వచ్చి, సింగిల్ టేక్‌లో పూర్తి చేస్తారని ప్రశంసలు కురిపించారు. కెమెరామ్యాన్ లేదా పక్కన కో-ఆర్టిస్ట్ వల్ల పొరపాటు జరిగితే తప్ప, ఎన్టీఆర్ తరఫున ఎప్పుడూ పర్ఫెక్ట్ ఉంటుందని అన్నారు. ఒక సందర్భంలో రామ్-లక్ష్మణ్ మాస్టర్స్ జూనియర్ ఎన్టీఆర్ కెమెరా కోసమే పుట్టారేమో అని చెప్పిన మాటలను సుధాకర్ గుర్తు చేసుకున్నారు.



## పచ్చి మామిడి కాయతో ఆరోగ్యానికి పిచ్చి లాభాలు.



వేసవి రాగానే అందరికీ ముందుగా గుర్తొచ్చేది పండ్ల రాజైన మామిడి పండు. ఆ తియ్యని, రసవంతమైన రుచిని ఇష్టపడని వారుండరు. అయితే కేవలం పండు మాత్రమే కాదు.. పుల్లగా ఉండే పచ్చి మామిడికాయ కూడా ఈ సీజన్‌లో ఒక అమృతం లాంటిదనే చెప్పాలి. ఉగాది పచ్చడి నుండి నోరూరించే ఆవకాయ వరకు, ఘాటైన చట్నీల నుండి చల్లని ఆమ్ పన్నా వరకు పచ్చి మామిడికాయలను ప్రతి ఇంట్లో రకరకాలుగా వాడుతుంటారు. పచ్చి మామిడికాయ కేవలం నోటికి రుచిని అందించడమే కాదు.. ఎండ తీవ్రత నుండి మన శరీరాన్ని కాపాడే బోలెడన్ని పోషకాల గని అని నిపుణులు చెబుతున్నారు. ఇందులో విటమిన్ ఎ, సి, కె, బి6 లతో పాటు ఫైబర్, ఫోలేట్, పొటాషియం, మెగ్నీషియం, ఐరన్, జింక్ వంటి ఖనిజాలు పుష్కలంగా ఉన్నాయి. వేసవిలో పచ్చి మామిడికాయను మన డైట్‌లో చేర్చుకోవడం వల్ల కలిగే ఆ 6 అద్భుత ఆరోగ్య ప్రయోజనాల గురించి తెలుసుకుందాం..

జీర్ణక్రియకు అమృతం.. మలబద్ధకానికి చెక్

నిపుణుల అభిప్రాయం ప్రకారం.. పచ్చి మామిడికాయలలో పీచుపదార్థం అత్యధికంగా ఉంటుంది. ఇది జీర్ణక్రియను వేగవంతం చేస్తుంది. వేసవిలో వేడి వల్ల వచ్చే మలబద్ధకం, కడుపు ఉబ్బరం, ఎసిడిటీ వంటి సమస్యలను నివారించడంలో పచ్చి మామిడికాయ ఒక దివ్యౌషధంగా పనిచేస్తుంది.

నిగనిగలాడే చర్మం.. దృఢమైన జుట్టు

పచ్చి మామిడిలో ఉండే విటమిన్ ఎ, విటమిన్ సి, జింక్, ఐరన్, విటమిన్ ఇ వంటి పోషకాలు మీ జుట్టుకు, చర్మానికి అద్భుతమైన పోషణను అందిస్తాయి. ఇందులోని విటమిన్ సి శరీరంలో కొల్లాజెన్ ఉత్పత్తిని పెంచి చర్మంపై ముడతలు పడకుండా గ్లో తెస్తుంది. అలాగే ఐరన్, జింక్ జుట్టు కుదుళ్లను బలపరిచి జుట్టు రాలడాన్ని తగ్గిస్తాయి.

గుండె ఆరోగ్యానికి శ్రీరామరక్ష

పచ్చి మామిడికాయలలో శరీరంలోని ఫ్రీ రాడికల్స్‌తో పోరాడటానికి సహాయపడే పవర్‌ఫుల్ యాంటీఆక్సిడెంట్లు ఉన్నాయి. అంతేకాకుండా వాటిలోని ఫైబర్, పొటాషియం రక్తపోటును అదుపులో ఉంచి, రక్త ప్రసరణను మెరుగుపరుస్తాయి. తద్వారా మొత్తం గుండె ఆరోగ్యం మెరుగ్గా ఉంటుంది.

డయాబెటిస్ ఉన్నవారికి కూడా సేఫ్

పచ్చి మామిడికాయకు గ్లైసెమిక్ ఇండెక్స్ చాలా తక్కువగా ఉంటుంది. దీనివల్ల ఇది తిన్న తర్వాత రక్తంలో చక్కెర స్థాయిలు అకస్మాత్తుగా పెరగవు. ఇందులో పీచుపదార్థం అధికంగా ఉండటం వల్ల, ఇది మధుమేహ రోగుల మెటబాలిజానికి ఎంతో ఉపయోగపడుతుంది. అయితే ఊరగాయల రూపంలో కాకుండా పచ్చి ముక్కలుగా లేదా పన్నా రూపంలో తీసుకోవడం మంచిది.

డీహైడ్రేషన్, వడదెబ్బ నుండి రక్షణ

ఎండల్లో తిరగడం వల్ల శరీరం లోని సోడియం క్లోరైడ్, స్వేదం రూపంలో బయటకు పోయి నీరసం వస్తుంది. పచ్చి మామిడికాయను కొద్దిగా ఉప్పు చల్లుకుని తినడం వల్ల లేదా దాని జ్యూస్ తాగడం వల్ల శరీరంలో ఎలక్ట్రోలైట్స్ సమతుల్యత దెబ్బతినకుండా ఉంటుంది. ఇది వడదెబ్బ తగలకుండా బాడీని చల్లబరుస్తుంది.

లివర్, గాల్ బ్లాడర్ క్లీనింగ్

పచ్చి మామిడి ముక్కలను నమలడం వల్ల లాలాజలం, పిత రసం ఉత్పత్తి పెరుగుతుంది. ఇది కాలేయాన్ని శుభ్రపరచడానికి, ప్రేగులలో బ్యాక్టీరియల్ ఇన్‌ఫెక్షన్లను అరికట్టడానికి ఎంతగానో తోడ్పడుతుంది.

పచ్చి మామిడికాయ ఆరోగ్యానికి ఎంతో మేలు చేసినప్పటికీ, దీనిని అతిగా తినకూడదు. ముఖ్యంగా కాయ కోసినప్పుడు వచ్చే జిగురు నోటికి లేదా పెదవులకు అంటకుండా జాగ్రత్తపడాలి, లేదంటే బొబ్బలు వచ్చే అవకాశం ఉంది.

## వేసవి స్పెషల్ సీజనల్ ఫ్రూట్ మ్యాజిక్



దక్షిణ భారతదేశంలో పనస వినియోగం చాలా ఎక్కువ. ముఖ్యంగా కేరళలో వందల రకాల పనస చెట్లు ఉన్నాయి. సాధారణంగా పనసకాయతో కూరలు, వేపుళ్లు, చిప్స్, అప్పడాలు, స్వీట్లు తయారు చేయడం మనకు తెలిసిందే. అయితే బెంగళూరులోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హార్టికల్చర్ రీసర్చ్ పనసపై పలు పరిశోధనలు చేసి సరికొత్త ఉత్పత్తులను మార్కెట్‌కు పరిచయం చేసింది.

పనస గుజ్జుతో జ్యూస్, చాక్లెట్లు, బిస్కెట్లను రూపొందించింది. ఇందులో ఎలాంటి చక్కెర గానీ, ప్రిజర్వేటివ్స్ (నిల్వ పదార్థాలు) గానీ ఉపయోగించకపోయినా, ఆరు నెలల వరకు పాడవకుండా నిల్వ ఉండేలా శాస్త్రవేత్తలు దీనిని తయారు చేయడం విశేషం. పనస గింజల పిండితో చేసిన బిస్కెట్లు, గోధుమ పిండితో కలిపిన చాక్లెట్లు కూడా ఆరోగ్యకరమైన ప్రత్యామ్నాయాలుగా ప్రాచుర్యం పొందుతున్నాయి.

మటన్‌కు ప్రత్యామ్నాయంగా 'పనస'

కరోనా మహమ్మారి తర్వాత ప్రజల్లో ఆరోగ్యంపై అవగాహన బాగా పెరిగింది. ఈ క్రమంలోనే చాలామంది మాంసాహారానికి బదులుగా పనసను ఉపయోగించడం ప్రారంభించారు. దీంతో పనస బిర్యానీ, పనస కూర, పనస కట్లెట్స్ వంటి వంటకాలకు మార్కెట్లో డిమాండ్ విపరీతంగా పెరిగింది.

పనసకాయకు దేశవ్యాప్తంగా వివిధ ప్రాంతాల్లో విభిన్నమైన గుర్తింపు ఉంది. బెంగాల్‌లో పనసను 'గాచ్ పతా' అని పిలుస్తారు. అంటే "గొర్రె చెట్టు" అని అర్థం. పనస ముక్కల ఆకృతి, రుచి దాదాపు మటన్‌లా ఉండటంతో ఆ పేరు వచ్చింది. బీహార్‌లో కాలా మటన్ తరహాలో పనస కర్రీ వండుతారు. అలాగే గోవాలో కొన్ని రకాల సాంప్రదాయ వంటల్లో చేపలకు బదులుగా పనస ముక్కలను ఉపయోగించడం విశేషం. మన తెలుగు రాష్ట్రాల్లో పనస పొట్టు ఆవకూర, పనసకాయ బిర్యానీ, పనస గింజల వేపుడు వంటివి ప్రత్యేక రుచులుగా ఎంతో గుర్తింపు పొందాయి.

ఆరోగ్య ప్రయోజనాలు

ఆరోగ్యానికి రక్షణ కవచంలా నిలిచే ఎన్నో పోషకాలు పనసలో దాగున్నాయి. దీనిని క్రమం తప్పకుండా ఆహారంలో భాగం చేసుకోవడం వల్ల కలిగే ప్రయోజనాలు ఇవే.

ఇందులో విటమిన్--సి మరియు యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉండటం వల్ల శరీరంలో రోగనిరోధక శక్తి పెరుగుతుంది. ఇన్ఫెక్షన్ల బారిన పడకుండా కాపాడుతుంది.

పనసలో లభించే పొటాషియం రక్తపోటును అదుపులో ఉంచి, గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది.

ఇందులోని సమృద్ధియైన పీచు పదార్థాలు (ఫైబర్) జీర్ణక్రియను వేగవంతం చేసి, మలబద్ధకం వంటి సమస్యలను నివారిస్తాయి.

బీటా కెరోటిన్ అధికంగా ఉండటం వల్ల కంటిచూపు మెరుగుపడటానికి ఇది ఎంతో మేలు చేస్తుంది.

పనసలో ఉండే కాల్షియం, ఐరన్ వంటి ముఖ్యమైన ఖనిజాలు ఎముకలను బలంగా ఉంచడమే కాకుండా, రక్తహీనత రాకుండా కాపాడతాయి.

కేవలం ఒక సాధారణ ఫలంగానే కాకుండా, బిర్యానీలు, స్నాక్స్, హెల్తీ చాక్లెట్ల రూపంలోనూ అలరిస్తున్న పనసను ఈ వేసవిలో అస్సలు మిస్ అవ్వకండి.

## అఫ్ఘాన్‌తో వన్డే సిరీస్‌కు భారత జట్టు ఇదే..?



అఫ్ఘానిస్తాన్ పర్యటన జూన్ 6 నుంచి 10 వరకు జరిగే ఏకైక టెస్ట్ మ్యాచ్‌తో ప్రారంభం కానుంది. ఆ తర్వాత జూన్ 14 నుంచి 20 వరకు ఇరు జట్ల మధ్య మూడు వన్డేల సిరీస్ జరగనుంది. ఈ వన్డే సిరీస్ కోసం ప్రకటించబోయే భారత జట్టులో కొన్ని కీలక మార్పులు చోటుచేసుకునే అవకాశం ఉంది. ముఖ్యంగా ముంబై ఇండియన్స్ తరపున ఆడుతూ మోకాలి నరాల నొప్పితో (హామ్‌స్ట్రింగ్) బాధపడుతున్న సీనియర్ ఓపెనర్ రోహిత్ శర్మకు ఈ సిరీస్ నుంచి విశ్రాంతి ఇవ్వనున్నారు. అతని వయసు, ఫిట్‌నెస్‌ను పరిగణనలోకి తీసుకుని సెలక్టర్లు ఈ నిర్ణయం తీసుకోనున్నారు. రోహిత్ స్థానంలో యువ ఆటగాడు దేవదత్ పడిక్కల్‌ను జట్టులోకి తీసుకునే అవకాశం ఉంది. ఇక యువ ఓపెనర్ శుభ్‌మన్ గిల్ జట్టును ముందుండి నడిపించనున్నాడు.విరాట్ కోహ్లీ కంటిన్యూ.. సంజూ శాంసన్‌కు బంపర్ ఆఫర్..!

ప్రస్తుతం 37 ఏళ్ల వయసులోనూ అద్భుతమైన ఫామ్‌లో ఉన్న రికార్డుల రారాజు విరాట్ కోహ్లీ మాత్రం ఈ సిరీస్‌కు అందుబాటులో ఉండనున్నాడు. ఈ మధ్య కాలంలో వన్డే ఫార్మాట్ మ్యాచ్‌లు తక్కువగా జరుగుతుండటంతో, పరుగుల వరద పారించడానికి కోహ్లీ ఈ అవకాశాన్ని వదులుకోవడానికి సిద్ధంగా లేడు. మరోవైపు వికెట్ కీపర్ స్థానంలో రిషభ్ పంత్ స్థానంలో కేరళ స్టార్ సంజూ శాంసన్‌కు మళ్లీ పిలుపు వచ్చే అవకాశం ఉంది. మరో కీపర్‌గా కేఎల్ రాహుల్ తన స్థానాన్ని నిలబెట్టుకోగా, శ్రేయస్ అయ్యర్ వైస్ కెప్టెన్‌గా వ్యవహరించనున్నాడు. యువ ఓపెనర్ యశస్వి జైస్వాల్ కూడా బ్యాటింగ్ విభాగాన్ని బలోపేతం చేయనున్నాడు.ఆల్‌రౌండర్ల విభాగంలో నితీష్ కుమార్ రెడ్డి, హార్దిక్ పాండ్యా..!

రాబోయే 2027 వన్డే ప్రపంచ కప్‌ను దృష్టిలో ఉంచుకుని సెలక్టర్లు ఇప్పటి నుంచే జట్టును స్థిరీకరించే పనిలో పడ్డారు. ఐపీఎల్ 2026లో బ్యాటుతోనూ, బంతితోనూ అదరగొడుతున్న వాషింగ్టన్ సుందర్ జట్టులో తన స్థానాన్ని ఖాయం చేసుకోగా, రవీంద్ర జడేజా స్థానంలో అక్షర్ పటేల్‌ను మొదటి ఎంపికగా పరిశీలిస్తున్నారు. ఐపీఎల్‌లో ఆశించిన స్థాయిలో రాణించకపోయినా వన్డేల్లో అక్షర్ నమ్మకమైన ఆటగాడిగా గుర్తింపు పొందాడు. న్యూజిలాండ్ సిరీస్‌కు దూరమైన స్టార్ ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్యా తిరిగి జట్టులోకి వస్తుండగా, తెలుగు తేజం నితీష్ కుమార్ రెడ్డికి కూడా ఆల్‌రౌండర్ల కోటాలో చోటు దక్కడం ఖాయంగా కనిపిస్తోంది.

బౌలింగ్ విభాగంలో కొత్త ముఖం.. ప్రిన్స్ యాదవ్‌కు చోటు..?

భారత పేస్ దళాన్ని జస్ప్రీత్ బుమ్రా, మహ్మద్ సిరాజ్ ముందుండి నడిపించనున్నారు. స్పిన్ విభాగంలో కుల్దీప్ యాదవ్ స్థానంలో రవి బిష్ణోయ్ వైపు సెలక్టర్లు మొగ్గు చూపుతున్నారు.

Published by katikala Vara Prasad. Owned by katikala Vara Prasad. Printed at Sunday printing press 3_4297 Saraswati complex SVN colony. guntur.ap 522006.published at HNo:1-94 nekunampuram,pokur,Prakasam,andhrapradesh 523113Editor. Katikala Vara Prasad.RNI APTEL/25/A2843. Ph:9849707349 . email:kvp6858@gmail.com.

జర్నలిస్టులు కావలెను

క్రైం కౌంటర్ తెలుగు దినపత్రిక గత 15 సంవత్సరాలుగా పత్రికా రంగంలో ప్రత్యేక గుర్తింపు కలిగిన క్రైం కౌంటర్ తెలుగు దిన పత్రికలో పనిచేసేందుకు ఆసక్తి, అనుభవం కలిగిన జర్నలిస్టులు కావలెను.



APTEL/25/A2844

క్రైం కౌంటర్

webisite:www.crimecounter.in ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం తెలుగు దిన పత్రిక

క్రిష్ణా సంపుటి : 02 సంచిక : 173 మంగళవారం 19- 05 - 2026 పేజీలు : 4 వెల. 2



రిపోర్టర్లు కావలెను

క్రైం కౌంటర్

తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో
- జిల్లా బ్యూరోలు
- జిల్లా ఇన్‌చార్జీలు
- నియోజక వర్గ ఇన్‌చార్జీలు
కావలెను.

సంప్రదించవలసిన మా ఫోన్ నంబరు
98497 07349


# మూలపాడులో ఆక్రమణల తొలగింపు.!

## - జాతీయ రహదారి భూములను స్వాధీనం చేసుకున్న అధికారులు





**ఎన్టీఆర్ జిల్లా,ఇబ్రహీంపట్నం మండలం,మే 18(క్రైం కౌంటర్ బ్యూరో చీఫ్ సల్మాన్):** మూలపాడు గ్రామంలో జాతీయ రహదారి 65 భూములపై జరిగిన ఆక్రమణలను సోమవారం అధికారులు తొలగించారు. సంవత్సరాలుగా ప్రభుత్వ స్థలాల్లో అక్రమంగా నిర్మించిన ఇళ్లను జేసీబీలు, డోజర్ల సహాయంతో కూల్చివేశారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీషా ఐఏఎస్ ఆదేశాల మేరకు, సీపీ ఎస్.వి. రాజశేఖర్ బాబు పర్యవేక్షణలో ఏసీపీ దుర్గారావు ఆధ్వర్యంలో ఈ చర్యలు చేపట్టారు. ఇబ్రహీంపట్నం సీఐ సుబ్రహ్మణ్యం, జాతీయ రహదారి అధికారులు, పంచాయతీ సిబ్బంది, ట్రాఫిక్ పోలీసులు కార్యక్రమంలో పాల్గొని బందోబస్తును ఏర్పాటు చేశారు. గత ఆరు నెలలుగా పలుమార్లు నోటీసులు ఇచ్చినా ఆక్రమణదారులు ఖాళీ చేయకపోవడంతో జిల్లా అధికారుల ఆదేశాల మేరకు తొలగింపు చర్యలు చేపట్టినట్లు ఏసీపీ దుర్గారావు తెలిపారు.

# పిజిఆర్ఎస్ అర్జీల సత్వర పరిష్కారం పై దృష్టి సారించండి.!


## అధికారులను ఆదేశించిన కలెక్టర్ డా. జి. లక్ష్మీశ






**ఎన్టీఆర్ జిల్లా,కలెక్టరేట్,మే 18(క్రైం కౌంటర్ బ్యూరో చీఫ్ సల్మాన్):** ఎన్టీఆర్ జిల్లా కలెక్టరేట్ లో సోమవారం నిర్వహించిన పిజిఆర్ఎస్ కు ప్రజల నుంచి 141 అర్జీలు అందాయని జిల్లా కలెక్టర్ డా. జి లక్ష్మీశ తెలిపారు. స్థానిక కలెక్టరేట్లోని శ్రీ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో ప్రజల నుంచి అర్జీలను స్వీకరించిన అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ,అర్జీల పరిష్కారంలో జాప్యం ఉండరాదన్నారు. అర్జీ దారు కు సత్వర, సంతృప్తికర పరిష్కారం లభించేలా చూడాలని అధికారులను ఆదేశించారు. 141 అర్జీలలో నేరుగా 81, ఆన్లైన్లో 60 అర్జీలు వచ్చాయని చెప్పారు. పోలీసు శాఖకు అత్యధికంగా 33 అర్జీలు అందాయని చెప్పారు. రెవిన్యూ శాఖకు 20, పురపాలన, పట్టణాభివృద్ధి శాఖకు 26, పంచాయతీరాజ్ శాఖకు 18 ఫిర్యాదులు వచ్చాయన్నారు. విభిన్న ప్రతిభావంతులు 5, పౌరసరఫరాల శాఖకు 4, డిఆర్డిఏ 4, రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్ 4, ఆర్ డబ్ల్యు ఎస్ 4, ఏపీ సీపీడీసీఎల్ 3, మైన్స్ 3, ఏపీ ఎస్ డబ్ల్యు ఆర్ ఈ ఐ ఎస్ 2, కలెక్టరేట్ 2, హౌసింగ్ 2, కార్మిక 2, ఏపీపీఎస్సీ, ఎల్ డి ఎం, ఎస్ జి ఎస్ డబ్ల్యు, టెక్నికల్ ఎడ్యుకేషన్, రవాణా శాఖలకు ఒక్కొక్కటి చొప్పున అర్జీలు అందినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ, డిఆర్ఓ ఎం.లక్ష్మీ నరసింహం, స్వర్ణ గ్రామం, స్వర్ణ వార్డ్ ప్రత్యేక అధికారి జ్యోతి, అన్ని శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు

# అటవీ సంపద పరిరక్షణలో టీటీడీ భేష్



**క్రైం కౌంటర్ న్యూస్ మే 18:** శేషాచల అడవుల పరిరక్షణలో టీటీడీ అటవీ విభాగం కృషికి గుర్తింపు లభించింది. ఈ విభాగం పరిధిలో 2,719 హెక్టార్ల అరణ్య ప్రాంతం ఉండగా, తాజాగా విడుదల చేసిన ఇండియా స్టేట్ ఆఫ్ ఫారెస్ట్ నివేదిక (ఐఎస్ఎఫ్ఆర్) ప్రకారం సుమారు 2,431 హెక్టార్లలో (89.40్ణ) అటవీ ప్రాంతం నమోదైంది. ఇది దేశంలోనే టీటీడీని అగ్రగామిగా నిలిపింది. టీటీడీ అటవీశాఖ 1980 నుంచి శేషాచల అరణ్య సంపదను పరిరక్షిస్తూ, పర్యావరణ సమతుల్యతను కాపాడుతూ జీవవైవిధ్య పరిరక్షణలో కీలక ప్రాత పోషిస్తోంది. తిరుమలలో రెండు, తిరుపతిలో రెండు ఫారెస్ట్ రేంజ్‌లు ఉన్నాయి. చెట్ల నరికివేత, వేటను ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు అరికడుతుండగా ప్రత్యేక శిక్షణ పొందిన ఫైర్‌లైన్ బృందాలు అగ్ని ప్రమాదాలు జరగకుండా చూస్తున్నాయి. విదేశీ జాతికి చెందిన అకేషియా చెట్ల స్థానంలో స్థానిక వృక్ష సంపదను పునరుద్ధరించే కార్యక్రమంలో భాగంగా 576 హెక్టార్లలో రావి, మర్రి, జువ్వి, మేడి, సంపంగి, మామిడి, గంధం, ఎర్రచందనం, ఉసిరి, నేరేడు తదితర మొక్కలను దశల వారీగా నాటుతున్నారు. ఇప్పటికే 22 హెక్టార్లలో పనులు పూర్తయ్యాయి. మరోవైపు ఏనుగులు, చిరుతలు, ఎలుగుబంట్లు, పాముల వంటి వన్యప్రాణుల రక్షణకు చర్యలు తీసుకుంటున్నారు. వేసవి తీవ్రతను దృష్టిలో పెట్టుకుని జంతువుల దాహార్తి తీర్చేందుకు సాసర్ పిట్స్ (నీటి గుంతలు) ఏర్పాటు చేసి వాటిలో నీటిని నింపుతున్నారు. అలాగే దర్శన క్యూలైన్ ప్రాంగణంలో మూడు స్నేక్ రెస్క్యూ బృందాలను ఉంచుతున్నారు. ఇక తిరుమల, టీటీడీ ఆలయాల అవసరాల కోసం శ్రీగంధం చెక్కలు, వంటచెరకు, దర్భ గడ్డి, ఇతర పూజా సామగ్రిని టీటీడీ అటవీ విభాగం సమకూరుస్తోంది. తిరుమల, తిరుపతి రహదారిలో డివైడర్లు, ఉద్యానవనాలు, పచ్చదనం అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహిస్తోంది. మొత్తం 24 కిలోమీటర్ల మేర రహదారి డివైడర్లు, 25 ఉద్యానవనాలను సంరక్షిస్తోంది. ఆయుర్వేద ఔషధాల తయారీకి అవసరమైన ముడిపదార్థాలను కూడా సరఫరా చేస్తోంది. ప్రస్తుతం పవిత్ర వనం, దివ్యఔషధ వనం, పలమనేరు టింబర్ ప్లాంటేషన్, వన్యప్రాణి ఘర్షణల నివారణకు వైల్డ్‌లైఫ్ ఇన్‌స్టిట్యూట్ భాగస్వామ్యం, కొండల పచ్చదనం పెంపు వంటి పలు కీలకమైన ప్రాజెక్టులను టీటీడీ ఫారెస్ట్ విభాగం అమలుచేస్తోంది. అటవీ సంపదను సంరక్షించడం ద్వారా భవిష్యత్తు తరాలకు ప్రకృతి వారసత్వాన్ని అందించడం లక్ష్యంగా పనిచేస్తోంది.



# ఆక్వా రైతుల సమస్యలను పట్టించుకోండి

**క్రైం కౌంటర్ న్యూస్ మే 18:** రాష్ట్రంలో పొగాకు రైతుల సమస్యలపై కేంద్ర మంత్రులు నిర్మలా సీతారామన్, పీయుష్ గోయల్‌కు సీఎం చంద్రబాబు ఆదివారం లేఖలు రాశారు. రాష్ట్రంలోని వర్జీనియా పొగాకు రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను పేర్కొన్నారు. ఫిబ్రవరి 1 నుంచి సిగరెట్లపై సవరించిన పన్నుల విధానంవల్ల పొగాకు రైతులకు ఇబ్బందులు ఎదురవుతున్నట్లు పేర్కొన్నారు. 'గతేడాది వేలంలో కిలో పొగాకు ప్రారంభ ధర రూ.280 ఉంటే ప్రస్తుత ఏడాది రూ.250కి పడిపోయింది. పొగాకు కొనుగోలు చేసే కంపెనీలు కొనుగోలు పరిమాణాన్ని తగ్గించుకోవడంతో రైతులకు నష్టం జరుగుతోంది. అంతర్జాతీయంగా ఏర్పడిన భౌగోళిక, రాజకీయ పరిస్థితుల నేపథ్యంలో ఎగుమతిదారులు కూడా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రాష్ట్రంలో దాదాపు 43 వేల మంది రైతులతోపాటు, దీనిపై ఆధారపడిన లక్షలాది మంది కార్మికుల జీవనోపాధి ప్రమాదంలో పడింది' అని లేఖలో పేర్కొన్నారు.రొయ్యల ఎగుమతుల్లో సంక్షోభాన్ని నివారించాలి ఏపీలో ఆక్వా రైతులు, రొయ్యల ఎగుమతుల సంక్షోభంపై కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయ్న?షగోయల్‌కు సీఎం చంద్రబాబు మరో లేఖ రాశారు. రొయ్యల ఎగుమతులపై అమెరికా విధిస్తున్న 50శాతం సుంకంతో భారత ఎగుమతులపై 60శాతం పన్ను భారం పడుతోందన్నారు. ప్రస్తుతం ఏపీ నుంచి రూ.25వేల కోట్ల ఎగుమతులకు నష్టం వాటిల్లే ప్రమాదం ఉందన్నారు. రాష్ట్రంలోని 2.5 లక్షల ఆక్వా రైతు కుటుంబాలు, 30లక్షలపైగా కార్మికులు ఉపాధి కోల్పోయే పరిస్థితి ఏర్పడిందని పేర్కొన్నారు. దేశీయ మార్కెట్‌లోనూ ఆక్వా ఉత్పత్తుల ధరలు 20-25శాతం మేర పడిపోయాయని సీఎం వివరించారు. ఏపీలో ఫ్రాన్ ప్రొడ్యూసర్స్ కోఆర్డినేషన్ కమిటీ ఏర్పాటు కోసం ఎన్ఎఫ్‌డీబీ ద్వారా రూ.100కోట్ల కార్పస్ ఫండ్ మంజూరు చేయాలని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌కు మరో లేఖ రాశారు. ఏపీలో అదనపు రీజనల్ ఫిషరీస్ ఇనిస్టిట్యూట్ ఏర్పాటు చేయాలని కోరారు.

# మదనపల్లె మున్సిపాలిటీ కార్యాలయం

**క్రైం కౌంటర్ న్యూస్ మే 18:** జిల్లాలోని మున్సిపాలిటీల్లో వార్డుల పునర్విభజన ప్రక్రియ పూర్తయింది. ప్రభుత్వ నిబంధనల ప్రకారం మదనపల్లె, రాయచోటి, పుంగనూరు మున్సిపాలిటీలలో పూర్వపు వార్డుల ఆధారంగా మార్పులు, చేర్పులు చేసి కొత్త వార్డులను విభజించారు. మూడు మున్సిపాలిటీల్లో ఇదివరకే మొత్తం 100 వార్డులు ఉండగా విభజన అనంతరం వాటి సంఖ్య 128కి పెరిగింది. 2026 జనవరి ఒకటో తేదీ నాటికి ఓటర్ల సంఖ్య, 2011 జనాభా గణాంకాల ఆధారంగా వీటిని ఏర్పాటు చేశారు. ఈ క్రమంలో మదనపల్లె, రాయచోటి, పుంగనూరు కమిషనర్లు కె.ప్రమీల, రమణారెడ్డి, మధుసూదన్‌రెడ్డి ఆదివారం ఫామ్-1 నోటిఫికేషన్ విడుదల చేశారు. సోమవారం నుంచి 24వ తేదీ వరకూ వార్డుల సరిహద్దులపై సూచనలు, సలహాలతోపాటు అభ్యంతరాలను లిఖితపూర్వకంగా తెలపాలని సూచించారు. 25వతేదీ నుంచి జూన్ 5 వరకు ప్రజల నుంచి వచ్చిన సలహాలు, సూచనలు, అభ్యంతరాలను మున్సిపల్ అధికారులు కలెక్టర్‌కు నివేదిస్తారు. జూన్ 6వ తేదీ నుంచి 11 వరకూ కలెక్టర్ వీటిని పరిశీలించిన అనంతరం మున్సిపల్ డీఎంఏకు, అక్కడి నుంచి ప్రభుత్వానికి వెళ్లనుంది. చివరిగా పరిశీలించిన తర్వాత ప్రభుత్వం గెజిట్ జారీ చేయనుంది. ఆ జాబితా ఆధారంగానే ఎన్నికలకు వెళ్లనున్నారు.మదనపల్లె సెలెక్షన్ గ్రేడ్ మున్సిపాలిటీలో 2011 లెక్కల ప్రకారం 1,36,414 మంది జనాభా, 1,16,980 మంది ఓటర్లు ఉన్నారు. అలాగే పురపాలికలో గతంలో 35 వార్డులు ఉండగా తాజాగా ఆ సంఖ్య 48 పెరిగింది. కొత్తగా 13 వార్డులు పెరిగాయి. 48 వార్డులలో ఒక్కో వార్డుల్లో కనిష్టంగా 2,168 మంది, గరిష్ఠంగా 2,685 మంది ఓటర్లు ఉన్నారు. అలాగే సగటున 2,437 ఓటర్లకు చేరారు. రాయచోటి మున్సిపాలిటీలో 89,763 మంది జనాభా, 79,224 మంది ఓటర్లు ఉన్నారు. ప్రస్తుతం 34 వార్డులు ఉండగా, విభజన తర్వాత వాటి సంఖ్య 44 చేరింది. కొత్తగా పది వార్డులు పెరిగాయి. పుంగనూరు మున్సిపాలిటీలో 56,233 మంది ఉండగా, 43,804 మంది ఓటర్లు ఉన్నారు. ఇక్కడ 31వార్డులు ఉండగా, తాజాగా వాటి సంఖ్య 36 వార్డులు చేరుకోగా, కొత్తగా ఐదు వార్డులు పెరిగాయి.





# విజయవాడలో భారీ ర్యాలీ..

క్రైం కౌంటర్ న్యూస్ మే 18: భారతీ య సంస్కృతిని చాటి చెప్పేది డప్పు కళాకారులేనని మంత్రి సత్యకుమార్ యాదవ్ అన్నారు. అంబేద్కర్ 135వ జయంతి ఉత్సవాలను పురస్కరించుకుని బీజేపీ ఎస్సీ మోర్చా ఆధ్వర్యంలో విజయవాడలోని ఇందిరాగాంధీస్టేడియం నుంచి అంబేద్కర్ స్మృతివనం వరకు డప్పు కళాకారులతో ఆదివారం ర్యాలీ నిర్వహించారు. అనంతరం స్మృతివనంలో జరిగిన సభలో మంత్రి మా ట్లాడారు. బడుగు, బలహీన వర్గాలకు బీజేపీ అండగా ఉంటుందని చెప్పారు. అంబేద్కర్ రెండుసార్లు ఎంపీగా పోటీ చేస్తే అప్పటి ప్రధాని నెహ్రూ ఓడించారన్నారు. రాష్ట్రంలో చంద్రబాబు, పవన్.. అంబేద్కర్ ఆశయాలను కొనసాగిస్తున్నారని కొనియాడారు. బీజేపీ అధ్యక్షుడు మాధవ్ మాట్లాడుతూ డప్పు కళాకారులకు గుర్తింపు ఇస్తామన్నారు. అంబేద్కర్ ఆశయాలను నెరవేర్చడమంటే ఆయన విగ్రహానికి దండలు వేయడం మాత్రమే కాదన్నారు. కూటమి ప్రభుత్వం డప్పు కళాకారులను అన్నివిధాలా ఆదుకుంటుందన్నారు. 40 ఏళ్లు దాటిన డప్పు కళాకారులకు పెన్షన్‌తో పాటు ఇళ్ల స్థలాలు ఇస్తామని హామీ ఇచ్చారు. ప్రతి పంచాయతీలో డప్పు కళాకారుడికి ఒక ఉద్యోగం ఇవ్వాలని ప్రతిపాదిస్తామన్నారు. దేవాలయ వ్యవస్థలో డప్పు, సన్నాయి పెట్టేలా చూస్తామన్నారు. బాగా చదువుకోవడమే అంబేద్కర్‌కు ఇచ్చే ఘన నివాళి అని పేర్కొన్నారు. డప్పు కళాకారులు బీజేపీతో కలిసి నడిస్తే వారి జీవితాలను మారుస్తామని మాధవ్ భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

# ఏడాదిలో 1.04 కోట్ల మందికి వైద్య సేవలు

క్రైం కౌంటర్ న్యూస్ మే 18: ఆరోగ్య రథాలు ప్రజారోగ్యానికి వరంగా మారాయి..! మారుమూల గ్రామాలతో పాటు గిరిజన ప్రాంతాల్లో కొండలు, గుట్టలు దాటుకుంటూ వెళ్లి ప్రజలకు భరోసానిస్తున్నాయి. ఏడాది కాలంలోనే కోటి నాలుగు లక్షల మందికి ఉచిత వైద్య సేవలందించి ఆంధ్రప్రదేశ్ ప్రజారోగ్య పరిరక్షణకు తోడ్పడుతున్నాయి. జ్వరం, దగ్గు, జలుబు, మలేరియా, డెంగీ వంటి సీజనల్ వ్యాధులతో పాటు దీర్ఘకాలిక అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న వారికి కూడా బాసటగా నిలుస్తున్నాయి. గత వైసీపీ ప్రభుత్వం 104 వాహనాల పేరుతో గ్రామాల్లోకి వెళ్లి రావడం తప్ప చేసిందేమీ లేదు. నెలవారీగా కోట్ల రూపాయిల బిల్లులు తీసుకోవాలన్న ఆరాటమే తప్ప.. పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలందించాలన్న ఆలోచనే చేయలేదు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే 104 వాహనాలను 'ఆరోగ్య రథాలు'గా మార్చింది. పీహెచ్‌సీ, సీహెచ్‌సీ స్థాయిలో వైద్య సేవలందించేలా వాటిని తీర్చిదిద్దింది. గతేడాది మేలో ప్రారంభమైన ఆరోగ్య రథాలు ఏడాది కాలంలోనే 1.04 కోట్ల మందికిపైగా ఉచిత వైద్య సేవలందించి రికార్డు నెలకొల్పాయి. గ్రామీణ, గిరిజన ప్రాంతాల్లో 2.47 లక్షల క్యాంపులు నిర్వహించాయి. వీటి పనితీరును గుర్తించిన కేంద్ర ప్రభుత్వం కూడా ఏపీలో 'ఆరోగ్య రథాల సేవలు అద్భుతం' అని కొనియాడింది. వాటి ద్వారా అందుతున్న సేవలను మిగతా రాష్ట్రాల్లోనూ పాటించాలని సూచించింది. దీంతో ఏపీ విధానాలను పరిశీలించేందుకు కొన్ని రాష్ట్రాలు మొగ్గు చూపుతున్నాయి.రాష్ట్రంలో సంచార జాతులను గుర్తించి, వారికి సంక్షేమ, ఇతర పథకాలు అమలు చేయడం ప్రభుత్వానికి సవాలుగా మారుతోంది. అలాంటిది వారికి వైద్య సేవలు అందించడమంటే మరింత కష్టం. కానీ ఆరోగ్య రథాలు సంచార జాతులను గుర్తించి, వారి కోసం ప్రత్యేక క్యాంపులు నిర్వహిస్తున్నాయి. ఇప్పటి వరకూ సంచార జాతులకు చెందిన 2,18,081 లక్షల మందికి ఉచిత వైద్య సేవలందించాయి. ఆరోగ్యరథాల సిబ్బంది వాహనాలు వెళ్లలేని చోట.. కిలోమీటర్ల దూరం నడుచుకుంటూ వెళ్లి మరీ వైద్యం అందిస్తున్నారు. ముఖ్యంగా ఆరోగ్యరథాల వల్ల గర్భిణులకు ఉత్తమ సేవలందుతున్నాయి. ఇప్పటి వరకూ 5.56 లక్షల మంది వారు నివసిస్తున్న గ్రామాల్లోనే వైద్య సేవలు పొందారు.విజయవాడ రూరల్ మండలం, రామవరప్పాడు గ్రామంలో ఆరోగ్య రథం సిబ్బంది ఒక చిన్నారి ప్రాణం కాపాడారు. గ్రామంలో ఓపీలు చూస్తున్న సమయంలో పక్కనే ప్రభుత్వ పాఠశాలలోని ఒక చిన్నారికి అకస్మాత్తుగా చాతీలో నొప్పి వచ్చి, శరీరం చల్లబడిపోయింది. టీచర్లు వెంటనే ఆ చిన్నారిని ఆరోగ్య రథం సిబ్బంది వద్దకు తీసుకువచ్చారు. వారు ఈసీజీ తీసి, ప్రాథమిక చికిత్స అందించారు. అనంతరం చిన్నారిని విజయవాడ బోధనాసుపత్రికి తరలించారు. ముందుగా ప్రాథమిక చికిత్స అందించడం వల్లే ఆ చిన్నారి ప్రాణాప్రాయం నుంచి బయటపడింది. పార్వతీపురం మన్యం జిల్లా కురుపాంలో ఫుడ్ పాయిజన్ కేసులకు కూడా ఆరోగ్య రథం సిబ్బంది ప్రాథమిక చికిత్స అందడం వల్లే అత్యవసర పరిస్థితుల్లోకి వెళ్లకుండా కాపాడారు. కాగా, ఆరోగ్య రథాల్లో వైద్య సేవలు బాగానే ఉన్నా.. కొంతమంది వైద్యులతో సమస్యలు తలెత్తుతున్నాయి. రాష్ట్రం లో 904 వాహనాలు నడుస్తున్నా.. 850 గ్రామాల్లోకే వైద్యులు వెళ్తున్నారు. ఆరోగ్య రథం ఉదయం 9 గంటలకల్లా గ్రామాల్లో ఉంటు న్నా వైద్యులు గంటన్నర ఆలస్యంగా వస్తున్నారు. ఈ సమస్య పరిష్కారం కావాలంటే నిర్వహణ సంస్థకే వైద్యుల బాధ్యత కూడా అప్పగించాలన్న డిమాండ్ వినిపిస్తోంది.ఆరోగ్యరథాలు గ్రామీణ ఆరోగ్యానికి భరోసాగా నిలుస్తున్నాయని ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ అన్నారు. వీటి ద్వారా ఇప్పటి వరకూ రికార్డు స్థాయిలో 1.04 కోట్ల మందికి నాణ్యమైన వైద్యం అందించామని, 5.56 లక్షల మంది గర్భిణులు వైద్య సేవలు పొందారని చెప్పారు. వైద్యం కోసం ప్రజలు చేసే ఖర్చు తగ్గించాలనే ఉద్దేశంతో వీటిని మెరుగుపరిచామన్నారు. త్వరలో ఆరోగ్యరథాల్లో 47రకాల వైద్య పరీక్షలను అందుబాటులోకి తెస్తామన్నారు.

# యుద్ధంతో రహదారులకు దొరకని తారు.. రాష్ట్రంలో 100 శాతం పెరిగిన ధర

క్రైం కౌంటర్ న్యూస్ మే 18: రాష్ట్రంలో రహదారుల నిర్మాణానికి అవసరమైన తారు (బిటుమెన్) కొరత తీవ్రంగా ఉంది. పశ్చియాసియాలో యుద్ధ ఉద్రిక్తతలతో ముడి చమురుసరఫరా బాగా పడిపోయింది. దాంతో పెట్రో ఉత్పత్తులన్నీ తగ్గిపోయిన సంగతి తెలిసిందే. ఇందులో భాగంగానే తారు కొరత ఏర్పడింది. ఆయిల్ రిఫైనరీల్లో ముడి చమురు నుంచి పెట్రోల్, డీజిల్ తదితర విలువైన ఉత్పత్తులన్నీ తీసేయగా, చివరిగా మిగిలిన బ్లాక్ ఆయిల్‌తో తారు తయారవుతుంది. విశాఖపట్నంలో హిందుస్థాన్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ (హెచ్‌పీసీఎల్) దీనిని పెద్దఎత్తున ఉత్పత్తి చేస్తుంది. ఏడాదికి ఎనిమిది మిలియన్ మెట్రిక్ టన్నుల రిఫైనరీ సామర్థ్యాన్ని ఇటీవలె 15 మిలియన్ మెట్రిక్ టన్నులకు పెంచుకుంది. అందులో భాగంగా 0.225 మిలియన్ మెట్రిక్ టన్నుల సామర్థ్యంతో బిటుమిన్ (తారు) బ్లోయింగ్ యూనిట్ ఏర్పాటుచేసింది. ఉత్తరాంధ్రాతో పాటు రాష్ట్రంలో అనేక జిల్లాలకు ఇక్కడి నుంచే తారు సరఫరా అవుతోంది. యుద్ధ ప్రభావం వల్ల గత రెండు నెలలుగా తారు ఉత్పత్తి దారుణంగా పడిపోయింది. నిల్వలన్నీ అయిపోయాయి. దాంతో మార్కెట్‌లో తారు లభించడం లేదు. అటు చూస్తే రాష్ట్ర ప్రభుత్వం వేల కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు చేపడుతోంది. వాటిని త్వరగా పూర్తిచేయాలని లక్ష్యాలు నిర్దేశిస్తోంది. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో తారు రేటు భారీగా పెరిగింది. యుద్ధానికి ముందు టన్ను తారు రూ.40 వేల నుంచి రూ.45 వేల మధ్య లభించగా, ఇప్పుడు అదే తారు రూ.90 వేల నుంచి రూ.95 వేలకు విక్రయిస్తున్నారు. అది కూడా డిమాండ్‌కు తగినంత సరఫరా లేదు. ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ లిమిటెడ్ (ఐఓసీఎల్) విశాఖలో తారు మార్కెటింగ్, సరఫరాలో ముందు ఉంది. ఇప్పుడు కొరత ఏర్పడిన నేపథ్యంలో చెన్నైలోని ఐఓసీఎల్ రిఫైనరీ నుంచి తారు తెప్పించి స్థానికంగా 25 కిలోల బ్యాగుల ద్వారా సరఫరా చేస్తోంది.



విశాఖ మహానగర ప్రాంత అభివృద్ధి సంస్థ (వీఎంఆర్‌డీఏ) భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయాన్ని అనుసం?ధానం చేస్తూ, ఏడు మాస్టర్‌ప్లాన్ రహదారుల నిర్మాణం చేపట్టింది. జూలైలో విమానాశ్రయం ప్రారంభించాలని నిర్ణయించిన నేపథ్యంలో ఈలోగానే ఆ రోడ్లను పూర్తిచేయాలని లక్ష్యంగా పెట్టుకుంది. మే నెలలో మూడు రోడ్లు, జూన్‌లో మిగిలిన నాలుగు పూర్తిచేయాలని ఇంజనీరింగ్ అధికారులకు ఆదేశించింది. అయితే ఈ రహదారులకు తారు కొరత ఏర్పడింది. అత్యవసరం కావడంతో వీఎంఆర్‌డీఏ చైర్మన్ ప్రణవ్ గోపాల్, కమిషనర్ తేజ్‌భరత్‌లు చర్చించుకొని చెన్నైలోని ఐఓసీఎల్ నుంచి 700 టన్నుల తారును కొనుగోలు చేశారు. టన్ను రూ.90 వేలు పైనే పడిందని అధికార వర్గాల సమాచారం. బోయపాలెం మాస్టర్‌పాన్ రహదారిని 3.1 కిలోమీటర్ల పొడవుతో రెండు లేయర్లతో నిర్మాణానికి 418 టన్నుల తారును ఉపయోగిస్తున్నట్టు ఎస్‌ఈ మధుసూదనరావు తెలిపారు. ఈ పనులకు కాంట్రాక్టర్‌కు ఎస్కలేషన్ (అధిక మొత్తం) ఇవ్వక తప్పలేదని పేర్కొన్నారు. తారుకు ప్రత్యామ్నాయంగా ఏమైనా ఉపయోగించే అవకాశం ఉందా?...అని విశాఖలోని జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ అధికారులను సంప్రతించగా, అలాంటిదేమీ లేదని, తారునే వాడాలని సూచించడంతో ఆ అధిక ధరలతోనే పనులు పూర్తిచేస్తున్నామని ఎస్‌ఈ తెలిపారు. యుద్ధ ఉద్రిక్తతలు తగ్గి, ముడి చమురు సరఫరా యథాప్రకారం జరిగినప్పుడు ఈ రేట్లు తగ్గుతాయని మార్కెట్ వర్గాలు చెబుతున్నాయి. ఇదిలాఉండగా, తారు కోసం రాష్ట్రంలో వివిధ ప్రాంతాల నుంచి విశాఖ హెచ్‌పీసీఎల్‌కు వచ్చిన 150కి పైగా ట్యాంకర్లు వారంరోజులుగా రోడ్ల పక్కనే వేచి ఉన్నాయి.

# దొంగతనాలు, దారి దోపిడీలు..



క్రైం కౌంటర్ న్యూస్ మే 18: :మాఫియాలో చేరాలని భావించిన కొడుకు కన్న తల్లిని చంపిన ఘటన రాష్ట్రాన్ని ఉలిక్కిపడేలా చేసింది. గంజాయి విక్రయించి రూ.లక్షలు సంపాదించాలనుకున్న యువకుడి లక్ష్యం అతని నేరప్రవృత్తిని చాటి చెప్పింది. నాలుగేళ్ల బాలికపై అఘాయిత్యానికి పాల్పడి హత్యచేసి శవాన్ని మాయం చేసేందుకు ప్రయత్నించి యువకుడి వ్యవహారం సమాజాన్ని నివ్వెరపాటుకు గురిచేసింది. ఇలా.. రాష్ట్రంలో యువత నేరాలవైపు అడుగులు వేస్తోంది. కేంద్ర హోంశాఖ ఇటీవల విడుదల చేసిన ఎన్‌సీఆర్‌బీ నివేదిక సైతం రాష్ట్రంలో జువైనల్స్(బాల నేరస్తులు) పెరుగుతున్నట్లు వెల్లడించింది. మరోవైపు రాష్ట్రంలో కొత్తగా జైవైనల్ హోమ్ నిర్మాణానికి ప్రభుత్వాన్ని కోరుతూ ఇటీవలే జైళ్ల శాఖ ప్రతిపాదనలు పంపడం వంటివి బాల నేరస్తుల సంఖ్య పెరుగుతుండడాన్ని స్పష్టం చేస్తున్నాయి. కుటుంబ వ్యవస్థ బలహీన పడటం, సోషల్ మీడియా ప్రభావం, వ్యసనాలు, స్కూల్ డ్రాపౌట్లు, మత్తు పదార్థాల అలవాటు వంటివి బాల్యాన్ని చిదిమేస్తున్నాయని అధికారులు చెబుతున్నారు. విజయనగరం జిల్లా రాజాంలో కుమారుడిని మందలించిన తల్లి దారుణ హత్యకు గురైంది. ఆనవాళ్లు లభించకుండా రక్తపు మరకలు కడిగేసి, మృతదేహాన్ని ఇంటి వెనుక పొదల్లో పడేసి.. బీరువాలోని డబ్బు, బంగారం తీసుకుని ముంబైకి పారిపోయాడు. ఎట్టకేలకు తిరుపతిలో పోలీసులకు పట్టుబడిన బాలుడిని విచారించగా ముంబైకి వెళ్లి మాఫియా గ్యాంగ్‌ల్లో చేరాలని, ఏదో ఒకరోజు డాన్ అవ్వడమే లక్ష్యంగా పెట్టుకున్నట్లు వెల్లడించడంతో పోలీసులు కంగుతిన్నారు.విశాఖపట్నంలో ఇటీవల మాట్లాడే సామర్థ్యంలేని బాలిక(11)పై ఇద్దరు మైనర్లు అఘాయిత్యానికి పాల్పడ్డారు. నంద్యాలజిల్లాలో ఎనిమిదేళ్ల బాలికను ముగ్గురు మైనర్లు రేప్ చేసి చంపేసి ఆనవాళ్లు చెరిపేసి శవాన్ని నీటి కాలువలో పడేశారు. పల్నాడు ప్రాంతం లో మూడో తరగతి చదువుతున్న బాలికపై అత్యాచారం, హత్య చేసి ముగ్గురు మైనర్లు అరెస్టయ్యారు. అయితే, పలు నేరాల్లో మైనర్లు ఆనవాళ్లు చెరిపేయడానికి ప్రయత్నించడం పోలీసుల్ని ఆలోచనలో పడేస్తోంది.

దొంగతనాలు.. దారిదోపిడీలు..

రాష్ట్రంలో మైనర్లపై నమోదవుతున్న కేసుల్లో ఎక్కువగా దొంగతనం కేసులే ఉంటున్నాయి. స్థానిక పోలీసులు, రైల్వే పోలీసులకు పట్టుబడుతున్న దొంగల్లో మైనర్ల సంఖ్య ఏటా పెరుగుతోంది. ఇటీవల ఏలూరు జిల్లాలోని దెందులూరు సమీపంలో బైకుపై వెళుతున్న ఒక వ్యక్తిపై ఐదుగురు కర్రలతో దాడి చేసి సెల్‌ఫోన్‌తో పాటు రూ.40 వేలు దోచుకున్నారు. పోలీసులు ఐదుగురు నిందితుల్ని అరెస్టు చేయగా వారిలో నలుగురు మైనర్లు ఉండటంతో ఆశ్చర్యపోయారు. జల్సాలకు అలవాటు పడి, మధ్యలోనే స్కూల్ మానేసిన వారు ఈ ఘటనకు పాల్పడినట్లు తేల్చారు. మరింత లోతుగా విచారించగా అప్పటికే ఆ గ్యాంగ్ 12 నేరాలకు పాల్పడినట్లు తేలింది.

గంజాయి విక్రయాల్లో..

కాకినాడలో ఇటీవల గంజాయి విక్రయాలు, దొంగతనం కేసులో ఇద్దరు బాలురిని పోలీసులు అరెస్టు చేశారు. వారినుంచి 25 కిలోల గంజాయి, రూ.19లక్షల నగదు, బైకులు స్వాధీనం చేసుకున్నారు. కాకినాడలోని సూర్యనారాయణపురం, రామకృష్ణపేటకు చెందిన బాలురు డబ్బు సంపాదించడానికి గంజాయి స్మగ్లింగ్ చేస్తున్నారు. పోలీసులు ఇటీవల గంజాయి విక్రయాలపై గట్టి నిఘా పెట్టి చర్యలు తీసుకోవడంతో దొంగతనాల వైపు మళ్లారు. స్థానిక గంజివారి వీధిలోని ఒక దుకాణంలో రూ.60 లక్షలు దొంగతనం చేసిన ఇద్దరినీ సీసీ ఫుటేజీ ఆధారంగా అరెస్టు చేశారు. వారిని ప్రశ్నించగా గంజాయి స్మగ్లింగ్ గురించి వెల్లడించారు. అప్పటికే రవాణాకు సిద్ధం చేసుకున్న 25కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. విజయవాడ, గుంటూరు, తిరుపతిలోనూ మైనర్లు గంజాయి కేసుల్లో పట్టుబడినట్లు పోలీసులు తెలిపారు.

ఏడాదిలో 726 కేసులు

దేశవ్యాప్తంగా ఏటా విడుదల చేసే కేంద్ర హోంశాఖ నేర గణాంకాల(ఎన్‌సీఆర్‌బీ) నివేదికలో 'క్రైమ్ కమిటెడ్ జువైనల్స్'(బాలలు చేసిన నేరాలు) కింద వివరాలు వెల్లడించింది. రాష్ట్రంలో 2023లో మైనర్లపై 662 కేసులు నమోదు కాగా.. 2024లో ఆ సంఖ్య 726కు పెరిగిందని పేర్కొంది. వీటిలో 290 దొంగతనాలు, 14 దోపిడీలు, 325 ఆస్తి సంబంధిత కేసులు, 11 దారి దోపిడీ కేసులు నమోదయ్యాయి. నిర్లక్ష్య డ్రైవింగ్, ఫోర్జరీ కేసుల్లోనూ మైనర్ల సంఖ్య పెరుగుతున్నట్టు పేర్కొంది.

# తక్కువ పంట కాలంలో నికర ఆదాయం

క్రైం కౌంటర్ న్యూస్ మే 18: తంబళ్లపల్లె మండలం పరుసతోపు పంచాయతీ నాయనప్పగారిపల్లెకు చెందిన అమరనాథరెడ్డి గతంలో టమోటా పంట సాగు చేసి నష్టపోయాడు. తోటి రైతులు సలహా ఇవ్వడంతో తమిళనాడు నుంచి కిలో రూ.13వేలు వెచ్చించి అవతార్ రకం ఔషధ చిన్న ఉల్లిగడ్డల విత్తనాలు తెచ్చి నారు పోశాడు. 40 రోజుల తర్వాత నారును ఒకటిన్నర ఎకరం పొలంలో నాటించగా 85 రోజుల తర్వాత పంట దిగుబడి ప్రారంభమైంది. పొలంలో కలుపు లేకుండా చూసుకొని నారు ఎదుగుదలకు ఒక్కసారి యూరియా, డీఏపీ వంటి ఎరువులు వేశాడు. భూమి స్వభావాన్ని బట్టి డ్రిప్పుల ద్వారా నీటిని అందించాడు. విత్తనాలు కొనడం దగ్గర నుంచి కూలీలు, పంట దిగుబడి చేతికొచ్చే వరకు ఎకరాకు రూ.80 నుంచి 90వేలు వరకు పెట్టుబడి పెట్టినట్లు రైతు చెబుతున్నాడు. ఎకరాకు 10 నుంచి 11 టన్నుల దిగుబడి వచ్చే అవకాశం ఉందని రైతు ఆశాభావం వ్యక్తం చేస్తున్నాడు. ఇక్కడి నేల, వాతావరణానికి ఈ రకం ఉల్లిసాగు మంచి దిగుబడితో నికర ఆదాయం పొందవచ్చునని చెబుతున్నారు.అవతార్ రకం ఔషధ ఉల్లిగడ్డలు రెండు నుంచి నాలుగు పాయలుగా ఉండి లేత ఎరుపు రంగులో ఉంటాయి. కోసేటప్పుడు కొంచెం ఘాటు ఉంటుంది.



ఔషధ గుణాలు కలిగి ఉండటంతో మందులతోపాటు వంటలకు కూడా వాడవచ్చని రైతు చెబుతున్నాడు. విత్తనాలు ఇచ్చిన వ్యాపారులే తోట దగ్గరకు వచ్చి నాణ్యతను బట్టి కిలోకు రూ.30 నుంచి రూ.35తో పంటను కొనుగోలు చేస్తున్నారు. పంటను తమిళనాడుకు తరలించి అక్కడి నుంచి శ్రీలంక, మలేషియా, దుబాయ్ వంటి దేశాలకు ఎగుమతి చేస్తామని వ్యాపారులు చెబుతున్నారు.

తక్కువ పంట కాలంలో నికర ఆదాయం

ఒకటిన్నర ఎకరంలో ఉల్లి సాగు చేశాను. ఇక్కడి నేల, వాతావరణం అనుకూలించడంతో 11 టన్నులకు పైగా దిగుబడి వచ్చింది. మార్కెటింగ్ ఇబ్బంది లేకుండా వ్యాపారులే తోట వద్దకు వచ్చి కొనుగోలు చేస్తున్నారు. పెట్టుబడి పోను రూ.3లక్షల వరకు ఆదాయం వస్తుందని అనుకుంటున్నా.

# తెలుగు రాష్ట్రాల్లో వడగాడ్పులు



క్రైం కౌంటర్ న్యూస్ మే 18: రానున్న రోజుల్లో రాష్ట్రంలో ఎండలు మండిపోనున్నాయి. వాయువ్య దిశ నుంచి వీచే వేడి గాలుల ప్రభావంతో ఈ నెల 19 నుంచి ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో వడగాడ్పుల తీవ్రత పెరగనున్నది. ఈ నెల 19 నాటికి మయన్మార్ తీరానికి ఆనుకుని బంగాళాఖాతంలో అల్పపీడనం రానున్నది. ఇది బలపడి వాయుగుండంగా మారే అవకాశం ఉంది. దీంతో వాయువ్య భారతం నుంచి వేడిగాలులు మధ్య, దక్షిణ భారతం మీదుగా బంగాళాఖాతంలోని అల్పపీడనం దిశగా వీయనున్నాయి. ఈ ప్రభావంతో ఏపీలో ఈ నెల 19న 84 మండలాల్లో తీవ్ర వడగాడ్పులు, 245 మండలాల్లో వడగాడ్పులు వీస్తాయని విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపింది. ఈ నెల 20 నుంచి 23 వరకు ఏపీ, తెలంగాణలో వడగాడ్పుల తీవ్రత ఎక్కువగా ఉంటుందని నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ అసోసియేట్ ఆచార్యుడు జీసీహెచ్ సత్యనారాయణ పేర్కొన్నారు. బంగాళాఖాతంలో ఏర్పడే అల్పపీడనం వైపుగా వాయువ్య భారతం నుంచి వేడిగాలులు వీస్తాయని దీంతో ఏపీ, తెలంగాణలో అనేక ప్రాంతాల్లో వేడి తీవ్రత పెరుగుతుందని, పలుచోట్ల పగటి ఉష్ణోగ్రతలు 45 డిగ్రీలు, అంతకంటే ఎక్కువగా నమోదవుతాయని, ఒకట్రెండుచోట్ల 47 డిగ్రీల వరకు నమోదయ్యే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ మీడియం రేంజ్ ఫోర్‌కాస్ట్ బులెటిన్‌లో అంచనా వేసిందన్నారు. గాడ్పుల తీవ్రత 25వ తేదీ వరకు కొనసాగే అవకాశం ఉందన్నారు. ఈ క్రమంలో 20 నుంచి 23 వరకు రెండు తెలుగు రాష్ట్రాల ప్రజలు ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు అత్యవసరమైతే తప్ప బయటకు వెళ్లవద్దన్నారు. ఈ ఏడాది ఎల్‌నినో కారణంగా గాడ్పుల ప్రభావం ఎక్కువగా ఉంటుందన్నారు.2015 ఎల్‌నినో సంవత్సరంలో రెండు తెలుగు రాష్ట్రాల్లో అత్యధికంగా 2,300 మంది వడదెబ్బకు గురై మృత్యువాడ పడ్డారన్నారు. ఈ ఏడాది కూడా ఎల్‌నినో సంవత్సరం కావడంతో వడగాడ్పుల ప్రభావం నుంచి ఉపశమనం పొందేలా ప్రజలు అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. కాగా ఆదివారం రాష్ట్రంలో పలుచోట్ల ఎండ తీవ్రత, ఉక్కపోత నెలకొంది. తమిళనాడు ఈశాన్య ప్రాంతంలో ఉపరితల ఆవర్తనం ఆవరించి ఉంది. విదర్భ నుంచి కర్ణాటక, తమిళనాడు మీదుగా గల్ఫ్ ఆఫ్ మన్నార్ వరకు ఉపరితల ద్రోణి విస్తరించింది. ఈ రెండింటి ప్రభావంతో రాష్ట్రంలో అక్కడక్కడ ఉరుములు, పిడుగులు, ఈదురుగాలులతో వర్షం కురిసింది. సోమవారం శ్రీకాకుళం, విజయనగరం, మన్యం, ఎన్టీఆర్, గుంటూరు, బాపట్ల, పల్నాడు, మార్కాపురం, ప్రకాశం, నెల్లూరు, కర్నూలు, నంద్యాల, అనంతపురం, కడప, తిరుపతి జిల్లాల్లో ఎండ ప్రభావం ఎక్కువగా ఉండి, 42-44 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉందని విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపింది. అలాగే శ్రీకాకుళం, విజయనగరం, మన్యం జిల్లాల్లోని 21 మండలాల్లో వడగాడ్పుల ప్రభావం ఉంటుందని హెచ్చరించింది. మరోవైపు ఉపరితల ఆవర్తనం, ద్రోణి ప్రభావంతో మన్యం, అల్లూరి, పోలవరం, కర్నూలు, అనంతపురం, చిత్తూరు జిల్లాల్లో పిడుగులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. కాగా ఆదివారం అత్యధిక ఉష్ణోగ్రత మార్కాపురం జిల్లా కంభంలో 43.3 డిగ్రీలు రికార్డు అయ్యింది. అలాగే 14 జిల్లాల్లోని 65 మండలాల్లో 40 డిగ్రీలపైన ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి.

మేత పక్కన పెట్టి....నీడపట్టున చేరి...!

భానుడి ప్రతాపానికి జనంతో పాటు పశుపక్ష్యాదులు సైతం అల్లాడిపోతున్నాయి. మేత కోసం బయటకు వెళ్లిన జీవులు ఎండవేడిమి తట్టుకోలేక కొట్టుమిట్టాడుతున్నాయి. ఆదివారం గుంటూరు జిల్లా వట్టిచెరుకూరు మండలం పుల్లడుగుంట గ్రామ పొలాల్లో మేత కోసం వచ్చిన మేకలు మిట్ట మధ్యాహ్నం ఎండకు తాళలేక పొలా ల్లో ఉన్న వేప చెట్ల కిందకు చేరి....ఇలా సేద తీరుతూ కనిపించాయి.



## 30 తులాల బంగారం, కేజీ వెండి, లక్ష నగదు చోరీ

క్రైం కౌంటర్ న్యూస్ మే 18: వేసవి నేపథ్యంలో అందరూ ఇంటి ఆవరణలో నిద్రిస్తుండగా.. దొంగలు ఇంటి వెనుక తలుపును పగులగొట్టి, 30 తులాల బంగారం, కేజీ వెండి, రూ.లక్ష నగదు చోరీ చేశారు. నంద్యాల జిల్లా ఆళ్లగడ్డ మండలం పి.చింతకుంట గ్రామంలో ఆదివారం తెల్లవారుజామున జరిగిందీ భారీ చోరీ. గ్రామంలో నివసిస్తున్న పాల వ్యాపారి పీర్ల హుస్సేన్‌కు ఇద్దరు కుమార్తెలు. పెద్దకుమార్తె షాజహాన్‌బేగం పిల్లలకు సెలవులు కావడంతో పుట్టింటికి వచ్చారు. ఆమెకు చెందిన 20 తులాల బంగారం, ఎల్‌ఐసీలో కట్టేందుకు దాచిఉంచిన రూ.లక్ష నగదును దొంగలు చోరీ చేశారు. చిన్నకుమార్తె ముంతాజ్ బేగంకు ఇటీవలే పెళ్లి జరిగింది. అక్క పుట్టింటికి వచ్చినట్టు తెలుసుకొని ముంతాజ్ బేగం కూడా పుట్టింటికి వచ్చారు. ఆమెకు సంబంధించిన 10 తులాల బంగారం కూడా దొంగలు దోచేశారు. కుటుంబ సభ్యులందరికి చెందిన కేజీ వెండిని కూడా అపహరించారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

# ఉన్నత విద్యలో కీలక మార్పు

క్రైం కౌంటర్ న్యూస్ మే 18: రాష్ట్రంలోని విద్యా సంస్థల్లో అందుబాటులో ఉన్న కోర్సుల్లో చేరేందుకు పలు రకాల సైట్లను విద్యార్థులు అన్వేషిస్తుంటారు. ఇంటర్‌లో గ్రూపు ఆధారంగా ఉన్నత విద్యలో దానికి సంబంధించిన కోర్సును ఎంపిక చేసుకుంటారు. దీనికిగాను పలు రకాల సైట్లను వెతుకుతారు. అయితే, ప్రస్తుత విద్యాసంవత్సరం నుంచి ఒకే పోర్టల్ అందుబాటులోకి రానుంది. దీనిలో రిజిస్ట్రేషన్ చేసుకున్న వారికి.. ఏ కోర్సుకు వారు అర్హులో తెలియడంతోపాటు.. దరఖాస్తు చేసేందుకు కూడా అవకాశం ఉంటుం ది. ఈ కొత్త విధానాన్ని 2026-27 విద్యా సం వత్సరం నుంచి అమల్లోకి తీసుకొచ్చే దిశగా ఉన్నత విద్యాశాఖ చర్యలు ప్రారంభించింది.ప్రస్తుత విధానంలో అడ్మిషన్లను వేర్వేరు శాఖలు చేపడుతున్నాయి. ఇంజనీరింగ్ ప్రవేశాలను సాంకేతిక విద్యాశాఖ.. డిగ్రీ, బీఈడీ అడ్మిషన్లను ఉన్నత విద్యామండలి.. ఇతర కోర్సులను సంబంధిత సంస్థలు చేస్తున్నాయి. దీనికోసం ఉన్నత విద్యామండలి వెబ్‌సైట్ కామన్‌గా ఉన్నప్పటికీ విద్యార్థులు ప్రతి కోర్సుకు వేర్వేరుగా రిజిస్ట్రేషన్ చేసుకుని దరఖాస్తు చేసుకుంటున్నారు. ఇక నుంచి అన్ని రకాల ఉన్నత విద్య అడ్మిషన్లను ఉన్నత విద్యాశాఖ కమిషనరేట్ స్వయంగా చేపట్టనుంది. దీనికి అనుగుణంగా ఉన్నత విద్య అడ్మిషన్ల 'కామ న్ పోర్టల్'లో ఒక్కసారి ప్రొఫైల్ క్రియేట్ చేసుకుంటే సరిపోతుంది. విద్యార్థి ఇంటర్‌లో గ్రూపు వివరాలతో పోర్టల్‌లో ప్రొఫైల్ తయారుచేసుకుంటే అతడు ఏ కోర్సులకు అర్హుడో అక్కడ వివరాలు ప్రత్యక్షమవుతాయి. ప్రవేశపరీక్షలు, ఇంటర్ మార్కు ల ఆధారంగా ఒక్క క్లిక్‌తో ఆయా కోర్సుల కౌన్సెలింగ్‌లో పాల్గొనవచ్చు. విద్యార్థి తనకు ఏ కోర్సులో చేరేందుకు అర్హత ఉందనే విషయంపై అక్కడే స్పష్టత వస్తుంది.

ఆధార్‌తోనే అన్నీ

కొందరు విద్యార్థులకు డిమాండ్ ఉండే రెగ్యులర్ కోర్సులు మినహా వైవిధ్యంగా ఉండే ఇతరత్రా కోర్సులపై అవగాహన ఉండడం లేదు. అలాంటి వారికి కామన్ పోర్టల్ ఉపయోగపడుతుంది. అలాగే, ప్రస్తుత విధానంలో రిజర్వేషన్ ఉన్న విద్యార్థులు వారి కుల ధ్రువీకరణ పత్రాలను అడ్మిషన్ల కోసం అప్‌లోడ్ చేస్తున్నారు. కొన్ని సందర్భాల్లో కనీసం ధ్రువీకరణ పత్రం నంబరునైనా వెబ్‌సైట్‌లో నమోదు చేయాలి. ఇకనుంచి కేవలం ఆధార్ నంబరు ఇస్తే సరిపోతుంది. ఆధార్ నంబర్లతో కుల ధ్రువీకరణ సహా అన్ని ధ్రువీకరణ పత్రాలను ప్రభుత్వం అనుసంధానం చేస్తోంది. విద్యార్థి తన ఆధార్ నంబరు ఇవ్వగానే అతను ఏ కేటగిరీకి చెందిన వ్యక్తి అనే వివరాలు అక్కడ కనిపిస్తాయి.

ట్రాకింగ్ చేసే ప్రణాళిక..

విద్యార్థులను ఉన్నత విద్య పూర్తయ్యే వరకు ట్రాకింగ్ చేసేలా ప్రభుత్వం ప్రణాళిక రూపొందిస్తోంది. పదో తరగతి అనంతరం విద్యార్థి ఏం చేస్తున్నాడు?. ఇంటర్‌లో చేరుతున్నాడా?. ఇతర రాష్ట్రాల్లో చదివేందుకు వెళ్లాడా?. డ్రాపౌట్ అయ్యాడా?.. ఇక్కడ చదివితే ఏ కోర్సులో చేరాడనే వివరాలతో విద్యార్థుల అకడమిక్ కెరియర్‌ను ట్రాకింగ్ చేయాలని నిర్ణయించింది. ఏటా టెన్త్‌లో లక్షల మంది విద్యార్థులు ఉత్తీర్ణులవుతున్నారు. అయినప్పటికీ వారిలో కొందరు ఇంటర్మీడియట్, డిప్లొమా, ఇతర కోర్సుల్లో చేరడం లేదు. వారు ఏమయ్యారో తెలుసుకునే విధానం లేదు. అలాగే ఇంటర్‌లో ఉత్తీర్ణులైన విద్యార్థులు ఏ కోర్సులో ఎంతమంది చేరారనే వివరాలను ఒకచోట నుంచి తీసుకునే వెసులుబాటు లేదు. వేర్వేరు శాఖలు అడ్మిషన్లు చేపడుతున్నందున వివరాల సేకరణలో సమన్వయలోపం కనిపిస్తోంది. ఉమ్మడి పోర్టల్ విధానంతో విద్యార్థులు ఏం చేస్తున్నారో తెలుసుకుని వారిని ఉన్నత విద్య కోర్సుల దిశగా ప్రోత్సహించే వెసులుబాటు కలుగుతుంది. అలాగే ట్రాకింగ్ వల్ల వారి నైపుణ్యాలను గుర్తించి ఎప్పటికప్పుడు నైపుణ్యాల మెరుగుదలకు చర్యలు చేపడతారు.




# దేశంలో తొలి క్వాంటమ్-సెక్యూర్ కమ్యూనికేషన్స్ టెస్ట్ బెడ్

క్రైం కౌంటర్ న్యూస్ మే 18: కమ్యూనికేషన్స్, సైబర్ స్పేస్ కోసం దేశంలోనే మొట్ట మొదటి క్వాంటమ్-సెక్యూర్ కమ్యూనికేషన్స్ టెస్ట్ బెడ్ అమరావతిలో ఏర్పాటు కానున్నట్టు ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. భారత ప్రభుత్వ సమాచార మంత్రిత్వ శాఖకు చెందిన సీ-డాట్.. అమరావతి క్వాంటమ్ వ్యాలీ భాగస్వామ్యంతో అమరావతిలోని ఎస్ఆర్ఎం యూనివర్సిటీలో ఈ టెస్ట్ బెడ్ ఏర్పాటు చేస్తోందని వెల్లడించారు. అమరావతిలో ఏర్పాటు చేయనుండటంపై హర్షం వ్యక్తం చేస్తూ, ఇందుకోసం పని చేస్తున్న వారికి అభినందనలు తెలిపారు. క్వాంటమ్ కమ్యూనికేషన్ హార్డ్‌వేర్, ఫొటోనిక్, ఆప్టికల్ సిస్టమ్స్, ఎన్‌క్రిప్షన్ టెక్నాలజీస్, సురక్షిత నెట్‌వర్క్ మౌలిక సదుపాయాలు, నెక్ట్స్-జనరేషన్ సైబర్ రక్షణ పరిష్కారాల పరిశోధన, పరీక్షలకు ఈ టెస్ట్ బెడ్ ఎంతగానో తోడ్పడుతుందన్నారు. ఈ తరహాలో టెస్ట్ బెడ్‌ల ఏర్పాటుతో మేక్ ఇన్ ఇండియా సాంకేతికతలు, సురక్షితమైన డిజిటల్ మౌలిక సదుపాయాల విషయంలో అమరావతికి జాతీయ, అంతర్జాతీయ స్థాయి గుర్తింపు దక్కుతుందన్నారు. ఫ్రంటియర్ టెక్నాలజీస్, అడ్వాన్స్‌డ్ మాన్యుఫ్యాక్చరింగ్, డీప్-టెక్ ఆవిష్కరణలకు అమరావతి ప్రముఖ కార్యస్థానంగా ఆవిర్భవిస్తుందని తెలిపారు. ప్రపంచ భవిష్యత్తును మార్చే సాంకేతికతలను రూపొందించడంలో ఏపీ విద్యార్థులు, పరిశోధకులు, స్టార్టప్‌లు, యువ ఆవిష్కర్తలు భాగస్వాములు కావడానికి ఇది సరికొత్త అవకాశాలను కల్పిస్తుందన్నారు. నెక్ట్స్ జనరేషన్ సైబర్ డిఫెన్స్ సొల్యూషన్లకు అమరావతి కేంద్ర బిందువు కానుందని వెల్లడించారు. ప్రపంచ టెలీకమ్యూనికేషన్-ఇన్ఫర్మేషన్ సొసైటీ దినోత్సవం సందర్భంగా ఆదివారం



ఎక్స్ వేదికగా సీఎం స్పందించారు.నేడు ప్రపంచ టెలీకమ్యూనికేషన్, ఇన్ఫర్మేషన్ సొసైటీ దినోత్సవం. సురక్షితమైన సమాచార మార్పిడి, విశ్వసనీయమైన డిజిటల్ మౌలిక సదుపాయాలు, సైబర్ రెసిలియన్స్ అనేవి దేశాల భవిష్యత్తుకు ఎంత కీలకమో ఈ సందర్భంగా గుర్తు చేసుకోవాలి. టెలీకమ్యూనికేషన్, ఇన్ఫర్మేషన్, క్వాంటమ్, ఐటీ రంగాల్లో అమరావతి కేంద్రంగా అభివృద్ధి జరుగుతోంది. ఏప్రిల్ 14న క్వాంటమ్ కంప్యూటింగ్ రిఫరెన్స్ ఫెసిలిటీస్ ప్రారంభోత్సవం తర్వాత ఆయా రంగాల్లో కీలక అడుగులు పడుతున్నాయి' అని పేర్కొన్నారు.

# ఉన్నవారికే పని.. డిప్యుటేషన్‌కు నో



క్రైం కౌంటర్ న్యూస్ మే 18: ఉపాధి హామీ పథకంలోని కీలకమైన నాణ్యతా విభాగానికి ఇంజనీర్ల కొరత ఏర్పడింది. గత రెండేళ్లుగా ఈ విభాగానికి డిప్యుటేషన్‌పై ఇంజనీర్లు రాకపోవడంతో పనుల తనిఖీలు నత్తనడకన సాగుతున్నాయి. అంతేకాదు, జిల్లాల్లోని సీనియర్ క్వాలిటీ కంట్రోల్ అధికారులకు రెండు నుంచి మూడు జిల్లాల పనులను అదనంగా అప్పగిస్తున్నారు. దీంతో ఉన్నవారిపైనే భారం పడటంతో తనిఖీలపై ప్రభావం పడుతోంది. ఫలితంగా ఏడాది నుంచి జగనన్న కాలనీల లెవలింగ్ పనుల తనిఖీలకు సంబంధించి 50 శాతం కూడా పూర్తి కాలేదు. కొన్ని జిల్లాల్లో తనిఖీలు నామమాత్రంగా చేసి కాంట్రాక్టర్లకు అనుకూలంగా బిల్లులు చెల్లిస్తున్నారనే విమర్శలు వస్తున్నాయి. ఇదే అదనుగా అప్పట్లో జగనన్న కాలనీ లెవలింగ్ పనులు చేసిన వైసీపీ నేతలు కోర్టుల్లో కేసులు వేసి బిల్లుల చెల్లింపుల కోసం ఒత్తిడి తెస్తున్నారు. క్వాలిటీ కంట్రోల్ అధికారులు.. సిబ్బంది కొరత వల్ల చేసిన పనుల్లో ఎలాంటి తేడాల్లేవంటూ తనిఖీలు చేయకుండానే బిల్లులు చెల్లించేందుకు గ్రీన్‌సిగ్నల్ ఇస్తున్నారు. ఉపాధి పథకంలో 10 శాతం పనులే క్వాలిటీ కంట్రోల్ విభాగం తనిఖీ చేస్తోంది. వాస్తవానికి ఈ పనులను ర్యాండమ్‌గా ఎంపిక చేసి తనిఖీలు నిర్వహించాలి. సీనియర్ క్వాలిటీ కంట్రోల్ అధికారులతో పాటు జిల్లాల్లో జూనియర్ క్వాలిటీ కంట్రోల్ అధికారులు కూడా కొరత ఏర్పడటంతో తనిఖీలు ముందుకు సాగడం లేదని అధికారులు చెబుతున్నారు.

రాష్ట్రంలో ఉమ్మడి శ్రీకాకుళం, విశాఖపట్నం, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, గుంటూరు, నెల్లూరు, కర్నూలు, అనంతపురం, కడప జిల్లాల్లో 9 సీనియర్ క్వాలిటీ కంట్రోల్ అధికారుల పోస్టులు ఖాళీగా ఉన్నాయి. అంటే మొత్తం రాష్ట్రంలో నలుగురు సీనియర్ క్వాలిటీ కంట్రోల్ అధికారులే పనిచేస్తున్నారు. దీంతో పాటు ఆరు జిలాల్లో జూనియర్ క్వాలిటీ కంట్రోల్ అధికారుల పోస్టులు సైతం ఖాళీగా ఉన్నాయి. సాధారణంగా పంచాయతీరాజ్‌శాఖ, భూగర్భజల వనరుల ఇంజనీర్లు, ఆర్‌డబ్ల్యూఎస్ ఇంజనీర్లు క్వాలిటీ కంట్రోల్ విభాగంలో డిప్యుటేషన్‌పై పనిచేస్తుంటారు. గతంలో పంచాయతీరాజ్ ఇంజనీర్లు పదోన్నతుల కోసం 'డీపీసీ' ఏర్పాటు చేసినప్పుడు కూడా సీనియర్ క్వాలిటీ కంట్రోల్ అధికారుల ఖాళీలు గ్రామీణాభివృద్ధిశాఖలో చూపించి పదోన్నతులు పొందారు. ఇప్పుడు పంచాయతీరాజ్, ఆర్‌డబ్ల్యూఎస్ విభాగాల్లోనూ ఇంజనీర్ల కొరత ఉండటంతో క్వాలిటీ కంట్రోల్ విభాగానికి డిప్యుటేషన్‌పై రావడానికి ఎవరూ మొగ్గుచూపడం లేదు.

రిటైర్డ్ అధికారుల విషయంలో..


ఉపాధి క్వాలిటీ కంట్రోల్ విభాగంలో ఇంజనీర్ల కొరతతో రిటైర్డ్ ఇంజనీర్లను డిప్యుటేషన్‌పై తీసుకోవాలని పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ అధికారులు సిద్ధమయ్యారు. కానీ, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖల కమిషనర్ కృష్ణతేజ ఇటీవల ఈ విషయాన్ని పక్కన పెట్టారు. పంచాయతీరాజ్, ఆర్‌డబ్ల్యూఎస్, ఆర్ అండ్ బీ, జలవనరుల శాఖ ఇంజనీర్-ఇన్-చ?ఫలకు సీనియర్ క్వాలిటీ కంట్రోల్ అధికారులు కావాలని లేఖలు రాశారు. డిప్యుటేషన్‌పై ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లను పంపాలని కోరారు. ఆయా శాఖల్లోనూ సిబ్బంది కొరత ఉండటంతో ఇంజనీర్లను సర్దుబాటు చేయలేని పరిస్థితి నెలకొందని ఉన్నతాధికారులు చెబుతున్నారు. దీంతో సమస్యను ప్రభుత్వం పరిష్కరించాల్సి ఉంది.

# సినిమా



## ఆ హీరో ఒక అద్భుతం..

టాలీవుడ్ విలక్షణ నటుడు శుభలేఖ సుధాకర్ తెలుగు ప్రేక్షకులకు సుపరిచితమే. ఒకప్పుడు తెలుగులో అత్యధిక చిత్రాల్లో వైవిధ్యమైన పాత్రలు పోషించి తనదైన ముద్ర వేశారు. గతంలో ఓ ఇంటర్వ్యూలో ఆయన మాట్లాడుతూ తన సుదీర్ఘ నటనా ప్రస్థానం, అరవింద సమేత చిత్రంలో జూనియర్ ఎన్టీఆర్‌తో కలిసి పనిచేసిన అనుభవం గురించి వివరించారు. తన కెరీర్లో ఎప్పుడూ ఒకేసారి పది, పదిహేను సినిమాలు చేతిలో లేవని, ఒక సినిమా పూర్తవగానే భగవంతుడి దయతో మరో అవకాశం లభించేదని అన్నారు. ప్రస్తుతం చెన్నైలో నివసిస్తున్నందున, దర్శకులు, నిర్మాతలు తనను పిలవడానికి సంకోచిస్తారని, కానీ పాత్రకు తాను సరైన వాడిని అనుకుంటే మాత్రం తప్పకుండా పిలుస్తారని పేర్కొన్నారు. అలా వచ్చిన అవకాశమే త్రివిక్రమ్ శ్రీనివాస్ దర్శకత్వంలో వచ్చిన అరవింద సమేత అని తెలిపారు. త్రివిక్రమ్‌తో పనిచేయడం ఆనందంగా ఉందని, నిర్మాత రాధాకృష్ణతో తన స్నేహం ఆత్మకథ సినిమా నుంచే ఉందని, ఫోన్ కాల్‌తో మళ్లీ ఈ ప్రాజెక్ట్‌లో కలిశామని చెప్పారు.ఒక పాత్ర చిన్నదా, పెద్దదా అన్నది ముఖ్యం కాదని, దాని ప్రభావమే ప్రధానమని సుధాకర్ స్పష్టం చేశారు. నటుడి చేతిలో ఉన్నది ఉత్తమంగా ప్రదర్శిస్తే తప్పకుండా గుర్తింపు లభిస్తుందని చెప్పుకొచ్చారు. దీనికి ఉదాహరణలుగా ప్రతిఘటన చిత్రంలో కోట శ్రీనివాసరావు పోషించిన ఒక్క సీను గల తెలంగాణ స్లాంగ్ పాత్రను, ముత్యాలముగ్గులో మాడ వెంకటేశ్వర రావు చిన్న పాత్రను గుర్తు చేసుకున్నారు. ఈ పాత్రలు నిడివిలో చిన్నవైనా, ఇప్పటికీ ప్రేక్షకుల మదిలో నిలిచిపోయాయని వివరించారు.అరవింద సమేత చిత్రంలో జూనియర్ ఎన్టీఆర్‌తో కలిసి ప్రీ-క్లైమాక్స్ ఫైట్ సీక్వెన్స్‌లో నటించడం తన అదృష్టంగా శుభలేఖ సుధాకర్ తెలిపారు. ఈ అనుభవం తన కెరీర్‌ను తదుపరి స్థాయికి తీసుకెళ్లిందని చెప్పారు. ఎన్టీఆర్ అంటే చాలా మందికి ఎనర్జీ, నటన అని తెలుసునని, అయితే ఆయనను దగ్గరగా చూసినప్పుడు ఆయనలో అంతర్గతంగా ఉన్న తపన, కృషి, కసి స్పష్టంగా కనిపిస్తాయని తెలిపారు. ఎన్టీఆర్ సెట్‌లో ఉన్నప్పుడు చాలా ఉల్లాసంగా, నవ్విస్తూ, నవ్వుతూ ఉంటారని, ఎప్పుడూ డైలాగులు చదువుకోవడం కనిపించదని సుధాకర్ ఆశ్చర్యం వ్యక్తం చేశారు. టేక్ అనగానే, నాలుగు, ఐదు పేజీల డైలాగులను కూడా ఎప్పుడూ చదువుకోనట్లుగానే వచ్చి, సింగిల్ టేక్‌లో పూర్తి చేస్తారని ప్రశంసలు కురిపించారు. కెమెరామ్యాన్ లేదా పక్కన కో-ఆర్టిస్ట్ వల్ల పొరపాటు జరిగితే తప్ప, ఎన్టీఆర్ తరఫున ఎప్పుడూ పర్ఫెక్ట్ ఉంటుందని అన్నారు. ఒక సందర్భంలో రామ్-లక్ష్మణ్ మాస్టర్స్ జూనియర్ ఎన్టీఆర్ కెమెరా కోసమే పుట్టారేమో అని చెప్పిన మాటలను సుధాకర్ గుర్తు చేసుకున్నారు.



## పచ్చి మామిడి కాయతో ఆరోగ్యానికి పిచ్చి లాభాలు.

వేసవి రాగానే అందరికీ ముందుగా గుర్తొచ్చేది పండ్ల రాజైన మామిడి పండు. ఆ తియ్యని, రసవంతమైన రుచిని ఇష్టపడని వారుండరు. అయితే కేవలం పండు మాత్రమే కాదు.. పుల్లగా ఉండే పచ్చి మామిడికాయ కూడా ఈ సీజన్‌లో ఒక అమృతం లాంటిదనే చెప్పాలి. ఉగాది పచ్చడి నుండి నోరూరించే ఆవకాయ వరకు, ఘాటైన చట్నీల నుండి చల్లని ఆమ్ పన్నా వరకు పచ్చి మామిడికాయలను ప్రతి ఇంట్లో రకరకాలుగా వాడుతుంటారు. పచ్చి మామిడికాయ కేవలం నోటికి రుచిని అందించడమే కాదు.. ఎండ తీవ్రత నుండి మన శరీరాన్ని కాపాడే బోలెడన్ని పోషకాల గని అని నిపుణులు చెబుతున్నారు. ఇందులో విటమిన్ ఎ, సి, కె, బి6 లతో పాటు ఫైబర్, ఫోలేట్, పొటాషియం, మెగ్నీషియం, ఐరన్, జింక్ వంటి ఖనిజాలు పుష్కలంగా ఉన్నాయి. వేసవిలో పచ్చి మామిడికాయను మన డైట్‌లో చేర్చుకోవడం వల్ల కలిగే ఆ 6 అద్భుత ఆరోగ్య ప్రయోజనాల గురించి తెలుసుకుందాం..

జీర్ణక్రియకు అమృతం.. మలబద్ధకానికి చెక్

నిపుణుల అభిప్రాయం ప్రకారం.. పచ్చి మామిడికాయలలో పీచుపదార్థం అత్యధికంగా ఉంటుంది. ఇది జీర్ణక్రియను వేగవంతం చేస్తుంది. వేసవిలో వేడి వల్ల వచ్చే మలబద్ధకం, కడుపు ఉబ్బరం, ఎసిడిటీ వంటి సమస్యలను నివారించడంలో పచ్చి మామిడికాయ ఒక దివ్యౌషధంగా పనిచేస్తుంది.

నిగనిగలాడే చర్మం.. దృఢమైన జుట్టు

పచ్చి మామిడిలో ఉండే విటమిన్ ఎ, విటమిన్ సి, జింక్, ఐరన్, విటమిన్ ఇ వంటి పోషకాలు మీ జుట్టుకు, చర్మానికి అద్భుతమైన పోషణను అందిస్తాయి. ఇందులోని విటమిన్ సి శరీరంలో కొల్లాజెన్ ఉత్పత్తిని పెంచి చర్మంపై ముడతలు పడకుండా గ్లో తెస్తుంది. అలాగే ఐరన్, జింక్ జుట్టు కుదుళ్లను బలపరిచి జుట్టు రాలడాన్ని తగ్గిస్తాయి.

గుండె ఆరోగ్యానికి శ్రీరామరక్ష

పచ్చి మామిడికాయలలో శరీరంలోని ఫ్రీ రాడికల్స్‌తో పోరాడటానికి సహాయపడే పవర్‌ఫుల్ యాంటీఆక్సిడెంట్లు ఉన్నాయి. అంతేకాకుండా వాటిలోని ఫైబర్, పొటాషియం రక్తపోటును అదుపులో ఉంచి, రక్త ప్రసరణను మెరుగుపరుస్తాయి. తద్వారా మొత్తం గుండె ఆరోగ్యం మెరుగ్గా ఉంటుంది.

డయాబెటిస్ ఉన్నవారికి కూడా సేఫ్

పచ్చి మామిడికాయకు గ్లైసెమిక్ ఇండెక్స్ చాలా తక్కువగా ఉంటుంది. దీనివల్ల ఇది తిన్న తర్వాత రక్తంలో చక్కెర స్థాయిలు అకస్మాత్తుగా పెరగవు. ఇందులో పీచుపదార్థం అధికంగా ఉండటం వల్ల, ఇది మధుమేహ రోగుల మెటబాలిజానికి ఎంతో ఉ



పయోగపడుతుంది. అయితే ఊరగాయల రూపంలో కాకుండా పచ్చి ముక్కలుగా లేదా పన్నా రూపంలో తీసుకోవడం మంచిది.

డీహైడ్రేషన్, వడదెబ్బ నుండి రక్షణ

ఎండల్లో తిరగడం వల్ల శరీరం లోని సోడియం క్లోరైడ్, స్వేదం రూపంలో బయటకు పోయి నీరసం వస్తుంది. పచ్చి మామిడికాయను కొద్దిగా ఉప్పు చల్లుకుని తినడం వల్ల లేదా దాని జ్యూస్ తాగడం వల్ల శరీరంలో ఎలక్ట్రోలైట్స్ సమతుల్యత దెబ్బతినకుండా ఉంటుంది. ఇది వడదెబ్బ తగలకుండా బాడీని చల్లబరుస్తుంది.

లివర్, గాల్ బ్లాడర్ క్లీనింగ్

పచ్చి మామిడి ముక్కలను నమలడం వల్ల లాలాజలం, పిత రసం ఉత్పత్తి పెరుగుతుంది. ఇది కాలేయాన్ని శుభ్రపరచడానికి, ప్రేగులలో బ్యాక్టీరియల్ ఇన్‌ఫెక్షన్లను అరికట్టడానికి ఎంతగానో తోడ్పడుతుంది.

పచ్చి మామిడికాయ ఆరోగ్యానికి ఎంతో మేలు చేసినప్పటికీ, దీనిని అతిగా తినకూడదు. ముఖ్యంగా కాయ కోసినప్పుడు వచ్చే జిగురు నోటికి లేదా పెదవులకు అంటకుండా జాగ్రత్తపడాలి, లేదంటే బొబ్బలు వచ్చే అవకాశం ఉంది.

## వేసవి స్పెషల్ సీజనల్ ఫ్రూట్ మ్యాజిక్



దక్షిణ భారతదేశంలో పనస వినియోగం చాలా ఎక్కువ. ముఖ్యంగా కేరళలో వందల రకాల పనస చెట్లు ఉన్నాయి. సాధారణంగా పనసకాయతో కూరలు, వేపుళ్లు, చిప్స్, అప్పడాలు, స్వీట్లు తయారు చేయడం మనకు తెలిసిందే. అయితే బెంగళూరులోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హార్టికల్చర్ రీసర్చ్ పనసపై పలు పరిశోధనలు చేసి సరికొత్త ఉత్పత్తులను మార్కెట్‌కు పరిచయం చేసింది.

పనస గుజ్జుతో జ్యూస్, చాక్లెట్లు, బిస్కెట్లను రూపొందించింది. ఇందులో ఎలాంటి చక్కెర గానీ, ప్రిజర్వేటివ్స్ (నిల్వ పదార్థాలు) గానీ ఉపయోగించకపోయినా, ఆరు నెలల వరకు పాడవకుండా నిల్వ ఉండేలా శాస్త్రవేత్తలు దీనిని తయారు చేయడం విశేషం. పనస గింజల పిండితో చేసిన బిస్కెట్లు, గోధుమ పిండితో కలిపిన చాక్లెట్లు కూడా ఆరోగ్యకరమైన ప్రత్యామ్నాయాలుగా ప్రాచుర్యం పొందుతున్నాయి.

మటన్‌కు ప్రత్యామ్నాయంగా 'పనస'

కరోనా మహమ్మారి తర్వాత ప్రజల్లో ఆరోగ్యంపై అవగాహన బాగా పెరిగింది. ఈ క్రమంలోనే చాలామంది మాంసాహారానికి బదులుగా పనసను ఉపయోగించడం ప్రారంభించారు. దీంతో పనస బిర్యానీ, పనస కూర, పనస కట్లెట్స్ వంటి వంటకాలకు మార్కెట్లో డిమాండ్ విపరీతంగా పెరిగింది.

పనసకాయకు దేశవ్యాప్తంగా వివిధ ప్రాంతాల్లో విభిన్నమైన గుర్తింపు ఉంది. బెంగాల్‌లో పనసను 'గాచ్ పతా' అని పిలుస్తారు. అంటే "గొర్రె చెట్టు" అని అర్థం. పనస ముక్కల ఆకృతి, రుచి దాదాపు మటన్‌లా ఉండటంతో ఆ పేరు వచ్చింది. బీహార్‌లో కాలా మటన్ తరహాలో పనస కర్రీ వండుతారు. అలాగే గోవాలో కొన్ని రకాల సాంప్రదాయ వంటల్లో చేపలకు బదులుగా పనస ముక్కలను ఉపయోగించడం విశేషం. మన తెలుగు రాష్ట్రాల్లో పనస పొట్టు ఆవకూర, పనసకాయ బిర్యానీ, పనస గింజల వేపుడు వంటివి ప్రత్యేక రుచులుగా ఎంతో గుర్తింపు పొందాయి.

ఆరోగ్య ప్రయోజనాలు

ఆరోగ్యానికి రక్షణ కవచంలా నిలిచే ఎన్నో పోషకాలు పనసలో దాగున్నాయి. దీనిని క్రమం తప్పకుండా ఆహారంలో భాగం చేసుకోవడం వల్ల కలిగే ప్రయోజనాలు ఇవే.

ఇందులో విటమిన్--సి మరియు యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉండటం వల్ల శరీరంలో రోగనిరోధక శక్తి పెరుగుతుంది. ఇన్ఫెక్షన్ల బారిన పడకుండా కాపాడుతుంది.

పనసలో లభించే పొటాషియం రక్తపోటును అదుపులో ఉంచి, గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది.

ఇందులోని సమృద్ధియైన పీచు పదార్థాలు (ఫైబర్) జీర్ణక్రియను వేగవంతం చేసి, మలబద్ధకం వంటి సమస్యలను నివారిస్తాయి.

బీటా కెరోటిన్ అధికంగా ఉండటం వల్ల కంటిచూపు మెరుగుపడటానికి ఇది ఎంతో మేలు చేస్తుంది.

పనసలో ఉండే కాల్షియం, ఐరన్ వంటి ముఖ్యమైన ఖనిజాలు ఎముకలను బలంగా ఉంచడమే కాకుండా, రక్తహీనత రాకుండా కాపాడతాయి.

కేవలం ఒక సాధారణ ఫలంగానే కాకుండా, బిర్యానీలు, స్నాక్స్, హెల్తీ చాక్లెట్ల రూపంలోనూ అలరిస్తున్న పనసను ఈ వేసవిలో అస్సలు మిస్ అవ్వకండి.

## అఫ్గాన్‌తో వన్డే సిరీస్‌కు భారత జట్టు ఇదే..?

అఫ్గానిస్తాన్ పర్యటన జూన్ 6 నుంచి 10 వరకు జరిగే ఏకైక టెస్ట్ మ్యాచ్‌తో ప్రారంభం కానుంది. ఆ తర్వాత జూన్ 14 నుంచి 20 వరకు ఇరు జట్ల మధ్య మూడు వన్డేల సిరీస్ జరగనుంది. ఈ వన్డే సిరీస్ కోసం ప్రకటించబోయే భారత జట్టులో కొన్ని కీలక మార్పులు చోటుచేసుకునే అవకాశం ఉంది. ముఖ్యంగా ముంబై ఇండియన్స్ తరపున ఆడుతూ మోకాలి నరాల నొప్పితో (హామ్‌స్ట్రింగ్) బాధపడుతున్న సీనియర్ ఓపెనర్ రోహిత్ శర్మకు ఈ సిరీస్ నుంచి విశ్రాంతి ఇవ్వనున్నారు. అతని వయసు, ఫిట్‌నెస్‌ను పరిగణనలోకి తీసుకుని సెలక్టర్లు ఈ నిర్ణయం తీసుకోనున్నారు. రోహిత్ స్థానంలో యువ ఆటగాడు దేవదత్ పడిక్కల్‌ను జట్టులోకి తీసుకునే అవకాశం ఉంది. ఇక యువ ఓపెనర్ శుభ్‌మన్ గిల్ జట్టును ముందుండి నడిపించనున్నాడు.విరాట్ కోహ్లీ కంటిన్యూ.. సంజూ శాంసన్‌కు బంపర్ ఆఫర్..!

ప్రస్తుతం 37 ఏళ్ల వయసులోనూ అద్భుతమైన ఫామ్‌లో ఉన్న రికార్డుల రారాజు విరాట్ కోహ్లీ మాత్రం ఈ సిరీస్‌కు అందుబాటులో ఉండనున్నాడు. ఈ మధ్య కాలంలో వన్డే ఫార్మాట్ మ్యాచ్‌లు తక్కువగా జరుగుతుండటంతో, పరుగుల వరద పారించడానికి కోహ్లీ ఈ అవకాశాన్ని వదులుకోవడానికి సిద్ధంగా లేడు. మరోవైపు వికెట్ కీపర్ స్థానంలో రిషభ్ పంత్ స్థానంలో కేరళ స్టార్ సంజూ శాంసన్‌కు మళ్లీ పిలుపు వచ్చే అవకాశం ఉంది. మరో కీపర్‌గా కేఎల్ రాహుల్ తన స్థానాన్ని నిలబెట్టుకోగా, శ్రేయస్ అయ్యర్ వైస్ కెప్టెన్‌గా వ్యవహరించనున్నాడు. యువ ఓపెనర్ యశస్వి జైస్వాల్ కూడా బ్యాటింగ్ విభాగాన్ని బలోపేతం చేయనున్నాడు.ఆల్‌రౌండర్ల విభాగంలో నితీష్ కుమార్ రెడ్డి, హార్దిక్ పాండ్యా..!

రాబోయే 2027 వన్డే ప్రపంచ కప్‌ను దృష్టిలో ఉంచుకుని సెలక్టర్లు ఇప్పటి నుంచే జట్టును స్థిరీకరించే పనిలో పడ్డారు. ఐపీఎల్ 2026లో బ్యాటుతోనూ, బంతితోనూ అదరగొడుతున్న వాషింగ్టన్ సుందర్ జట్టులో తన స్థానాన్ని ఖాయం చేసుకోగా,



రవీంద్ర జడేజా స్థానంలో అక్షర్ పటేల్‌ను మొదటి ఎంపికగా పరిశీలిస్తున్నారు. ఐపీఎల్‌లో ఆశించిన స్థాయిలో రాణించకపోయినా వన్డేల్లో అక్షర్ నమ్మకమైన ఆటగాడిగా గుర్తింపు పొందాడు. న్యూజిలాండ్ సిరీస్‌కు దూరమైన స్టార్ ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్యా తిరిగి జట్టులోకి వస్తుండగా, తెలుగు తేజం నితీష్ కుమార్ రెడ్డికి కూడా ఆల్‌రౌండర్ల కోటాలో చోటు దక్కడం ఖాయంగా కనిపిస్తోంది.

బౌలింగ్ విభాగంలో కొత్త ముఖం.. ప్రిన్స్ యాదవ్‌కు చోటు..?

భారత పేస్ దళాన్ని జస్ప్రీత్ బుమ్రా, మహ్మద్ సిరాజ్ ముందుండి నడిపించనున్నారు. స్పిన్ విభాగంలో కుల్దీప్ యాదవ్ స్థానంలో రవి బిష్ణోయ్ వైపు సెలక్టర్లు మొగ్గు చూపుతున్నారు.

Published by katikala Vara Prasad. Owned by katikala Vara Prasad. Printed at Sunday printing press 3_4297 Saraswati complex SVN colony. guntur.ap 522006.published at HNo:21-119 west ibrahimpatnam,krishna andhrapradesh 521456Editor. Katikala Vara Prasad.RNI APTEL/25/A2844. Ph:9849707349 . email:kvp6858@gmail.com.